10-01Pg1fGV:Layout 1 1/1/02 7:17 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం  f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABADRAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 341, పేజీలు : 16 వెల : 6.50



చంద్రుడిపైకి అమెరికా ల్యాండర్ ప్రయోగం విఫలం
అయోధ్యకు చేరుకున్న 44 అడుగుల ధ్వజస్తంభం
5లో









మంగళవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

## ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదు..

### విజయవాడలో సిఇసిని కలిసిన చంద్రబాబు, పవన్

### నకిలీ ఓట్లను అధికారపార్టీ చేర్చుతున్నదంటూ సిఇసికి బాబు, పవన్‌ల ఫిర్యాదు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని, అందుకే నకిలీ ఓట్లు చేర్చేందుకు ఆ పార్టీ నైతలు కుట్ర చేస్తున్నారని శాసనసభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు హద్దులు మీరి సాగుతున్నాయన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో కేంద్రఎన్నికల సంఘం ≫2

# 'పిలుపు'లతో భయం..భయం!

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అధికార వైకాంగ్రెస్ పార్టీలో ఎప్పటికప్పుడు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పలువురు అభ్యర్థులను సీఎం జగన్ తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడుతున్నారు. వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇచ్చేదిలేనిది ఖరాఖండిగా తెల్చిచెబుతున్నారు. ఈ క్రమంలో కొందరు సీటు దక్కని వారు అధిష్టానంపై తిరుగుబాటు చేస్తుంటే, కొందరు కిమ్మనడంలేదు. పిలుపులు వస్తే టిక్కెటు రాదనే భయం వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలో నెలకుంది, అయితే ఈ క్రమంలో మాజీ మంత్రి, పెనమలూరు ఎంఎల్‌ఏ కొలసు పార్థసారథి వ్యవహారం సున్నిత పరిస్థితులకు దారి తీసింది. పెనమలూరు టిక్కెట్టుపై అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకోకమునుపే పార్థసారథి హైదారాబాద్‌లో విపక్షనేత చంద్రబాబును కలిసినట్లు సంచలన కథనాలు వెలుగులోకి వచ్చాయి, ఈ క్రమంలో ఆయనతో జిల్లా ఇన్‌చార్జి అయోధ్య రామిరెడ్డి ప్రత్యేకంగా బేటీ అయ్యారు. పార్థసారధి పార్టీ అంశంపై మాజీ మంత్రి కొడాలి నాని, పెనమలూరు ఎంఎల్‌ఏ కైలే అనిల్‌కుమార్ తీవ్రంగా ప్రతిస్పందించారు. పార్థసారధి పార్టీ మారరని స్పష్టం చేసారు. పార్థసారధిని సీఎం జగన్ పిలిపించి మాట్లాడారు. ఈ క్రమంలోను ఆయన పార్టీ మారతారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి. తన కొత్త ప్రభుత్వంలో మంత్రి వర్గంలో బెర్తను ఖాయం చేస్తేనే తాను వైకాంగ్రెస్‌లో ఉంటానని ఆయన సీఎంతోనే నేరుగా బేరం పెట్టిన కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శింగనమల ఎంఎల్‌ఏ పద్మావతి జొన్నలగడ్డ వ్యవహారంగా సీరియస్‌గా మారింది. ఆమె సామాజిక మాధ్యమాల వేదికగా తమ నియోజకవర్గానికి నిధుల కేటాయింపు జరగలేదంటూ విమర్శించినట్లు వచ్చిన కథనాలను ఆమె ఖండించారు. ఆమె సీఎం జగన్‌తో సమావేశం కానున్నారు. ఆ దిశలో సీఎం జగన్ కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. పార్టీ విడుదల చేసిన రెండు జాబితాల్లో పలువురు ఎమ్మెల్యేలకు సీటు లేకుండా పోయింది. ఈ జాబితాలో మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా ఉన్నారు. అనకాపల్లిలో వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్త నియోజకవర్గ ఇంచార్జిగా మలసాల భరత్ కుమార్ పరిచయ సమావేశంలో మంత్రి అమర్నాథ్ తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు సమాచారం. నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళడం పట్ల ఆయన బాధతో కన్నీటి పర్యంతమైనట్లు సమాచారం. ఈ పరిణామాల నడుమ ఆయన జిల్లాలోనే మరో నియోజకవర్గంలో సీటు కేటాయిస్తున్నట్లు సమాచారం. ఇదే సందర్భంలో ప్రకాశంజిల్లా అధికారపార్టీ వర్గాల నడుమ వర్గవైషమ్యాలు కొనసాగుతున్నాయి. ఒకదశలో వీటిని పరిష్కరించేందుకు అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గౌరవిస్తానని చెప్పినట్లు సమాచారం. ప్రకాశం జిల్లాలో మాజీమంత్రి బాలినేని కేంద్రంగానే అధికార పార్టీ రాజకీయాలు జరుగుతున్నాయి. ఆ మధ్య ఈ అంశంలో తనకు ప్రాధాన్యత తగ్గిందని బాలినేని అలిగినా, తిరిగి దారి కొచ్చారంటున్నారు. ఈ పర్యాయం బాలినేనిని ఒంగోలుకు బదులుగా గిద్దలూరు నుంచి పోటీ చేయించాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. అందుకు ఆయన ఒప్పుకోవడం ≫2

### వైఎస్సార్సీలో ఆసక్తికర పరిణామాలు

### సిఎం జగన్ నుంచి పిలుపు వచ్చిందంటే ఏమవుతుందోననే ఆందోళనలో నేతలు

### కొలను పార్థసారథి చంద్రబాబుతో భేటీ అయినట్లు కథనాలు

### సీరియస్‌గా మారిన పద్మావతి వ్యవహారం

### ఆశ, నిరాశల మధ్య పలువురు ఎమ్మెల్యేలు



## రాజ్యసభకు ముగ్గురిని ఖరారు చేసిన సిఎం జగన్

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ కానున్న మూడు రాజ్యసభ స్థానాలకు వైకాంగ్రెస్‌పార్టీ తమ అభ్యర్ధులను ఖరారు చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరేళ్ల కింద రాజ్యసభకు ఎంపికైన వారిలో అధికారపార్టీకి చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్‌లు ఉన్నారు. వీరి పదవికాలం త్వరలో ముగియనుండడంతో మూడు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ప్రస్తుత సమీకరణాల మేరకు మూడు స్థానాలను వైకాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉంది. ఖాళీ అయ్యే స్దానాల్లో ముగ్గురు అభ్యర్ధులను సీఎం జగన్ ఎంపిక చేసారు. గతంలో బీసీలకు రాజ్యసభ్యులుగా ఎక్కువ అవకాశం కల్పించిన సీఎం జగన్ ఇప్పుడు ఖాళీ అవుతున్న సీట్లలో ఒకటి ఎస్సీలకు కేటాయించినట్లు సమాచారం. త్వరలో రాజ్యసభ్యకు పోటీ చేసే అభ్యర్ధులను సీఎం జగన్ ప్రకటించనున్నారు.



## ఎస్సీలో 6శాతానికి తగ్గిన పేదరికం

### మంత్రి నాగార్జున

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏపీలో 12 శాతం ఉన్న పేదరికం 6శాతానికి తగ్గిందని, సీఎం జగన్ లోతైన ఆలోచనా సరళి సత్ఫాలితాలను చూపిస్తోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ స్కీమ్‌లను రాష్ట్రంలో పర్యటిస్తున్న జస్టిస్ బాలకృష్ణ కమిటీ ప్రశంసించినట్లు తెలిపారు. చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నదని కమిటీ సభ్యులు మెచ్చుకున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాలు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయి. చంద్రబాబు మరోసారి అధికారం కోసం ≫2

## ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

### బ్యాంకింగ్ ఉద్యోగుల కోసం తిరుపతిలో శిక్షణ సంస్థ

### సివిల్ సర్వీసు ఉద్యోగుల కోసం విశాఖలో శిక్షణ

### అధికారుల్లో అలసత్వం రాకూడదు: సిఎం జగన్

**విజయవాడ. జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం జగన్ తెలిపారు. ఈ వర్గాల విద్యార్ధులు, యువకుల ఉన్నత ఉద్యోగాల్లో అవకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారికి సివిల్ సర్వీసుల్లో సహకారానికి జగనన్న సివిల్ సర్వీసు ప్రోత్సాహకాన్ని అమలులోకి తీసుకుని వచ్చి రూ. లక్ష వరకు ఆర్థిక సహకారం అందించామన్నారు. ఈ పథకం ద్వారా ఎందరికో ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రూప్ సర్వీసులకు ఎస్సీ, ఎస్టీల వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.. ఇందులో భాగంగా ఈ వర్గాల వారి సంక్షేమానికి సంబంధించి ఎప్పటికప్పుడు తాజా నివేదికలను తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలు అంశంలో అధికారుల్లో అలసత్వానికి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రయోజనానికి ఉద్దేశించిన కార్యక్రమాలు కార్యాచరణలో లబ్దిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఓపీ పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్ర క్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు. లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ, ఎస్సీ కాలనీల్లోకి వెళ్ళాలనా న్నరు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్దం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యా చారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగా వకాశాలు, రూ. 10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్దాయిలో హైపవర్ విజిలెన్స్. మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమి టీలో ఉన్న సభ్యులు తమ సలహాలు, సూచ నలపై తీసుకోవాల్సి న చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు. తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు. దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 36,605 కోట్లు వ్యయం చేసినట్లు సీఎం తెలిపారు. ప్రకాశం, కృష్ణాజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీ యూనిట్లులో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించినట్లు సీఎం స్పష్టం చేసారు. ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరపతి, సివిల్ సర్వీస్‌లకు వెళ్ళే వారికోసం విశాఖలో, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకోసం విజయవాడలోను శిక్షణ ≫2



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

## దొంగఓట్ల చేర్పునకు బాబు భారీ కుట్ర

### మాజీ సిఎం చర్యలపై సిఇసికి ఫిర్యాదు

### పార్లమెంట్ ఎన్నికలు ఉభయరాష్ట్రాల్లో ఒకే రోజు జరపాలి: విజయసాయి

**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు బోగస్ ఫిర్యాదులతో అర్హులైన ఓట్ల తొలగింపునకు కుట్ర పన్నారని రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి ఆరోపించారు. లక్షల ఓట్లను తొలగించాలంటూ కోనేరు సురేష్ ద్వారా బల్క్ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులను ఆయనకలిశారు. తర్వాత మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉద్దేశ్య పూర్వకంగానే వైఎస్ఆర్‌సీపీ ఓట్లను టార్గెట్ చేసిందన్నారు. మరో వైపు దొంగ ఓట్ల చేర్పుకు టీడీపీ పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే 4.36 లక్షల డూప్లికేట్ ఓట్లను గుర్తించామన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన బల్క్ ≫2



మంగళవారం గుంతకల్లులో బస్సుయాత్ర సభకు హాజరైన నేతలు

## అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి వైఎస్సార్సీ

### సామాజిక బస్సుయాత్రలో నేతలు

**గుంతకల్లు టౌన్, జనవరి 9 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనంతపురంజిల్లా గుంతకల్లులో మంగళవారం తలపెట్టిన సామాజిక సాధికారబస్సు యాత్ర సక్సెస్‌అయింది. నియోజకవర్గంలోని ≫2

## పటిష్టంగా భూహక్కు చట్టం

### అన్ని వర్గాల వారి అభిప్రాయాలను క్రోడీకరిస్తాం

### లాయర్ల ఆందోళన విరమించి విధులకు హాజరుకావాలి: మంత్రి ధర్మాన



**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రూపొందించిన భూహక్కు చట్టానికి అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరిస్తూ మరింత పటిష్టంగా రూపొందిస్తామనిఏపీ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఈ విషయంలో ప్రజలు, న్యాయవాదుల సంఘాలు ఏ మాత్రం ఆందోళన చేందాల్సి న అవసరం లేదన్నారు. లాయర్లు ఆందోళన విరమించి విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో భూమిపై హక్కులు అనే విధానంపై క్లారిటీ కోసం గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయని . . 1989లో కేంద్ర ప్రభుత్వం ప్రొఫెసర్ డీసీ వైద్య ద్వారా కమిషన్ నియమించి ఎలాంటి రికార్డుల వ్యవస్థ ఉండాలో నివేదిక కోరారని చెప్పారు. ఆ కమిషన్ మన దేశంలో టైటిల్‌కి గ్యారెంటీ ఉండే వ్యవస్థ తీసుకురావాలని సిఫారసు ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికప్పుడు రాష్టట ప్రభుత్వం తానంతట తానుగా టైటిలింగ్ యాక్ట్ తీసుకురావాలని ప్లానింగ్ కమిషన్ కేంద్ర ప్రభుత్వం 30 ఏళ్లుగా అధ్యయనం చేస్తోందని అన్నారు. శిస్తు వసూలు చేసుకోవడానికి 1బీ, అడంగల్ వంటివి మత్రమే తెచ్చారని తెలిపారు. భూమిపై ఇన్వెస్ట్‌మెంట్ పెట్టి ప్రాజెక్టులు టేకప్ చేసేలోపు కొన్ని వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. అందుకే దేశవ్యాప్తంగా 2019లోనే టైటిల్ గ్యారెంట్ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందని గుర్తు చేశారు. టైటిలింగ్ గ్యారెంటీచట్టాన్ని తీసుకురావాలని అన్ని రాష్ట్రాలకు నీతి ఆయోగ్ సూచించిందని అన్నారు. నీతి ఆయోగ్ సూచనల మేరకు 2019 లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రపతికి పంపారని తెలిపారు. రెండు సార్లు వెనక్కి వెళ్లొచ్చి. 2023లో ఆమోదం పొందిందని చెప్పారు. దేశంలోనే సివిల్ కోర్టుల్లోని వివాదాల్లో 66శాతం భూములకు సంబంధించిందేనని చెప్పారు. ఆ 66 శాతంలో లక్ష ఆదాయంలోపు ఉన్నవారి కేసులో 90 శాతం ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్సీఆర్బీరికార్డులు ప్రకారం 60శాతం హత్యలు భూవివాదాలు వల్ల జరుగుతు ≫2

10-1Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:58 AM Page 1





మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో తైమూర్ అధ్యక్షుడు డా.జోస్‌రామోస్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

≫ ఇస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత,ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎస్సీ..ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తింపజేసే అన్నిహక్కులు ఇందుకు అనుగుణంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి కీలకాదేశాలను అధికారయంత్రాంగానికి ఇచ్చారు.ఈ అంశానికి సంబంధించి సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారులకు పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ.ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులకు నిర్దేశించారు.వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర పరిధిలో తొలి సారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటున్నారు.అణగారిన వర్గాల పోలీసుల దగ్గరకు విధిగా వెళ్లే పరిస్థితులు సమకూరుస్తున్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై,వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా ,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాధితులకు అందాల్సిన సహాయంపైన్న దృష్టి పెట్టాలన్నారు.హోంమంత్రి.పట్టణాభివృద్ధి,మున్సిపల్ శాఖల మంత్రులు,ఇతరమంత్రి పదవులను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన వారన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే,వారికి కంపెల్ల అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం.హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.ఎస్సీ.ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి(స్టేట్‌లెవెల్) హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సివుందన్నారు.ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు.ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగకుండ చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.

## ఆ నలుగురిపై టిడిపి కూడా అనర్హత పిటిషన్

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నుంచి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇవ్వాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది.కరణం బలరాం, వల్లభనేని వంశీ, వాసుపల్లి గణేష్, మద్దాలి గిరిపై టీడీపీ అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకరుకు ఇవ్వనుంది.అనర్హత పిటిషన్‌కు బలం చేకూరేలా ఆధారాలతో సహా స్పీకరుకు టీడీపీ ఫిర్యాదు చేయనున్నది. ఇందుకు సంబంధించిన పిటిషన్ రెండు రోజుల్లో అందివ్వనున్నది.

## ఎస్సీలో 6శాతానికి తగ్గిన పేదరికం

≫ ఆరుబయ చాటుతున్నారు. బడుగు బలహీన వర్గాలను సీఎం జగన్ దూరం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే ఒక్క కార్యక్రమం చంద్రబాబు గతంలో చేశారా? మేధావులు జగన్ పాలనను మెచ్చుకుంటున్నారు. 175 నియోజక వర్గాల్లో చంద్రబాబు అభ్యర్థులను పెట్టలేకపోతున్నారు. పవన్ కళ్యాణ్‌కు స్థిరత్వం లేదు. 2014లో టీడీపీతో కలిసి పనిచేసిన పవన్ కళ్యాణ్ ఆ తర్వాత తండ్రీ కొడుకులు అవినీతి పరులని స్వయంగా చెప్పాడు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్నీ సీఎంజగన్ త్వరలో ఆవిష్కరించనున్నారు. ఐదేళ్ల అధికాకారంలో ఉన్న చంద్రబాబు అంబే ద్కర్ విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని రాష్ట్రంలో పర్యటిస్తున్న జస్టిస్ బాలకిషన్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీకి కోరామన్నారు. గతంలో దళిత క్రైస్తవులను ఎస్సీల్లోచేర్చాలని అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి పంపినవిషయాన్ని వారిదృష్టికి తీసుకెళ్లామన్నారు.

## 'పిలుపు'లతో భయం..భయం!

≫ లేదని ప్రచారం కొంతకాలంగా సాగుతోంది. బాలినేని ఒప్పించే విషయంలో అధిష్టానం విజయవంతం అయినట్లు ప్రచారం బలీయంగా ఉంది. గిద్దలూరు నుంచి పోటీ చేసేందుకు అంగీకరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి ఇందుకోసం కొన్నిషరతులు పెట్టారంటున్నారు. తాను గిద్దలూరు నుంచి పోటీ చేస్తానని అయితే పలు సీట్లలో తాను సూచించిన వ్యక్తులకే టికెట్లు ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం.సంతనూతలపాడులో తాను సూచించిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించాలని బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారంటున్నారు. ఇందుకు అధిష్టానం అందుకు అంగీకరించలేదంటున్నారు.ఇక్కడ అభ్యర్థి ప్రకటన జరిగిన తరువాత వెనక్కితగ్గిన తరువాత వెనక్కి తగ్గే లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే అధిష్టానం ఇందుకు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన అవకాశాన్ని బాలినేని అంగీకరించారంటున్నారు. బాలినేని స్థానంలో ఒంగోలు నుంచి ఎవరిని బరిలోకి దింపాలనే దానిపై కూడా వైసీపీ అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. సిద్దారాఘవరావు లేదా దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌లో ఒకరికి ఒంగోలు సీటు ఇవ్వనున్నారని సమాచారం. వీరిలో ఒకరికి ఎమ్మెల్యే సీటు మరొకరికి ఒంగోలు ఎంపీ సీటు ఇచ్చేందుకు వైసీపీ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్‌ఛార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తున్న సీఎం జగన్ ఇదే క్రమంలో ప్రకాశం పంచాయితీకి కూడా ముగింపు పలకబోతున్నారని తెలుస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు ఎంఎల్‌ఏ కొక్కిలిగడ్డ రక్షణనిధి ఈ పర్యాయం టికెట్టు ఇచ్చే అవకాశం లేదంటున్నారు.పామర్రులో కైలే అనిల్‌కుమార్‌ను మారుస్తున్నట్లు వార్తలు వస్తుంటే,ఆయన మళ్ళీ టిక్కెట్టు లభిస్తోందంటున్నారు.ఇంకా అభ్యర్థుల మార్పులు,చేర్పులపై తుది నివేదిక ఒకటి,రెండు రోజుల్లో బయటకు వచ్చే అవకాశం ఉంది.

## ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదు..

≫ నిర్వహించిన సమీక్షకు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.సీఈసీ రాజీవ్‌కుమార్‌ను కలిసి రాష్ట్రంలో ఓటరు జాబితాలో జరుగుతున్న అక్రమాల గురించి వివరించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిర్యాదులపై సరిగ్గా స్పందించడం లేదని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా నాయకులిద్దరు మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై సీఈసీకి ఫిర్యాదు చేసామన్నారు.రాజకీయ పార్టీల నేతలు,కార్యకర్త ల పై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారన్నారు.టీడీపీ,జనసేన నేతలపై సుమారు 6-7వేల కేసులు పెట్టారన్నారు.పుంగనూరు కేసులో 200మందికిపైగా జైలుకు వెళ్లి వచ్చారన్నారు.ఎన్నికల్లో ఎవరిని పనిచేయకుండా చేసేందుకే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.వైఎస్ఆర్‌సీపీ పార్టీ అరాచకాలను సీఈసీకి వివరించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు..ఎన్నికల విధులకు అనుభవం ఉన్న సిబ్బందిని నియమించాలన్నారు.సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు విధుల్లో ఉండరాదా ?,బీఎల్‌ఓలుగా 2,600మంది మహిళా పోలీసులను నియమించారు.అవసరమైతే కేంద్ర పోలీసు పరిశీలకులను రాష్ట్రానికి పంపాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మా ప్రయత్నం పూర్తి చేస్తామన్నారు.ఒక్క దొంగ ఓటు ఉన్నా ఈసీ దృష్టికి తీసుకువెళ్లేలా పనిచేస్తామన్నారు.జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో నమోదవుతున్న దొంగ ఓట్లపై సీఈసీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు లక్షపైగా దొంగ ఓట్లు నమోదయ్యాయని ఆరోపించారు.వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులు పెరిగి పోయాయన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు అన్ని అంశాలను సీఈసీకి వివరించారని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ,జనసేనతో కూడిన కూటమి కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నారు.

## పటిష్టంగా భూహక్కు చట్టం

≫ న్యాయని అన్నారు. దేశ ప్రజల క్షేమం కోసం ఒక ప్రయత్నం జరుగుతుందని 17 వేల గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల అప్డేషన్, సర్వే జరుగుతున్నాయని చెప్పారు. ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని, వివాదాలు లేని రికార్డులు తయారవుతాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఏపీలో జరుగుతున్న సర్వే గురించి తెలుసుకుంటున్నారని అన్నారు. రికార్డులన్నీ అప్ డేట్ అయ్యాక, సర్వే పూర్తయ్యాక చట్టం నోటీ ఫై చేస్తామని చెప్పారు. ఇదంతా అయ్యేందుకు కొన్ని నెలల సమయం పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికప్పుడు చట్టాన్ని ఆగమేఘాల మీద అమలు చేయడం లేదని అన్నారు. అన్నీ చట్ట ప్రకారం జరుగు తాయని, న్యాయస్థానాలు ఇచ్చే సలహాలు తీసుకుంటామని చెప్పారు. ఇంకా ఎలాంటి రూల్స్ విధించాలో కసరత్తు జరుగుతోందని తెలిపారు. భారత ప్రభుత్వం అధ్యయనం చేసిన అంశాల్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే టేకప్ చేసిందని పేర్కొన్నారు. రూల్ ఫ్రేమ్ చేసేటప్పుడు అందరి సలహాలు పాటిస్తామని అన్నారు.



మంగళవారం రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర ఎన్నికల బృందం

# రాజకీయ పార్టీల నేతలతో ఇసి ప్రతినిధుల సమీక్ష

### ఎన్నికల సన్నద్ధతపై చర్చలు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పర్యటిస్తున్న సిఇసి

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత,ఓటర్ల జాబితా పరిశీలన,వివిధ రాజకీయ పార్టీలతో సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల బృందం విజయవాడ చేరుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు మూడు రోజులపాటు కేంద్ర ఎన్నికల కమిషన్ పర్యటించనుంది. ఇందుకోసం ఎన్నికల అధికారుల బృందం విజయవాడ సోమవారం రాత్రి చేరుకుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లుతో కూడిన ఎన్నికల బృందం విజయవాడకు చేరుకోగానే వారికి జిల్లా కలెక్టర్ ఎస్,ఢిల్లీరావు,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా వారికి ఘనస్వాగతం పలికారు, కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం మంగళవారం ఉదయం నోవాటేల్ హోటల్‌లో రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలను చర్చలకు ఆహ్వానించింది.వైకాం గ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి,టీడీపీ అధినేత చ ంద్రబాబు,జనసేన అధినేత పవన్ కల్యాణ్,సీపీఎం.సీపీఐ.బీఎస్పీ,ఆఫ్,కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ సమావేశానికి హాజరయా ్యరు.పలు అంశాలపై వారు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో మాట్లాడారు..విపక్షాల నేతలు ఓటర్ల జాబితాలో అక్రమాలకు ప్రభుత్వ పాల్పడిందని ఆరోపించారు.అక్రమాలకు బీజం వేసి,ఇతర ప్రాంతాల వారిని ఇక్కడ ఓటర్లుగా టీడీపీ చేర్చిందని,ఇప్పుడు తప్పు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని అధికార పక్ష నాయకులు ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పులు, ఫిర్యాదులపై రాష్ట్ర సీఈవో ముఖేష్‌కుమార్ మీనాతో కేంద్ర ఎన్నికల అధికారులు చర్చించారు.వివిధంశాలపై కేంద్ర ఎన్నికల బృందానికి ఆయన వివరణ ఇచ్చారు. జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎస్పీలతో సీఈసీ సమీక్షను నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,ఈవీఎంల పరిశీలన తదితరంశాలపై పలు మార్గదర్శకాలు చేసారు. సమీక్షల అనంతర సీఈసీ బృందం ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లో పర్యటించింది.పోలింగ్ సిబ్బంది నియామకం,వారికి శిక్షణ,బందోబస్తు. ఎన్నికల సన్నద్ధతపై ఈ నెల 10న సీఈవో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.ఎన్నికల కమిషన్ కేంద్ర విభాగాలు, సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులతో బేటీ అవుతుంది. ఈనెల 10న సాయత్రం 4.30 గంటలకు సీఈసీ, కమిషనర్ల మీడియా సమావేశం జరగనుంది.

**ఐదు అంశాలను సీఈసీ దృష్టికి తీసుకుని వెళ్ళాం: సీపీఎం:** విజయవాడ నోవేటేల్ హోటెల్‌లో సీఈసీని కలిసిన అనంతరం సీపీఎం బృందం మీడియాతో మాట్లాడుతూ అయిదు అంశాలను కేంద్ర ఎన్నికల కమీషన్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. ఓట్ల అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.తెలంగాణాలో ఓటు వేసిన వారు ఏపీలోను ఓట్లు వేస్తారని సమాచారం ఉందన్నారు.అవి అరికట్టాలని ఈసీని కోరినట్లు తెలిపారు.పలు అంశాలపైన సీఈసీకి వివరించామన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 566778
2nd Prize Rs.7000/- 82810
3rd Prize Rs.3500/-
05818 12444 40082 42437 45338
49237 58371 77075 79379 96953
4th Prize Rs.200/-
0513 1308 2106 2178 3979 5080 5234
6788 7682 9148
5th Prize Rs.100/-
0028 0591 1288 2520 3579 4483 5278
6518 8272 8767
6th Prize Rs.50/-
0167 1586 2868 4683 6285 7774 9047
0351 1663 3020 4833 6601 7962 9127
0394 1721 3023 4913 6714 7999 9183
0476 1830 3277 4928 6779 8004 9244
0576 1972 3584 4940 6789 8141 9249
0654 2052 3767 5201 6916 8258 9280
0724 2213 3778 5310 6950 8417 9545
0834 2293 3865 5332 7116 8422 9771
0875 2363 3904 5442 7245 8485 9881
1113 2364 3936 5515 7300 8539 9974
1130 2402 4056 5810 7331 8715
1137 2476 4187 5961 7381 8725
1176 2488 4398 5974 7386 8757
1258 2545 4406 6071 7716 8842
1482 2565 4465 6073 7763 8934

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 988942
2nd Prize Rs.7000/- 20582
3rd Prize Rs.3500/-
18106 27669 39983 52325 54041
68469 73386 82048 87034 91336
4th Prize Rs.200/-
0257 2547 3064 6011 7725 7797 8271
8542 9096 9454
5th Prize Rs.100/-
1184 1204 1595 1832 3788 3868 5331
5835 6670 9940
6th Prize Rs.50/-
0041 1164 2511 4674 6217 7381 8775
0203 1271 2548 4790 6293 7597 8881
0298 1286 2710 4808 6330 7608 8966
0358 1375 2747 4855 6350 7808 8971
0505 1417 2787 4896 6376 7816 9049
0538 1656 2875 4905 6502 7827 9275
0541 1761 2948 5026 6535 7895 9400
0586 1776 3231 5077 6616 8043 9507
0635 1816 3235 5211 6701 8112 9952
0714 1872 3678 5235 6785 8166 9996
0715 1892 3730 5353 6940 8184
0729 1928 3876 5601 6943 8421
0832 1937 4009 5771 7008 8534
0989 2106 4284 5819 7171 8601
1015 2433 4598 5854 7305 8638

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:09/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 378867
2nd Prize Rs.7000/- 73491
3rd Prize Rs.3500/-
07848 25805 29205 38776 49007
57101 72696 90846 93632 99119
4th Prize Rs.200/-
0132 1073 2121 3554 3791 7285 7359
7522 7641 9954
5th Prize Rs.100/-
2160 3365 3958 4420 5509 6123 8171
9377 9553 9721
6th Prize Rs.50/-
0186 1372 2929 5303 6543 8347 9297
0254 1443 3147 5468 6622 8356 9354
0279 1733 3150 5566 6788 8375 9426
0392 1759 3180 5762 6804 8479 9576
0554 1845 3478 5770 6888 8609 9638
0685 1937 3764 5818 6889 8633 9742
0693 2040 3995 5870 7168 8654 9801
0749 2047 4003 5921 7322 8709 9936
0825 2069 4187 6109 7361 8951 9978
0839 2071 4291 6130 7677 8990 9995
1001 2105 4906 6379 7904 9029
1109 2214 4932 6436 7912 9039
1174 2287 5059 6437 7944 9143
1227 2321 5076 6443 8260 9155
1324 2893 5238 6484 8291 9252

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 189481
2nd Prize Rs.7000/- 18342
3rd Prize Rs.3500/-
09614 09643 29045 34826 37299
44780 45256 50606 61504 65009
4th Prize Rs.200/-
0164 0788 2677 4320 4785 5025 8014
8371 9036 9962
5th Prize Rs.100/-
2262 2896 3715 4407 7430 7631 8199
9534 9667 9850
6th Prize Rs.50/-
0029 1597 2810 4073 6630 7787 9158
0035 1636 2834 4077 6739 7904 9163
0484 1663 2945 4228 6777 8016 9239
0540 1762 2994 4516 6812 8044 9335
0559 2043 3027 4746 6962 8258 9336
0699 2157 3042 4851 7137 8357 9459
0785 2290 3065 5409 7248 8500 9596
0936 2332 3081 5533 7265 8513 9744
1227 2360 3138 5535 7387 8615 9768
1295 2465 3245 5602 7546 8750 9828
1339 2467 3277 5605 7647 8769
1422 2575 3641 5760 7692 8950
1465 2635 3663 5897 7701 8997
1490 2700 3871 5950 7747 9027
1572 2705 3877 6581 7768 9125

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 242300
2nd Prize Rs.7000/- 98413
3rd Prize Rs.3500/-
36198 48347 54239 71938 79020
82101 84870 85816 95101 96711
4th Prize Rs.200/-
1743 2959 3876 5577 6206 6835 7045
7148 8539 8711
5th Prize Rs.100/-
0788 1747 2638 4916 5046 5134 5167
5501 7566 8899
6th Prize Rs.50/-
0164 1357 2980 4766 5917 7379 9175
0176 1455 3017 4879 6074 7438 9190
0185 1476 3296 5015 6192 7506 9205
0276 1667 3331 5082 6351 7653 9268
0365 1738 3439 5169 6514 7712 9282
0464 1901 3585 5175 6547 8083 9315
0661 2220 3611 5333 6666 8084 9352
0811 2390 3662 5386 6676 8174 9549
0915 2462 3886 5403 6804 8212 9773
0949 2532 3929 5504 7153 8247 9966
0972 2587 4319 5527 7219 8272
1165 2608 4429 5615 7314 8301
1186 2720 4584 5649 7315 8544
1240 2822 4589 5697 7321 8771
1258 2903 4748 5813 7361 8873

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 863437
2nd Prize Rs.7000/- 72920
3rd Prize Rs.3500/-
20055 21200 29304 36061 42904
56592 62682 68690 81425 81831
4th Prize Rs.200/-
2140 3908 5680 6307 6422 6923 7505
8118 9303 9764
5th Prize Rs.100/-
1115 2619 3409 6024 7365 7550 7784
8383 9417 9424
6th Prize Rs.50/-
0076 1804 3417 5571 6706 7584 8855
0111 1899 3757 5592 6850 7592 8873
0394 1931 3779 5628 6901 7620 9223
0428 2105 4017 5654 7036 7890 9234
0821 2200 4033 5745 7117 8041 9278
0843 2294 4066 5850 7213 8057 9310
0862 2354 4078 5926 7279 8221 9317
0876 2555 4167 6080 7280 8322 9428
0932 2624 4318 6160 7291 8568 9593
1081 2751 4334 6294 7338 8613 9869
1404 2834 4415 6308 7385 8614
1449 3211 4469 6541 7404 8627
1463 3219 4822 6655 7446 8689
1627 3260 5148 6683 7504 8693
1802 3393 5561 6691 7528 8817

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 418197
2nd Prize Rs.7000/- 84763
3rd Prize Rs.3500/-
06436 08530 26936 34726 44088
64557 74660 77547 81679 99472
4th Prize Rs.200/-
1058 1788 2141 2420 3486 3640 5128
6377 7188 7363
5th Prize Rs.100/-
1785 2266 2296 2318 5589 6517 7002
8628 9810 9834
6th Prize Rs.50/-
0058 1402 3616 4632 6239 8091 9085
0199 1496 3673 4864 6323 8131 9104
0231 1881 3867 4968 6363 8319 9126
0286 2051 3876 4982 6607 8405 9254
0382 2357 4065 5253 6822 8517 9381
0497 2393 4169 5277 6885 8520 9673
0644 2411 4204 5323 7039 8546 9763
1017 2723 4256 5351 7200 8551 9808
1049 3009 4311 5401 7269 8590 9905
1077 3047 4358 5483 7306 8723 9965
1083 3160 4454 5569 7357 8827
1111 3244 4465 5577 7703 8978
1146 3279 4528 5807 7827 9033
1309 3357 4546 5886 7846 9040
1342 3476 4587 6059 7970 9069

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 396318
2nd Prize Rs.7000/- 82848
3rd Prize Rs.3500/-
09396 12092 12134 20574 27232
28754 56649 62027 68117 98957
4th Prize Rs.200/-
0028 0418 1050 2230 2243 2952 5512
5551 6306 8319
5th Prize Rs.100/-
2016 2108 2539 3006 4347 6938 7409
7978 8620 9631
6th Prize Rs.50/-
0126 1396 3033 4684 6929 8053 9010
0314 1422 3412 4688 7067 8134 9178
0373 1464 3433 4753 7121 8138 9423
0409 1512 3461 4932 7231 8254 9543
0539 1724 3645 5092 7318 8369 9577
0552 1816 4147 5098 7377 8374 9704
0579 1960 4184 5264 7447 8492 9709
0601 2160 4266 5604 7469 8524 9934
0633 2262 4291 5664 7562 8543 9955
0831 2299 4297 5796 7587 8583 9957
0843 2455 4301 5992 7634 8659
0928 2496 4328 6265 7689 8675
1140 2521 4424 6352 7741 8710
1252 2600 4460 6618 7801 8765
1312 2706 4474 6793 8029 8950

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 233399
2nd Prize Rs.7000/- 47154
3rd Prize Rs.3500/-
37797 50470 54119 55006 63926
66442 74547 86283 88515 91638
4th Prize Rs.200/-
1368 1968 3213 3550 3884 6046 7991
8479 8678 9866
5th Prize Rs.100/-
2553 4483 4824 5241 5462 6302 7129
8366 9262 9523
6th Prize Rs.50/-
0025 1588 3391 4776 6238 7164 8530
0096 1775 3572 4826 6244 7309 8612
0388 1800 3580 4934 6315 7349 8884
0535 2081 3630 5162 6478 7532 9150
0560 2310 3659 5278 6492 7569 9353
0654 2484 3732 5459 6536 7588 9393
0747 2541 3828 5795 6756 7607 9610
0760 2647 4239 5800 6816 7682 9660
0956 2742 4257 5813 6841 7868 9760
1186 2821 4324 5856 6858 7918 9997
1295 2867 4401 5870 6937 8026
1354 3050 4431 5989 6986 8093
1504 3221 4597 5990 7048 8110
1529 3325 4671 5997 7067 8431
1582 3362 4716 6042 7140 8481

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 637339
2nd Prize Rs.7000/- 56531
3rd Prize Rs.3500/-
10028 12871 19352 33278 42989
67274 70169 70701 71646 81796
4th Prize Rs.200/-
1456 1739 3144 4157 4441 5580 5849
6656 6912 9596
5th Prize Rs.100/-
0678 0908 1092 4009 5022 5197 5995
6392 7450 9437
6th Prize Rs.50/-
0024 1019 2466 5013 6764 7851 9034
0058 1038 2873 5037 6822 7875 9037
0097 1107 2875 5073 6911 7980 9225
0138 1117 2878 5161 7044 8015 9229
0222 1208 2999 5496 7184 8193 9265
0226 1299 3228 5502 7185 8241 9588
0294 1326 3356 5740 7205 8279 9670
0299 1507 3375 5771 7212 8380 9675
0340 1566 3426 5829 7285 8453 9690
0347 1899 3613 6097 7297 8471 9792
0402 1930 3890 6205 7405 8659
0430 1986 3973 6367 7466 8805
0705 2039 3997 6460 7561 8807
0809 2397 4045 6565 7615 8843
1015 2465 4178 6574 7797 9003

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 742538
2nd Prize Rs.7000/- 53832
3rd Prize Rs.3500/-
18397 18905 29867 31886 42287
53495 64306 75136 86320 97418
4th Prize Rs.200/-
0701 1769 1779 2575 2577 3489 4414
8374 9356 9817
5th Prize Rs.100/-
0279 2676 2857 5534 5602 6455 6573
7263 7882 8892
6th Prize Rs.50/-
0192 1540 3101 4517 6128 7635 9259
0269 1645 3313 4777 6460 7791 9363
0503 1829 3427 4790 6653 7904 9364
0585 1842 3601 4843 6705 7989 9430
0624 1911 3624 4933 6722 8141 9469
0788 2019 3760 5083 6794 8503 9557
0915 2209 3819 5190 6987 8631 9604
0919 2327 3873 5528 6998 8698 9752
0926 2357 4263 5563 7119 8785 9791
1133 2386 4305 5575 7175 8796 9942
1233 2408 4362 5677 7251 8842
1333 2484 4428 5730 7287 8914
1424 2996 4438 5918 7358 8918
1464 3045 4459 5921 7581 9074
1524 3057 4486 6048 7601 9144

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 139276
2nd Prize Rs.7000/- 85109
3rd Prize Rs.3500/-
17503 28512 39477 41431 41987
52607 63691 74521 85948 96145
4th Prize Rs.200/-
0849 3514 4970 5533 6455 6651 6682
7936 8898 9721
5th Prize Rs.100/-
1019 1972 3732 3883 4434 5209 5559
5597 7489 7644
6th Prize Rs.50/-
0105 1220 2455 4256 5792 7249 8995
0125 1466 2748 4354 5863 7340 9040
0188 1626 2877 4433 5958 7376 9256
0477 1642 2946 4495 6238 7522 9383
0558 1823 2962 4694 6294 7527 9527
0620 1835 3184 4755 6330 7611 9645
0632 1891 3246 4826 6446 7673 9775
0666 2044 3414 5265 6459 7767 9779
0752 2102 3527 5300 6503 8031 9784
0789 2138 3698 5301 6531 8202 9898
0805 2178 3730 5346 6853 8360
0825 2182 3893 5368 6941 8449
0972 2265 3976 5453 6958 8775
1083 2326 4130 5752 7102 8838
1159 2389 4202 5782 7227 8840

## దొంగఓట్ల చేర్పునకు బాబు భారీ కుట్ర

≫ ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని ఎన్నికల అధికార యంత్రాంగం మొత్తం పనిచేస్తుందా ? ఆయన ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలపై రోజుకో అబద్ధంతో అటు ఓటర్లనూ ఇటు ఎన్నికల సంఘాన్ని టీడీపీ తప్పుదోవ పట్టిస్తుందన్నారు. వైఎస్ఆర్‌సీపీ మద్ధతుదార్లు, సానుభూతిపర్లు ఓట్లను టార్గెట్‌చేసిన కోనేరు సురేష్ లాంటి దుర్మార్గులు తెలుగుదేశం పార్టీలో ఇంకా అనేకమంది ఉన్నారన్నారు.బల్క్ ఫిర్యాదులు ఒకే వ్యక్తి ఇచ్చినట్టయితే , అలాంటి వాటిని స్వీకరించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరామన్నారు. తమపార్టీ తరపున గత ఏడాది డిసెంబర్ 14న కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ ఓటర్ ప్రొఫైలింగ్‌కు పాల్పడుతుందనే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎన్నికల కమిషన్ డ్యాష్‌బోర్డులో ఉన్న డేటాను ఆధారంగా చేసుకుని మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ లో ఓటరు పేరు, ఊరు, ఇతర చిరునామా, జెండర్, వయస్సు, కులంతోపాటు అతను సపోర్టు చేసే రాజకీయ పార్టీ , మొబైల్ నెంబరు వంటి వివరాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల వారీగా ఓటర్లను వేరుచేయడమనేది చట్టవిరుద్ధచర్యగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. తెలుగుదేశం పార్టీ సేకరించిన ఓటర్ డేటా మొత్తాన్ని అమెరికాలోని న్యూయార్క్‌లోని ఒక సర్వర్ పాయింట్ వద్ద స్టోర్ చేస్తున్నారనా న్నరు. గతంలో టీడీపీ సేవా మిత్ర యాప్ ద్వారా ఈ విధంగా సేకరించడం, అప్పట్లో ఆయాప్‌పై ఎని న్నకల సంఘం ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నుంచి చట్టవిరుద్ధంగా సమాచారాన్ని సేకరించడం ఆ పార్టీ మాల్‌ప్రాక్టీస్‌లో ఒక భాగంగా చేసుకుందని ఆయన ఆరోపించారు. నారా లోకేష్ ఎక్కడ తన పార్టీ సమావేశంలో మాట్లాడినా, ఒక ఎర్రబుక్కు చూపిస్తూ తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే అధికారుల్ని ఈ ఎర్రబుక్కు లో ఎక్కించి , అధికారంలోకి రాగానే వారిని జైళ్లకు పంపుతామని బెదిరిస్తున్నారన్నారు. నిజానికి అధికార్లు ఏ రాజకీయ పార్టీకి పనిచేయరని, అధికార్లు ఎప్పుడూ బ్యాలెన్సింగ్‌గానే పనిచేస్తారన్నారు. అంధ్రా , తెలంగాణ రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలు ఒకే రోజు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ఓట్లను ఆంధ్రా ఓటర్ల జాబితాలోకి తీసుకోచ్చే మాల్‌ప్రాక్టీస్ జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే దాదాపు నాలుగులక్షల 36వేల 268 ఓట్లు తెలంగాణా ఓటర్ల జాబితాలోనూ ఆంధ్రాలోనూ డూప్లికేటింగ్ ఓట్లుగా కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణాలో ఆంధ్రా సెటిలర్స్‌ను రేపటి ఆంధ్రా ఎన్నికల్లో పాల్గొనేందుకు టీడీపీ వ్యూహం పన్నిందని ఆయన ఆరోపించారు. టీడీపీ అనుకూల సామాజికవర్గ ఓటర్లను తెలంగాణా జాబితాలో తొలగించకుండానే ఆంధ్రాలో ఓటు హక్కు కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన తెలిపారు.

# అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి వైఎస్సార్సీ

≫ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. స్థానిక బీరప్ప సర్కిల్ నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు బస్సుయాత్ర నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఎంపి నందిగాంసురేష్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాట్లాడారు. గతంలో ఏ రాజకీయ పార్టీ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను పట్టించుకోలేదన్నారు. వైసిపి అధికారం చేపట్టాక అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుని ఉన్నత పదవులు కట్టబెట్టి సమాజంలో తగిన గౌరవం కల్పించిందన్నారు. అలాగే ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పాటు, టిడిపి, జనసేన, తదితర పార్టీలు ప్రజలను మభ్యపెట్టేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. పచ్చ పత్రికలను అడ్డుపెట్టుకుని ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఏడాది జరిగే ఎన్నికల్లో వైకాపా గెలుపును ఎవరూ ఆపలేరని ధీమా వ్య క్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అపద్దపు హామీలతో అధికారం చుపట్టాలని కుయుక్తులుపడుతున్నారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న ఆయన ప్రజలకు ఒక్క మేలు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తొస్తారన్నారు. పేద ప్రజలకు మేలు జరగాలంటే మరోమారు జగన్‌కు అండగా నిలవాలని వారు కోరారు. గుంతకల్లును ఇప్పటికే 130కోట్లతో అభివృద్ధి పథంలో నడిపించామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రభుత్వాసుపత్రికి బ్లడ్ బ్యాంకుతో పాటు పాలిటెక్నికల్ కళాశాల, సిసి రోడ్లు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ప్రధానంగా రాబోయే రోజుల్లో ధర్మవరం గేటుతో పాటు కసాపురం బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అశోక్‌నాయక్, రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్ నదీంఅహమ్మద్, మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, యువనాయకులు మంజునాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా సినీనటుడు అలీ :** సామాజిక బస్సుయాత్రకు సినీనటుడు అలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. సభను ఉద్దేశించి అలీ మాట్లాడుతూ వేలాదిగా తరలివచ్చిన జనాలను చూస్తుంటే బస్సుయాత్రలా కాకుండా వైఎస్ఆర్ విజయయాత్రలా వుందని ప్రజలను ఉత్తేజపరిచారు. రానున్న ఎన్నికల్లో వై.వెంకటరామిరెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 10-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చతుర్దశి రా.8.11, మూల రా.7.39
వ.తె.4.27-5.55
దు.ము.12.00-12.45, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. ధనలాభం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. సంఘంలో గుర్తింపు పొందుతారు.

**మిథునం :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తీరుతాయి.

**తుల :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించే వీలుంది, జాగ్రత్తపడండి.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంత వరకు తీరుతాయి. ఉద్యోగప్రాప్తి.

**ధనుస్సు :** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు

**మకరం :** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు ఉంటాయి.

**కుంభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడులలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్వర్ణముఖినది ఆనకట్టను పరిశీలించిన కేంద్ర బృందం

## బ్యారేజ్ నిర్మాణానికి రూ.53.63కోట్లు



స్వర్ణముః ఆనకట్టను పరిశీలిస్తున్న కేంద్ర కమిటి

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, నెల్లూరుజిల్లాలోని పెళ్ళకూరుమండలాల్లోని సుమారు 10,200 ఎకరాలకు సాగునీరందించే స్వర్ణముః కుడికాలువ, ఆనకట్ట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. 1956లో అప్పటి శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి స్వర్ణముః నదిపై ఆనకట్టను నిర్మించారు. ప్రస్తుతం శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి రైతుల సంక్షేమానికి బ్యారేజ్ నిర్మాణానికి ఇరిగేన్ అధికారులతో చర్చించి అంచనా ప్రతిపాదనలు సిద్దం చేసారు. ఈ మేరకు గతంలో ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న అనిల్‌కుమార్‌యాదవ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల కోసం ప్రతిపాదనలు పంపారు.

**కేంద్ర కమిటి పరిశీలన:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డునుంచి వెళుతున్న జీవనది స్వర్ణముః నది అభివృద్ధికి గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జపాన్ నిధులు రూ.19కోట్లు మంజూరు చేసి ఆనకట్ట అభివృద్ధితో పాటు చెంబేడు కాలువ అభివృద్ధికి కొంత మేరకు పనులు చేపట్టారు. ప్రస్తుతం కేంద్ర ప్రభు త్వం మం జూరు చేసి న రూ. 53.63 కోట్లు నిధులు వినియోగానికి సంబంధించి కేంద్రజలవనరుల శాఖ పార్లమెంట్ స్టాండింగ్ కమిటి 14 మంది ఎంపిలతో నదిని పరిశీలించారు. సాగునీరందించే కాలువ చెంబేడు కాలువను కాలినడకన పరిశీలించారు. పురాతన కాలం నాటి కాలువ కొంత మేరకు రివిట్‌మెంట్ అభివృద్ధికి సంబంధించి కమిటి క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక బ్యారేజ్ సామర్థ్యన్ని పరిశీలించారు. ఇక్కడ బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి నదికి ఇరువైపులా ఉన్న కరకట్టను పరిశీలించారు.

**ఇరిగేషన్ అధికారులతో సమీక్ష:**

కేంద్రజలవనరుల శాఖ పర్యవేక్షణలో ఇక్కడకు వచ్చిన స్టాండింగ్ కమిటి చైర్మెన్ పర్‌బత్‌బాయ్ సవాబాయ్ పటేల్ పర్యవేక్షణలో శివకుమార్ సి ఉదాసి ప్రమోద్ తివారి, హస్‌ముఖ్ భాయ్,సోమాభాయ్ పటేల్, గుమన్ సింగ్, విజయ్ భాగల్,రవీంద్రనాథ్, అనిల్ ప్రసాద్ హెగ్డే, సునిల్ కుమార్,కురువ గోరంట్ల మాధవ్‌ల వచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ప్రాజెక్టుకు సంబంధించి ఇఇ మదన్‌గోపాల్ సంక్షిప్తంగా వివరించారు. చేపట్టాల్సిన అభివృద్దిని కమిటికి వివరించారు.

ఈ సందర్భంగాకమిటి ఆనకట్ట నిర్మాణంలో ఎదురయ్యే సాంకేతిక పరమైన అంశాలను వివిధ కోణాల్లో కమిటి అధ్యయనం చేసింది.ఈ సందర్భంగా ఇఇ మదనగోపాల్ మాట్లాడుతూ స్వర్ణముః ఆనకట్ట నిర్మాణానికి సంబందించి ఆరునెలల క్రితం కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి రాష్ట్ర ప్రభుత్వంచే నివేదికలు పంపినట్లు వివరించారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం రూ.53.63కోట్లు మంజూరు చేసిందని పనులు ప్రారంభించటానికి ముందు ఇక్కడ ప్రాజెక్టు పరిస్థితి దీని ద్వారా రైతులకు చేకూరే లబ్దిని అధ్యయనం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కమిటిని నియమించిందన్నారు.ఈ కమిటి ఇక్కడ మంగళవారం పరిశీలించి సమీక్ష జరిపారని మీడియాకు వివరించారు. చెంబేడు కాలువ ద్వారా తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ, నెల్లూరు జిల్లాలోని పెళ్ళకూరు మండలాల్లో 10,200 ఎకరాలకు సాగు నీరందిస్తుందన్నారు.



# 2024 ఎన్నికల రాష్ట్రవాల్మీకి అభ్యర్థిగా పుంగనూరు సుకుమార్‌బాబు

**పుంగనూరు, జనవరి 9, ప్రభాతవార్త:** 2024 సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకిబోయ సంఘ పార్టీ అభ్యర్థిగా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి,విశ్రాంత డిఎస్పీ,రాష్ట్రపోలీస్ సేవాపతక గ్రహీత కనుమకుట సుకుమార్‌బాబుకు టిక్కెట్టు కేటాయించినట్లు ఆపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు విక్రమ్‌బోయ ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు ఆయన రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసే 17 మంది అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేశారు. తొలిజాబితాలో చిత్తూరుజిల్లానుంచి పుంగనూరు సుకుమార్‌బాబు, తంబళ్ళపల్లి నియోజకవర్గానికి ఈగాది రాజశేఖర్‌బోయ, కుప్పం నియోజకవర్గం నుంచి వాల్మీకి నల్లబోతుల మల్లికార్జునల పేర్లు ఖరారు చేశారు.పుంగనూరు నుంచి ఎంపిక కాబడిన సుకుమార్‌బాబు ఉత్తమ వాలీబాల్‌క్రీడాకారుడుగా జాతీయపోటీలకు ప్రాతినిధ్యం వహించి, పోలీస్‌శాఖలో చేరి సేవలించారు. ఇటీవల ఆయన రాష్ట్రప్రత్యేకపోలీస్ విభాగ డిఎస్పీగా పదవీవిరమణ పొందారు. పుంగనూరులో పాతికేళ్ళుగా ప్రగతిదాత వాలంటరీ సేవా సంస్థ నిర్వహిస్తున్నారు. ఆయనను పంగనూరు నుంచి పోటీకు రాష్ట్రవాల్మీకి సంఘ శాఖ ప్రతిపాదించింది. కాగా రాష్ట్రం మొత్తం నుంచి వివిధపార్టీలతో పొత్తులతో కూడిన పోటీ చేయనున్నామని,ఇప్పటికే అనంతపురం పార్లమెంటుకు జనసేన అభ్యర్థి,వాలీ ్మకికులస్తుడైన అంకె ఈశ్వరయ్యను బలపరుస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు ఆపక్రటనలో పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రం మొత్తం ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలు వెలువరి స్తామని అందులో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు సిద్ధంకండి

### - టిటిడి జెఇఒ వీరబ్రహ్మం



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్‌లో జరగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రణాళికలు రూపొందించాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించి, పూర్తిస్థాయిలో ఏర్పాట్లుచేయాలన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో శ్రీరామనవమి, స్వామివారి కల్యాణం వేడుకగా నిర్వహించేలా చూద్దామన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, ప్రణాళికలపై మంగళవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ వీరబ్రహ్మం, సిఎఒ శేషశైలేంద్ర, చీఫ్ పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒ శివప్రసాద్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాసులు, కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, పబ్లికేషన్స్ స్పెషల్ అధికారి రామారాజుతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్‌నెలలో జరగనున్నాయని, అందుకు ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా సిద్దం కావాలన్నారు. గ్యాలరీలు, బారికేడ్లు, భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు, తలంబ్రాలు తదితరాలను సిద్దం చేయాలన్నారు. ఆగమసలహాదారుల సూచనలు తీసుకుని ఆలయం పరిసరాల్లో ఏర్పాట్లు మొదలుపెట్టాలని ఆయన ఆదేశించారు.

# తాగునీటి ఇబ్బందులు తీర్చాలంటూ జాతీయ రహదారిపై మహిళల బైఠాయింపు : రాకపోకలకు అంతరాయం

**రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. తంటికొండ పంచాయతీ వట్టిగడ్డగ్రామంలో రోడ్డుకు ఇరుప్రక్కల పైపులైను త్రవ్వడంతో నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఒక ట్యాంకర్‌తో నాలుగు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయడం వలన తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటూ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి ఆద్వర్యంలో యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణతో బాటు మహిళలు ఖాళీబిందెలతో రోడ్డుపై బైఠాయించారు. సుమారు గంట పాటు రాకపోకలు స్థంబించారు. జాతీయ రహదారి కాంట్రాక్టరు సిబ్బంది వచ్చి రోజంతా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు.



రోడ్డుకు ఇరుప్రక్కల త్రాగునీటి పైపు లైన్లు త్రవ్వడానికి కూలీలు ఉంటే సొమ్ములు ఇస్తామని అనడంతో ఆందోళనను విరమించారు.

# శ్రీవారి సేవలో దేవినేనిఅవినాష్, నటుడు సుధీర్‌బాబు





**తిరుమల,జనవరి 9ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం దేవినేని అవినాశ్, సినీ నటుడు సుధీర్‌బాబు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. మహాద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సచివాలయ వలంటీర్ల సేవలు ఎనలేనివి : అవంతి

**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త** భీమిలీ నియోజకవర్గం మధురవాడ జోన్-2లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా వాళ్ల సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా తమ సేవలు ద్వారా అందించినందుకు గాను మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారికి ఆత్మీయ కానుకలు అందించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయని వంగపండు ఉష గీతాలాపన అందరిని ఆకర్షించింది. అనంతరం జగన్మోహన్ రెడ్డి నాడు ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్ర ముగిసి 5 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా అవంతి, జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక కేకును కట్ చేసి వైసీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో ఏ పథకం ప్రవేశ పెట్టిన అది మధ్యలో ఉన్న దళారులు ద్వారా ప్రజలకు అందకపోవడంతో ఆయా పాదయాత్ర ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రజలు జగనన్నతో చెప్పడంతో ఆయన గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అయిన సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ఎలాంటి లంచాలకు తావు లేకుండా గడప గడపకు వెళ్ల వైసీపీ ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలను సమయానికల్లా లబ్ధిదారులకు అందించమే కాక తుఫానులు వలన ఎలాంటి విపత్తులు సంభవించిన వెంటనే సంబంధిత ప్రాంతాలకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వంకి నివేదిక సమర్పించడం ఇలా తమ తమ పరిధిలో గల ప్రతీ సేవలను పరిపూర్ణం చేయడంలో సఫలీకృతులు అయ్యారని, అంత మాత్రమే కాక కరోనా సమయంలో ఒకరిని ఒకరు ముఖా ముఃగా చేసుకోలేని ముట్టుకోలేని భయంకర పరిస్థితుల్లో జగనన్న ప్రభుత్వంకి వారధులుఅయిన ఈ సచివాలయం వాలంటీర్లతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా ప్రాణాలకు తెగించి సేవలు అందించడం చేశారని అలాంటి వారిని గౌరవ ప్రదమైన విధంగా వారికి తగు గుర్తింపు ఇవ్వవలసిన బాధ్యత ఉందని జగనన్న మీపై ఎంతో నమ్మకం ఉంచారు. ఆయన ఉంచిన నమ్మకాన్ని మీరు కూడా అంతే విధంగా బాధ్యతలు నిర్వర్తించారని మేమైనా మీరైనా ప్రజలకు సేవలు అందించాలన్నదే మొదటి ప్రాముఖ్యత భావించి వారికి మరిన్ని సేవలు అందించాలని మాట్లాడారు. అనంతరం అవంతి 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక చేతుల మీదుగా ప్రభుత్వ పాలన యంత్రాంగంలో గల వారధులైన వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి పండుగ కానుకలు అందివ్వడం జరిగింది. అనంతరం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును విచ్చేసిన వారి అందరికి వడి ్డంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ సందీప్ బాబు, ప్రముఖ గాయని వంగపండు ఉష, జీవీఎంసీ మధురవాడ జోన్-2 వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంకితభావసేవలకు పదోన్నతి - టిటిడి చీఫ్ పిఆర్ఒగా డాక్టర్ రవి, పిఆర్ఒగా నీలిమ





**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అటు భక్తులకు ఇటు దేవదేవుని చెంత భక్తితో, అంకితభావంతో సేవలందిస్తున్న ప్రజా సంబంధాల విభాగంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతి కల్పించారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఈ పదోన్నతులు కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు టిటిడి పిఆర్‌ఒగా సుమారు 15సంవత్సరాలకు పైగా సేవలందించిన డాక్టర్ తలారిరవికి చీఫ్ పిఆర్‌ఒగా, ఏపిఆర్ఒ నీలిమకు పిఆర్‌ఒగా పదోన్నతి లభించింది. కాగా టిటిడిలో ముఖ్యంగా ఎందరో ప్రముఖులు, విదేశీ ప్రముఖులు పర్యటన సమయంలో వారి ఫోటోలను తీయడంలో అనుభవం,తగిన నైపుణ్యం ఉన్న శేఖర్‌కు చీఫ్ ఫోటోగ్రాఫర్‌గా పదోన్నతి కల్పించారు. ఈ ముగ్గురూ టిటిడి పిఆర్ఒ విభాగంలో అటు అధికారులకు ఇటు మీడియా యాజమాన్యం, పాత్రికేయులతో మెరుగైన సత్సంబంధాలు కలిగి ఉండటం మరో ప్రత్యేకత. వీరికి పదోన్నతులు రావడం పట్ల టిటిడిలో జెఇఒలు ,డిప్యూటీ ఇఒలు, సూపరింటెండెంట్‌లు, ఎఇఒలు, ఉద్యోగుల యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు.

# అయోధ్య లడ్డూల తయారీకి నెయ్యి విరాళం



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో ఈనెల 22వతేదీ శ్రీరామచంద్రుని విగ్రహప్రతిష్ట, రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని భక్తులకు టిటిడి అందించనున్న 25గ్రాముల బరువు లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిని అందించారు. టిటిడి పాలకమండలి సభ్యుడు సౌరభ్ లక్ష లడ్డూల తయారీకి అవసరమైన 30లక్షల రూపాయలు విలువైన నెయ్యిని మంగళవారం విరాళంగా అందజేశారు. సౌరభ్ అందించిన నెయ్యితో అయోధ్యకు పంపనున్న 25గ్రాముల లడ్డూలను టిటిడి తయారుచేయనుంది. అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం రోజు భక్తులకు ఒకలక్ష లడ్డూలను ఉచితంగా అందించేందుకు టిటిడి సిద్ధమైన విషయం విదితమే. శ్రీరామచంద్రుని భక్తులకు గోవిందుని లడ్డూలు అందించడం శుభకరంగా భక్తులు భావిస్తున్నారు.

# 13న నారావారిపల్లెకు టిడిపి అధినేత చంద్రబాబు



**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం అధినేత,మాజీ సిఎం చంద్రబాబునాయుడు సంక్రాంతి వేడుకలకు తన స్వగ్రామం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు వస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తినాని తెలిపారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు స్వగ్రామం చేరుకుని కుటుంబ సభ్యులతో, బంధువులతో కలసి పండుగ జరుపుకోవడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆయన సంక్రాంతి పండుగను తన స్వగ్రామంలో జరుపుకునేందుకు 13వతేదీ శనివారం చంద్రగిరికి వస్తున్నారు. ఆయనకంటే ముందే 12వతేదీ శుక్రవారం ఆయన సతీమణి నారాభువనేశ్వరి, బ్రాహ్మణి, దేవాన్ష్,13వతేదీ చంద్రబాబునాయుడు. నారాలోకేశ్, బాలకృష్ణ,ఇతర కుటుంబసభ్యులు రానున్నారు. పండుగ జరుపుకుని 16వతేదీ చంద్రబాబు,లోకేశ్,బాలకృష్ణ తిరుగు ప్రయాణంకానున్నారని పార్టీ వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికలకు ముందు చంద్రబాబు స్వగ్రామం రానుండటంతో పార్టీ వర్గాల్లోనూ, ప్రజలు, అభిమానుల్లో కొంత ప్రత్యేకత సంతరించుకుంది.

# విశాఖ వేదికగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ స్టేక్ హోల్డర్స్ వర్క్‌షాప్

**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త** 100కి పైగా ఉత్తరాంధ్రకు సంబంధజంచిన పరిశ్రమలతో హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్‌లో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, ఎండీ, సీఈఓ డా.వి. వినోద్‌కుమార్ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా అడ్వైసర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను అమలు చేయడానికి 100 కు పైగా పరిశ్రమల ప్రతినిధులతో వర్క్‌షాప్‌ని ప్రిన్సిపల్ సెక్రటరీ నైపుణ్యాభివృద్ధి శిక్షణల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్.సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వినోద్‌కుమార్ అడ్వైసర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రిన్సిపాల్ సెక్రటరీ, మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరులు తయారు చేయడానికి ఇప్పటికే స్కిల్ కాస్కేడింగ్ స్యాటెమ్‌ని తీసుకుని వచ్చింది ఇప్పుడు కూడా ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్స ట్రెనింగ్స్ అండ్ ప్లేస్‌మెంట్స్ అనే ప్రోగ్రాం ద్వారా పరిశ్రమ ఆవరణం లోనే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి పరిశ్రమలకు ఈ కోర్సులలో డిమాండ్ ఉందో ఆ కోర్సులలో పరిశ్రమలలో 30-45 రోజుల్లో శిక్షణ ఇచ్చి అది పరిశ్రమలో ఉపాధి కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్‌లోనే కాకుండా ఐటి, సర్వీస్ సెక్టార్‌లలో కూడా శిక్షణలను ఉధృతం చేస్తుందని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ సలహాదారులు గాది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ యువతకి అవసరమైన నైపుణ్యాలను కల్పించడంలో ముందు వరుసలో ఉన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే స్కిల్ కాస్కేడింగ్ సిస్టంద్వారా 192 స్కిల్ హాబ్‌లను, 26 స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 50,000 లకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అలాగే, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి జిల్‌లో 2 జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఇప్పటికే 30 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో స్కిల్ యూనివర్సిటీని కూడా తీసుకుని వాస్తమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ డా.వి.వినోద్‌కుమార్ సంస్థ చేపడుతున్న శిక్షణలగురించి పరిశ్రమల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ యువతకి ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఎటువంటి శిక్షణ అయినా ఇవ్వడం కోసం సిద్దంగా ఉందని చెప్పారు. అలాగే రానున్న రోజుల్లో ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెనింగ్ అండ్ ప్లసెంస్త ప్రోగ్రాం ని అన్ని పరిశ్రమల్లో మొదలు పెట్టడానికి అవసరమైన మార్గదర్శకాలనివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ రీటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో శిక్షణ గూర్చి అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ నైపుణ్యాభివృద్ధి శిక్షణల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వినోద్‌కుమార్ అడ్వైజర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం కె.ఎస్.విశ్వనాథన్, ఈడి దినేష్‌కుమార్, ఐటిఏపి సంస్థ అధినేత శ్రీలక్ష్మి, రిటైల్ సెక్టార్ సీఓఓ జేమ్స్ ఆరఫెల్ ఏపిఎస్ఎస్‌డిసి, జీఎం గోపీనాథ్, ఎపిఎస్ఎస్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

## - సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జర్న లిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు .జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డివివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్ 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిని అర్హులైన జర్న లిస్టూలకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ ముగిసే నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు. జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కారునడ పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్‌గా వారి వృతినత అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విషయమైన ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు.

వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5, 6 తేదీల్లోనే దాదాపు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా 1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని,

వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూరినత చేస్తామని స్పష్టం చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు.



# అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం

## బాధిత కుటుంబానికి చెక్కులు అందచేసిన నారా భువనేశ్వరి

పెద్దకడబూరు,జనవరి 9,ప్రభాతవార్త:చంద్రబాబు అక్రమ అరెస్టును చూసి తట్టుకోలేక పెద్దకడబూరుకు చెందిన గోనుపాడు గోపాల్ అనే టిడిపి కార్యకర్త మృతి చెందాడు.మంగళవారం బాధిత కుటుంబాన్ని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించి వారికి పార్టీ తరుపున రూ.3 లక్షల చెక్కును అందజేశారు .అధైర్య పడవద్దు చనిపోయిన ప్రతి టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.చంద్రబాబు సిఎం అయితే జెండామోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసా ్తమని హామీ ఇచ్చారు. వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనన్నారు.

# బందీ చిరుతలకు విముక్తి!

## - లక్షితను చంపిన చిరుత గుర్తింపు

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో గత ఏడాది ఆగస్టులో ఆరేళ్ళ లక్షితపై దాడిచేసి, దారుణంగా చంపితినిన చిరుతను ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఆ చిరుతను తిరుపతి ఎస్వీజూపార్కులోనే బంధించి మిగిలిన చిరుతలకు అటవీశాఖ అధికారులు విముక్తి కల్పించారు.

అలిపిరి కాలినడక మార్గంలో గత ఏడాది చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉండటం, ఓ బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, మరో బాలికపై దాడిచేసి చంపితినిన ఘటనలు విదితమే. దీంతో శేషాచలంఅడవుల్లో కాలినడక మార్గానికి సమీపంలో సంచరిస్తున్న చిరుతలను ఆరువరకు అటవీశాఖ బంధించి తిరుపతి జూకు తరలించారు. అయితే ఆ చిరుతల్లో లక్షితపై దాడిచేసిన దాన్ని గుర్తించి మిగిలిన వాటిని అడవిలోకి వదలిపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు.గత ఏడాది జులైనుండి డిసెంబర్ వరకు కాలిబాట మార్గంలో చిరుతల సంచారం గమనిస్తూ బోనులు ఏర్పాటుచేయడంతో వరుసగా చిరుతలు బంధీ కావడం జరిగింది. చిరుతల బంధీ అయిందనే భయం వీడిన కాలినడక భక్తులకు భయం వీడకున్నా, చేతికర్రలు అందించారు. ఆ తరువాత భక్తులు గుంపుగా పెద్దగా శబ్దాలు చేస్తూ తిరుమలకు చేరుకునేవారు.

**TENDER NOTICE**

Sealed quotations are invited forthe disposal of MS Scrap – Appx18 Tons in "as is where incondition" lying at M/s. ParrySugars Refinery India Pvt Ltd,located at SEZ, Vakalapudi Village,Port Area, Kakinada, EastGodavari, Andhra Pradesh Theinterested parties can come upwith Sealed Quotations and EMDof 5% by crossed cheque. Last dateof submission of quote is 12-01-2024.

For Submitting of quotesmay contact Mr. Vishwanath, 9394000055. For inspection ofmaterial kindly contact Mr. O.Venkata Ramana – DGM Finance- 9849490991.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ నెం.50/DB/EE/R&B/PDR/2023-24, తేది: 29.12.2023

ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ యొక్క ఆధునీకరణ రూ.31.35 లక్షల విలువైన పని (1) సం. పనికి ఆన్‌లైన్ టెండర్ కోరబడుతున్నది. ఆన్‌లైన్ బిడ్స్ జారీకి తేదీ, సమయం: 01.01.2024 సా.4.00 గం. నుండి 12.01.2024 సా.4.00 గం. వరకు. బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 12.01.2024 సా.4.30 గం. వరకు. ప్రైస్ బిడ్ తెరుచు తేది: 12.01.2024 సా.5.30 గం. ఇ-ప్రొక్యూర్‌మెంట్, నిట్‌లు బిడ్ డాక్యుమెంట్ వివరాలు http://www.eprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

DIPR.No.12362/CL/Advt/1/1/2022-23, తేది: 09.01.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) పాడేరు

వార్త

గొప్పవారి గొప్పతనం వారు తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.

-కార్లయల్

## 'న్యాయం' గెలిచింది

బిల్కిస్‌బానో కేసులో సోమవారం సుప్రీంకోర్టు సంచలనాత్మకమైన తీర్పు వెలువరించింది. ఆమెపై అత్యాచారం, కుటుంబీకుల హత్యకేసులో పదకొండు మంది దోషులకు శిక్షాకాలాన్ని తగ్గిస్తూ గత యేడాది గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దోషులంతా రెండువారాల్లోగా సంబంధిత జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. కేసు విచారణ మహారాష్ట్రలో జరిగిందని, వారికి శిక్ష కూడా అక్కడే పడినందున దోషులకు రిమిషన్ మంజూరు చేసే హక్కు గుజరాత్ ప్రభుత్వానికి లేదని విస్పష్టంగా ప్రకటించింది. తనకులేని అధికారాన్ని చేజిక్కించుకొని అధికార దుర్వినియోగానికి గుజరాత్ ప్రభుత్వం పాల్పడిందని ఆక్షేపించింది. న్యాయమూర్తులు జస్టిస్ పివి నాగరత్నం, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఒక మహిళపై ఇంతటి క్రూరనేరాలకు పాల్పడిన కేసులో శిక్ష తగ్గించేందుకు ఆస్కారం ఎలా ఉంటుందని గుజరాత్ ప్రభుత్వాన్ని సూటిగా నిలదీసింది. ఇలాంటి విషయాల్లో నిర్ణయం తీసుకునేటప్పుడు బాధితురాలి జాతి, మత విశ్వాసాలతో నిమిత్తం ఉండకూడదని స్పష్టం చేసింది. శిక్షాకాలం ముగియకముందే దాన్ని మాఫీ చేసి విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బాధితురాలితోపాటు మరికొందరు వేసిన పిటిషన్లపై పదకొండు రోజుల పాటు విచారణ జరిపిన ధర్మాసనం అసలైన దస్త్రాలను తమ ముందు ఉంచాలంటూ గత యేడాది అక్టోబరు 12న తీర్పురిజర్వు చేసింది. గుజరాత్‌లో 2002లో గోద్రా రైలు దహనం అనంతరం ఆ రాష్ట్రవ్యాప్తంగా ఘర్షణలు చెలరేగాయి. ఆ యేడాది మార్చి మూడున ఐదునెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై కొంతమంది అత్యాచారం చేశారు. ఆమె మూడేళ్ల కూతురితోసహా ఏడుగురు కుటుంబ సభ్యులను హత్యచేశారు. అప్పట్లో దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనమైంది. పదకొండు మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 2008 జనవరి 21న యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తర్వాత బాంబే హైకోర్టు కూడా సిబిఐ న్యాయస్థానం తీర్పును సమర్థించింది. 2019లో సుప్రీంకోర్టు సైతం బిల్కిస్ బానోకు యాభైలక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు ఇవ్వాల్సిందిగా కూడా గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదిలావుండగా దోషుల్లో ఒకడైన రాధేశామ్ షా శిక్షాకాలాన్ని తగ్గించాలన్నతన అభ్యర్థనను పరిశీలించేలా ఆదేశించాలని 2019లో గుజరాత్ హైకోర్టుకు వెళ్లాడు. కానీ ఆ హక్కు మహారాష్ట్ర సర్కార్‌కే ఉందంటూ హైకోర్టు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది. 2020లో మళ్లీ ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా రెండోసారి కూడా అతని అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. ఆ తర్వాత ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. కానీ ఇక్కడ తాను ఇదే అభ్యర్థనతో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన విషయా న్ని, కోర్టు రెండుసార్లు తిరస్కరించిన విషయాన్ని, రిమి షన్ కోర్టు మహారాష్ట్ర సర్కార్‌కు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని, సుప్రీంకోర్టు ధర్మాసనం వద్ద దాచాడు. సుప్రీంకోర్టు అతని అభ్యర్థనను పరిశీలించి నేరంజరిగింది గుజరాత్‌రాష్ట్రంలోనే కనుక అతని రిమిషన్ పిటిషన్‌ను పరిశీలించాల్సింది గుజరాత్ ప్రభుత్వమే అని అభిప్రాయ పడింది. ఈమేరకు రాధేశామ్ పిటిషన్‌ను పరిశీలించాలం టూ 2022 మేలో గుజరాత్ సర్కార్‌ను ఆదేశించింది. దీంతో ఆరాష్ట్ర ప్రభుత్వం అదే సంవత్సరం ఆగస్టు15న అతనిని విడుదల చేసింది. రాధేశామ్ షా విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా మిగతా దోషులను కూడా విడుదల చేసింది. ఈ నిర్ణయంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. బాధితురాలితోపాటు పలువురు ప్రజాస్వామ్యప్రియులు సుప్రీంకోర్టులో పిల్ వేశారు. వాదోపవాదాలు విన్న అనంతరం తమ 251 పేజీల సుదీర్ఘ తీర్పులో సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'న్యాయవ్యవస్థ అంటే చట్టబద్ధపాలనకు కాపలాదారు, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అది మూలస్తంభం, చట్టబద్ధ పాలనను కాపాడడంలో దీపస్తంభంలా కోర్టు నిలబడాలి. లేదంటే చట్టం అమలుపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా లేదనే భావనకు దారితీస్తున్నదని చట్టబద్ధపాలన అంటే అదృష్టవంతులైన కొందరిని కాపాడడంకాదు, ఎంతటివారైనా చట్టంముందు సమానులే. ఇక్కడ సానుభూతికి తావులేదు, పర్యవసనాలు ఎలాఉన్నా చట్టబద్ధపాలనను కాపాడాల్సిందేనని ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. రిమిషన్ సవాల్ చేస్తూ బిల్కిస్ బానో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడం సమంజసమేనంటూ ఇది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు పిల్ చెల్లుబాటుపై సందేహం అక్కర్లేదు, దీనిపై ఇక ఎలాంటి సమాచారం అవసరం లేదని తేల్చి చెప్పింది. అంతేకాదు శిక్ష వేసేది జరిగిన దానికి ప్రతీకారం కాకూడదు. మళ్లీ అలాంటివి జరగకుండా చూడడం పరివర్తన తీసుకురావడం దాని ఉద్దేశ్యమని తీర్పులో పేర్కొంది'. విద్య, ఇతర కళల ద్వారా ఒకనేరగాడిలో మార్పు తీసుకువచ్చి ఉత్తమ పౌరుడిగా సమాజంలోకి వదిలిపెడితే అదిప్రభుత్వంపైన భారం తగ్గిస్తుంది. శిక్షాకాలం తగ్గింపునకు ఈ మౌలిక సూత్రం ప్రాతిపదికగా ఉండాలి. అంతేకానీ హీనమైన నేరాలు చేసినవారికి క్షమాభిక్ష ఎలాఇస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. మొత్తంమీద ఈ కేసు ఎన్నోమలుపులు తిరుగుతూ ఎట్టకేలకున్యాయం గెలిచిందని ప్రజాస్వామ్య ప్రియులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు రాజకీయ అవసరాల కోసం ఇష్టానుసారంగా వ్యవహరించ కూడదని ఈ తీర్పు ఎందరో నేతలకు గుణపాఠం కావాలని వారి అభిలాషిస్తున్నారు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.



సిసిరో

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# భిన్నత్వంలో ఏకత్వం కాదనకూడదు

*ప్రతి విషయంలోనూ, కేంద్ర ప్రభుత్వానికి పాలనాపరంగా కాకుండా పార్టీపరంగా సవాళ్లు విసరటంతో ప్రభుత్వ యంత్రాంగం వేరు, పార్టీ యంత్రాంగం వేరు అన్న తేడాను కావాలనే విస్మరిస్తున్నారు. పోనుపోను ఈ తీరు అదేమాదిరి ఉంటే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం అని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయోధ్యలోని కొత్తగా కట్టిన శ్రీరాముని దేవాలయం దేశంలోని అందర్నీ కలిపేవిధంగా ప్రజలందరూ ప్రార్థించాలి. మనకున్న సెక్యూలర్ వ్యవస్థ అయోధ్య రామ య్యతోబాటు అన్ని మతాల దేవుళ్లు వుంటేనే భారతదేశపు ప్రత్యేకత ప్రజాస్వామ్య విలువలు కలకాలం నిలుస్తాయి. ఎన్నికలు వస్తాయి. పోతాయి. కానీ ప్రజలూ, ప్రభుత్వాలు ఉండక తప్పదు. భిన్నత్వంలో ఏకత్వం మన ట్రేడ్ మార్క్. భవిష్యత్తు బాగుండాలంటే దాన్ని వదులుకోకూడదు.*



రావులపాటి సీతారాంరావు

జాతీయ, రాష్ట్రాల తీరుతెన్నులు 2024సంవత్సరంలో ఏవిధంగా ఉండబోతున్నదో విశ్లేషించుకున్నప్పుడు దేశంలో అనిశ్చిత పరిస్థితులతోబాటు అంతర్జాతీయంగా కూడా విదేశీ వ్యవహారాలలో ఒడిదుడుకుల సూచనలు కనపడుతున్నాయి. చైనా ఆర్థిక ఎదుగుదలలో గత సంవత్సరాలతో పోల్చుకుంటే తగ్గుదల కనిపిస్తున్నది. అయినప్పటికి జనాభా ఆధిపత్యంతో ప్రపంచ నాయకత్వం సాధించాలనే అత్యాశ వదులుకోలేదు. భారతదేశం ఈ రెండింట్లోనూ ఒకవిధంగా పైచేయి సాధించే గట్టి ప్రయత్నంలో ఉందన్న సంగతి నిపుణులు అంగీకరిస్తున్నారు. అయితే మనదేశం విదేశీ వ్యవహారాల విషయాలలో క్రమపద్ధతిలో అవగాహనతో ఆచితూచి అడుగువేసినప్పుడే సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ సమస్యతో రాజకీయంగా బల హీనపడిన సూచనలు కనిపించడంతో చైనాతో మెరుగైన సంబంధాల కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నది. బైడెన్ వచ్చే ఎన్నికల్లో అమెరికాలో గెలవటం మీద స్పష్టమైన అవగాహన ఉక్రెయిన్‌తో రష్యా ఓడిపోతేనే వస్తుంది. కానీ అదిసాధ్యమా? రష్యా అన్నివిధాలా గెలిచేందుకు ప్రయత్నం చేయడంలో విపరీత చర్యలకు తలపడినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. హమాస్ గిల్లికజ్జా పెట్టుకున్నట్లుగా ఇజ్రాయెల్‌తో ఈ సంవత్సరం అక్టోబర్‌లో తలపెట్టిన దాడి మిడిల్ ఈస్ట్ దేశాలను వేడి ఎక్కించింది. 2024లో మరోసారి ఉధృతం అయినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. వెస్ట్‌ఏసియా దేశాలలో ఈ పరిణామం ఏవిధంగా ఉండబోతుందో చెప్పడం కష్టం. ఈపరిణామాలు యు.యస్‌తోపాటు ఆసియా దేశాల శాంతిని దెబ్బతీసే ఇబ్బందులు కల్పించవచ్చు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం తమదేనని కేంద్రంలోని ప్రస్తుత పాలకవర్గం ధీమాగాఉంది. దానికి కారణం 2023 చివర్న జరిగిన నాలుగురాష్ట్రాల ఎన్నికలలో మూడు రాష్ట్రాల విజయమే. అయితే దేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ఎన్నికల సమయంలోప్రజలలో కలిగించే అభిప్రాయాలు, ఎలాంటి ప్రభావం చూపిస్తాయో చెప్పడంకష్టం. చైనా, ఇండియా అమెరికావైపు మొగ్గు చూపుతున్న నమ్మకంతో ప్రస్తుత సంబంధాల మెరుగుదల విషయంలో ఆసక్తి కనపర్చటం లేదు. ఇండియా, చైనా బార్డర్స్‌లో ఇండియాను ఇబ్బంది పెట్టడానికి కయ్యానికికాలు దువ్వవచ్చు. ఈ నేపథ్యంలో విదేశాంగ విధానంలోని లోటు పాట్లను సవరించుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ముందు ఈ చికాకులు ఉండకూడదు. ఇక మనదేశ రాజకీయాల తీరుతెన్నులు పార్టీల భవిష్యత్తు మీద ఏవిధంగా 2024ఎన్నికలలో ఉండబోతాయో ఇప్పుడే చెప్పడంకష్టం. బిజెపి నాయకత్వంలో ఎన్డీయే ప్రస్తుతానికి 2024లో ఎన్నికల్లో కూడా విజయం దిశగా పయనించే అవకాశం కనపడుతున్నది. కానీ రాజకీయాల్లో ఎప్పుడు ఏది జరుగుతుందో ఊహించలేం. ఉత్తర భారతం బిజెపి హస్తం నుంచి మరో 'హస్తా'నికిపోయే అవకాశాలు చాలా తక్కువని రాజకీయ పండితులు ఘంటాపథంగా చెప్తున్నారు. కానీ, ఎలక్షన్ సర్వేలూ, రాజకీయ విశ్లేషణలు ఎప్పుడూ నిజంకావని చరిత్ర చెబుతున్నది. తెలంగాణా ఎన్నికలలో కాంగ్రెసులోని అందరూ కలిసి పనిచేసినట్లు ఇండియా కూటమిలోని అన్నిపార్టీలు ఏకతాటి మీదనడుస్తే ఓటర్లు మార్పును ఆహ్వానిస్తారేమో! రెండుసార్లు బిజెపిని గద్దెమీద నుంచి దించకుండా మోడీకి ఊహించనిరీతిలో అధినాయకత్వాన్నికట్టబెట్టారు. అంత ఏకచ్ఛత్రాధిపత్యంగా దేశాన్నిఅంతకుముందు ఇందిరా గాంధీ ఏలారు. అయితే మోడీఓటర్ల నాడితో ముడిపడి ఉన్న రాజ కీయాల మీదనేదృష్టిపెట్టడంతో ఆ ప్రభుత్వంతలపెట్టిన గొప్ప సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్రాలలో రావల్సినంత పేరు వచ్చినట్లు ప్రజల్లో దాఖలాలు కనపడటంలేదు. పైగా దక్షిణ దేశంలోని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఆధిపత్యం వహిస్తున్నాయి. తెలంగాణలో కర్ణాటకలో ఈ మధ్య జరిగిన ఎన్నికలలో విజయాన్ని సాధించడం కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర (కొంతమేరకు) రాష్ట్రాలలో బిజెపికి దృఢమైన పట్టు లేకపోవడంతో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపి ఆశించిన రీతిలో వస్తాయా? పైగా అధికార పక్షం, ప్రతిపక్షాలు ఈసారి ఆటోఇటో తేల్చుకునే రీతిలో ఎన్నికల బరిలోకి దిగటం అందరం చూస్తూనేఉన్నాం. కుల రాజకీయాల ప్రభావం రాబోయే ఎన్నికలలో బాగా ఉండే సూచనలు కనపడుతున్నాయి. పైకి ప్రశాంతంగా ఉన్నా లోలోన కులాల కుంపట్లు బాగా రగులుతున్న మాటవాస్తవం. సోషల్ మీడియా ప్రభావం గణనీయంగా ఉండబోతున్నది. 'భిన్నత్వంలో ఏకత్వం క్రమేపీ కనుమరుగవుతుందా! 'ఫెడరల్ స్ట్రక్చర్' బదులు 'యూనిటరీ' దిశగా ఉండే విధంగా పాలక ప్రభుత్వం అడుగులు వేస్తుందా? ప్రస్తుత ఎన్నికల ముందు ఆ ప్రతిపాదన వెనకడుగువేసినా ముమ్ముందు రాష్ట్రాల ప్రత్యేక ప్రతిపత్తికి గండ్లుపడే విధానాలను కేంద్రంలోని వారు ప్రోత్సహిస్తున్నారనే వాదం గట్టిపడితే రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు మరోవిధంగా ఎన్నికలలో వ్యవహరించబోతున్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానాలు 2025 సంవత్సరంలో కొంచెంకొంచెం తెలిసే అవకాశాలు ఉండొచ్చు. పార్లమెంటులోని సెక్యూరిటీ లోపాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు జరుగుతున్నా ప్రజాస్వామ్యవాదుల్లో సామాన్య ప్రజానీకంలో భద్రతా భయం అనుకోని రీతిలో కలిగింది. కారణాలు ఎంత బలమైనవైనా రాహుల్ గాంధీని, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మధు మొయిత్రాని లోక్‌సభ నుంచి బహిష్కరించడం అధికార పక్షానికి చెడ్డపేరే తెచ్చింది. మెజార్టీ ఉంది. ఏమైనా చేస్తాం అనే రీతిలో పాలకపక్షం వ్యవహరించడం ఏమాత్రం ప్రజాస్వామ్యంలో సమర్థనీయం కాదు. దాదాపు అన్ని వ్యవహారాలలో ఆ రీతిలోనే బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్న చెడ్డపేరు మూటకట్టుకుంటున్నది. రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహారం కూడా పరిపాలనకు శోభాయమానంగా లేదు. 370 ఆర్టికల్ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు కూడా అనిశ్చిత పరిస్థితిని ఏర్పరిచింది. ఏవిధంగా ముందు ముందు ఈ సున్నిత వ్యవహారం పరిష్కరించబడుతుందో చూడాలి. అయితే ఈసమస్యకు సెక్యూలర్ వాదనలను సమర్థించే వారు ఎన్నికలలో వాడుకొనే అవకాశం ఉంది. నాణేనికి మరోవైపు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు విపక్షపార్టీలకు సంబంధించినవైతే, కేంద్రంతో తగాదాపడటమే మార్గం అన్నట్లుగా వ్యవహరించడం శ్రుతిమించి రాగానపడుతున్నది. ప్రతి విషయంలోనూ, కేంద్ర ప్రభుత్వానికి పాలనాపరంగా కాకుండా పార్టీపరంగా సవాళ్లు విసరటంతో ప్రభుత్వ యంత్రాంగం వేరు, పార్టీ యంత్రాంగం వేరు అన్న తేడాను కావాలనే విస్మరిస్తున్నారు. పోనుపోను ఈ తీరు అదేమాదిరి ఉంటే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం అని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయోధ్యలోని కొత్తగా కట్టిన శ్రీరాముని దేవాలయం దేశంలోని అందర్నీ కలిపేవిధంగా ప్రజలందరూ ప్రార్థించాలి. మనకున్న సెక్యూలర్ వ్యవస్థ అయోధ్య రామయ్యతోబాటు అన్ని మతాల దేవుళ్లు వుంటేనే భారతదేశపు ప్రత్యేకత ప్రజాస్వామ్య విలువలు కలకాలం నిలుస్తాయి. ఎన్నికలు వస్తాయి. పోతాయి. కానీ ప్రజలూ, ప్రభుత్వాలు ఉండక తప్పదు. భిన్నత్వంలో ఏకత్వం మన ట్రేడ్ మార్క్. భవిష్యత్తు బాగుండాలంటే దాన్ని వదులుకోకూడదు. ●

# షర్మిల కాంగ్రెస్‌కు బలమా, భారమా?

రత్నకుమారి

వైయస్ షర్మిల చాలా ఆలస్యంగా ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. తన వైయస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనంచేసి పెద్ద గుదిబండను దించుకున్నారు. అలాగే వైయస్ షర్మిల భేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని కూడా ఆహ్వానించాలి. ఆమె తన రాజకీయ భవిష్యత్తును కాంగ్రెస్‌పార్టీలో వెతుక్కుంది. అసలు వైయస్ షర్మిలకు రాజకీయపరమైన ఆశలు ఉన్నట్లు కానీ, ఆమె తెలంగాణలో వైయస్సార్ టిపిని ప్రారంభించబోతున్నట్లు కానీ లీకులువచ్చేవరకూ ఎవరుఊహించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో తన సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ అధికారంలోకి రావడానికి షర్మిల ఎంతో కృషిచేశారు. వైసిపి ఒడిదుడుకులలో ఉన్నప్పుడు సోదరుడు జగన్ కారాగారంలో ఉన్నప్పుడుపార్టీని షర్మిల కాపాడారు. తీరా 2019లో ఎన్నికలలో గెలిచిన జగన్ అధికారంలోకి వచ్చాక ఎందుకోఏమో మరి పార్టీలో కానీ ప్రభుత్వంలో కానీ వైయస్ షర్మిలపాత్ర నామమాత్రంగా కూడా లేకుండాపోయింది. మీడియాలో పలు ఊహాగానాలు రావడం తప్పించి అన్నా చెల్లెళ్ల మధ్య ఏమి జరిగిందో వాస్తవం ఎవరికి తెలియదు. పార్టీలోకానీ ప్రభుత్వ పదవులలోకానీ షర్మిలకు ప్రాముఖ్యతను ఇస్తే కుటుంబ పాలన అంటూ ప్రత్యర్థులు ముద్రవేస్తారని జగన్ వెనుకడుగు వేశాడో, లేకపోతే వైసీపీలో మరో అధికార కేంద్రంగా తాను మారకూడదని షర్మిల భావించారో తెలియదు. కానీ ఆమె తెలంగాణ కోడలిగా తన హక్కును ప్రకటిస్తూ తన రాజకీయ అదృష్టాన్ని తెలంగాణలో పరీక్షించుకున్నారు. అయితే విఫలం చెందారు. వర్తమాన రాజకీయ పరిస్థితులను సమీక్షించుకొని కాంగ్రెస్ పార్టీని బెస్ట్‌ఆప్షన్‌గా ఎంచుకున్నారు. ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కలిసి బేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న తన తండ్రి దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి కలను సాకారం చేయడానికి తానుకృషి చేస్తానని వైఎస్ షర్మిల ప్రకటించారు. పనిలో పనిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే అండమాన్‌లో కానీ ఆంధ్రప్రదేశ్‌లోకానీ పదవీ బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియచేశారు. ఎలాగోలా షర్మిలతీరాన్ని చేరుకున్నారని స్థిమిత పడేలోపు ఆంధ్రప్రదేశ్‌లో రగడ ప్రారంభమైంది. కాంగ్రెస్ నాయకురాలుగా షర్మిల రంగప్రవేశం ఎపిలో అధికార వైసిపి ఓటుబ్యాంకును కొల్లగొట్టి జగన్‌ను ఓడిస్తుందని ఒక వర్గం, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడంవల్ల జగన్‌కులాభం కలుగుతుందని మరొకవర్గం వాదులాట ప్రారంభించారు. నిజమేవైఎస్ షర్మిల ఎపికాంగ్రెస్ బాధ్యతలను తీసుకుంటే జీవచ్ఛవంలా మారిన కాంగ్రెస్లో కొంత కదలిక వస్తుందన్న మాట వాస్తవమే. ఎందుకంటే అధికార వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఉన్న మెజారిటీ నాయకులు, అసంతృప్తవాదులు వైసీపీని వీడి వైయస్ షర్మిలఉన్న కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చేఅవకాశం ఉంది. కాబట్టి ఆ మేరకు ఎపి కాంగ్రెస్‌కు జవసత్వాలు సమకూరుతాయన్న విశ్లేషణ ఒకటిప్రచారంలోఉంది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ షర్మిల రాజకీయ వారసత్వ నేపథ్యం ఘనమైనది కాబట్టి వైయస్ కుమార్తె కాంగ్రెస్ తరఫున ప్రచారం నిర్వహిస్తేకొంతమేర కాంగ్రెస్ ఓటుశాతం పెరిగే అవకాశం ఉంది. ఇంతకుమించి షర్మిల వల్ల కాంగ్రెస్ అదనంగా ఒనగూడే లాభం మరి ఏమీ లేదు. ఆమెసోదరుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజలలో వైఎస్ బ్రాండ్‌కు ఉన్న విలువను పసిగట్టి విజయవంతమైన ప్రణాళికలను వేసుకొని సొంతంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి కఠోరంగా వైయస్ బ్రాండ్‌ను గరిష్ఠంగా ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాగలిగాడు. అదిగాక తమ అభీష్టాన్ని గౌరవించకుండా తమ విన్నపాలను పూచిక పుల్ల మాదిరిగా తీసివేసిన కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణను ఏర్పాటు చేసిన గాయం సీమాంధ్ర ప్రజలలో ఇంకా మాసిపోలేదు. అన్నగారు ఎన్టీరామారావు కానీ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కానీ జీవించి ఉంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి ఉండేది కాదని ఇప్పటికీ మెజారిటీ సీమాంధ్ర ప్రజలలో నమ్మకం గూడుకట్టుకొని ఉంది. ఇటువంటి వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె తాము తృణీకరించిన ఎపికాంగ్రెస్‌కు ప్రాణప్రతిష్ట చేయబోయేప్రయత్నాన్ని సీమాంధ్ర ప్రజలు ఆదరిస్తారా? ఈ విషయంలో వైఎస్ షర్మిల విజయవంతం అవుతారా? అనేది భవిష్యత్తులో తేలగలిగే అంశాలు. కాకపోతే నిష్ఠూరమే అయినా నిజంఒకటి చెప్పాలి. వైఎస్ కుమార్తె అన్నబ్రాండ్ తప్పించి షర్మిలలో ప్రత్యేకతలుఏమీలేవు. ఆమె ఇంతవరకు తన నాయకత్వ లక్షణాలను ప్రజలలో రుజువు చేసుకోలేదు. మరైతే తెలంగాణాలో పార్టీని స్థాపించి ప్రజాఉద్యమాలు చేశారుకదా అన్నసందేహం రావచ్చు. అవన్నీ ఎవరు పట్టించుకోని తనకు తానుగాలిలో సృష్టించుకుని చేసిన గాలి ఉద్యమాలు. పరిశీలనగా చూస్తే ఎపి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల వారసులు ఎవరుఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోలేరు. వైఎస్ షర్మిల కాంగ్రెస్లోకి రంగప్రవేశం చేయడం కాంగ్రెస్ పార్టీకి శుభసూచికమేనా, ఏమో భవిష్యత్తులో తేలుతుంది. ●

# మనదేశ ఆర్థిక వృద్ధి సంపన్నులకేనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

మనదేశంలో పెరుగుతున్న స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 'ఆర్థికవృద్ధి' ప్రజా శ్రేయస్సును పెంపొందించగలుగుతున్నదా? జిడిపిపరంగా నేడు అయిదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. జపాన్, చైనా, జర్మనీ, యుకె, ఇండియా, యుఎస్, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, బ్రెజిల్ మొదలైనవి టాప్ టెన్ ధనిక దేశాలుగా ఉన్నాయి. ఈధనిక దేశాలు సామాజిక ప్రగతి ప్రజల సంతోషం పరంగా టాప్ టెన్ దేశాలుగా లేవు. సంతోష సూచిక రీత్యా (హ్యాపీనెస్ ఇండెక్స్) ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్, ఇజ్రాయిల్, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, స్విట్జర్లాండ్, లగ్జంబర్గ్, న్యూజిలాండ్ మొదలైనవి టాప్‌టెన్ దేశాలుగా ఉన్నాయి. ఇవి టాప్‌టెన్ ధనిక దేశాలు మాత్రం కావు. భారత ప్రపంచ దేశాలలో జిడిపి పరంగా ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్నప్పటికీ సామాజిక ప్రగతిలో, హ్యాపీనెస్ ఇండెక్స్‌లో మన దేశం అత్యల్పంగా ఉంది. హ్యాపీనెస్ ఇండెక్స్ అనేది కేవలం స్థూలజాతీయోత్పత్తితోనే కాకుండా తలసరి ఆదాయం, ప్రజల వినియోగస్థాయి, జీవన ప్రమాణం, ఆయుర్దాయం, సామాజిక భద్రత, స్వేచ్ఛ జీవన విధానం, అవినీతిస్థాయి, స్త్రీలసాధికారిక మొదలైన అంశాలపరంగా ప్రజల సంతోషాన్ని అంచనా వేయాలి. మన ఆర్థికవ్యవస్థ ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయినప్పటికీ సంతోష సూచిక ప్రకారం 137 దేశాలలో 126వదిగా ఉన్నది. ఆయుర్దాయం పరంగా 117వ దేశంగా ఉన్నది. మానవ వనరుల అభివృద్ధి రీత్యా మనదేశం 191 దేశాలలో 132వదిగా ఉన్నది. 180దేశాలలో భారత్ అవినీతి రీత్యా 85వ స్థానంలో ఉన్నది. ఇంకెందుకు ఈ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ? పది సంవత్సరాల క్రితం ప్రపంచ దేశాలలో పదవ స్థానంలో ఉన్న భారత్‌ఇప్పుడు ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిందట. ఇక ఐదు సంవత్సరాలలో జిడిపిపరంగా మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థఅవుతుందట. చందమామను చూపించి తల్లులు తమ పిల్లలకు ఆహారాన్ని తినిపించినట్లుగానైనా ఉన్నదా? ఎందుకంటే ఇవాలా భారత్ ఆకలి రాజ్యంగా ఉన్నది. ఉచితంగా బియ్యాలు ఇస్తున్నాం, దేశంలో 70 శాతంపైగా ప్రజలు సరైన ఆహారం తీసుకోవడం లేదు. ఈఆహారం లేని ప్రజలు ఎలా దేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చగలరు. ఆకలితో అలమటిస్తున్నవారి పరంగా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహారధాన్యాలు ఉత్పత్తిలో గణనీయంగా ఏడు మిలియన్ టన్నుల నుంచి 330మిలియన్ టన్నులకుఉత్పత్తులు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలో ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహారలోపంతో ఎక్కువగా ప్రజలు ఉన్నదేశంమనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 191 దేశాలలో 127వ దేశం మనది. స్టేట్‌ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీఅండ్ న్యూట్రిషన్ ఇన్ ఇది వరల్డ్‌రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3మిలియన్ ప్రజలు పోషక ఆహార



లోపంతో అల్లాడుతున్నాయి. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవంతమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మన వాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్నదని చెప్పుకుంటున్నారు. 33శాతం పిల్లలకుఎదుగుదలలేక పోషకఆహార లోపం వలన గడస బారిపోతున్నారు. వారి భవిష్యత్తు రాబోయే 30 సంవత్సరాలలో ఈ దేశంలో ఎలా ఉంటుంది? మహిళలు 50శాతం పాండు రోగంతో రక్తహీనతతో మధ్యవయసు వారు మనదేశంలో ఉన్నారు. కింది భాగంలో ఉన్న 50 శాతం జనాభాకు మన జాతి సంపదలో కేవలం మూడుశాతం మాత్రమే దక్కుతున్నది. ఇటీవల ఐక్యరాజ్యసమితి వారు 16 శాతం జనాభా మనదేశంలో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నదని గుర్తించడం జరిగింది. ఈ దారిద్ర్యరేఖను వారి ఆదాయ స్థాయిని బట్టి నెలసరి 1089 రూపాయలు, పట్టణ ప్రాంతాల్లోనైతే నెలసరి 1286 రూపాయలుగాను నిర్ధారించారు. ఈ మేరకు కూడా వినియోగం చేయలేని వారిని పేదలని నిర్ణయించడం జరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో సగభాగం వృత్తుల వారు. ఏ మాత్రం వాటా లేనివారిగా ఉన్నారు. మనదేశ జనాభాలో 28సంవత్సరాలలోపు ఉన్న యువత 50 శాతంగా ఉన్నది. స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదిక 2023 ప్రకారం పట్టభద్రులు 25సంవత్సరాలలోపు వారిలో 42.3శాతంయువత ఉన్నదని తెలియచేసినారు. 20-24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారనీ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తెలియచేస్తున్నది. 2022లో ప్రభుత్వ విభాగాలలో 9లక్షల 64వేల359 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయలేదని పార్లమెంట్లో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం ఉద్యోగకల్పన ఈదేశంలో ఏ విధంగా ఉన్నదో తెలుస్తున్నది. యేటా రెండు కోట్లఉద్యోగ కల్పన జరుగుతున్నదనే మాట జుమ్లాగా మిగిలిపోయింది. అందుకే యువత నేడు విదేశీబాట పట్టినారు. మనరైతులేమో పేరుకు అన్నదాతలు అయితే వారికి ఆత్మహత్యలు తప్పడం లేదు. 2020లో 10600, 2021లో 10881, 2022లో 11290 రైతులఆత్మహత్యలు జరిగినాయి. గోదాముల నిండా ఆహారధాన్యాలు నింపిన ఈ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమేమిటి? ఈవిధంగా వివిధ వర్గాలు ఆదాయాలు లేని వారిగా దేశంలో మిగిలారు. జిడిపి రీత్యా దేశ ఆర్థికవ్యవస్థ సైజు పెద్దదోచిన్నదో చెప్పడం ఏ రీత్యానో సాహేతుకం కాదు. జిడిపి స్వరూపం ఎలా ఉన్నది అనేది ముఖ్యం. అంటే ఉద్యోగ కల్పన జిడిపి పెరుగుదలతోపాటు జరుగుతున్నదా అందరికీ అందుబాటులో తిండి, బట్ట, నివాసం లభిస్తున్నదా? మనదేశ జిడిపిలో ఆరోగ్యం పైన ప్రభుత్వం చేస్తున్న ఖర్చు2.1శాతం మాత్రమే. విద్యపైన చేస్తున్న ఖర్చు 2.9శాతం మాత్రమే. ఫలితంగా పెరిగిన జిడిపి పేదలకు అందడం లేదు. ధనికులపరమవుతున్నది. అందువలన నప్రజలు ఉచితాలవైపు పడిగాపులు కాయాల్సిందేకదా? జిడిపి పెరుగుదలతోపాటు ప్రజల ఆదాయాలుపెరిగి వారిజీవన ప్రమాణాలు పెరుగుతున్నాయా? విద్య, వైద్యంప్రజలకు అందుబాటులో ఉన్నాయా? అనేది ముఖ్యం. అప్పుడే ఇవి అన్ని అందుబాటులోఉంటే దేశంలో ఆర్థికాభివృద్ధితో పాటు జిడిపి పెరుగుదలతోపాటు సామాజిక ప్రగతి కూడా జరుగుతుంది. ప్రపంచ దేశాలన్నీ వసుధైక కుటుంబంగా ఉండాలి. ●

## ప్రజావాక్కు

### బెదరని దక్షిణ కొరియా

**దక్షిణ కొరియాకు** ఎక్కడలేనిబలం వచ్చినట్లుఉంది. ఉత్తర కొరియాకు దీటుగా ప్రవర్తిస్తోంది. అమెరికాతో కలిసి సైనిక విన్యాసాలుచేయడం, ఉత్తరకొరియా భూభాగంలోకి చొచ్చుకెళ్లడం చేస్తోంది. ఉత్తర కొరియా స్పందిస్తే ఏ మాత్రం వెరవకుండా సమాధానంఇస్తోంది. అమెరికాతో సంయుక్తంగా ఇటీవలే సైనిక విన్యాసాలు చేసింది. దాంతో ఉత్తర కొరియా, దక్షిణ కొరియాపై దాడికి సింసిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. ఎందుకంటే రష్యా సహకారం ఉన్నా, అది ఉక్రెయిన్‌తో తలమునకలుగా ఉంది. పైగా రష్యాలో అతి త్వరలోఎన్నికలు సమిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఉత్తర కొరియా వెనుకంజ వేస్తోంది. చైనాతోసహకారం ఉన్నా అది రష్యాపైనే ఎక్కువ నమ్మకంపెట్టుకుంది. ఎందుకంటే రష్యా, అమెరికాల మధ్య అంతసహకారం లేదు. మాటలతో ఇచ్చి పుచ్చుకున్నా అదికొంతవరకే. ఉక్రెయిన్‌కు సహకారం అందించడం రష్యాకు ఏమాత్రం గిట్టడం లేదు. అమెరికా, సహాయ, సహకారాలు లేకుంటే రష్యా ఎప్పుడో ఉక్రెయిన్‌పై విజయం సాధించేది. అమెరికా అండ, దండలతోనే ఉక్రెయిన్ పరాక్రమిస్తోంది.

-కనుమ ఎల్లారెడ్డి, టెక్సస్ స్టేట్, అమెరికా

### పథకం శీతకన్ను

ప్రపంచంలోనే అతిపెద్దఉపాధి కార్యక్రమంపైన ప్రభుత్వం పైన శీతకన్ను వేస్తున్నది. ఉపాధికి ఆధార్ సీడింగ్ కట్ ఆఫ్ డేట్‌తో కొన్ని కోట్ల మందిని ఉపాధికి దూరం చేస్తుంది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యంకాదు. కరోనా సమయంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోకుండా కాపాడింది. మరి ఇప్పుడు కట్‌ఆఫ్ డేట్‌తో కూలీలకు కఠిన పరీక్ష పెడుతున్నది. ప్రభుత్వం వెంటనే ఆధార్‌సీడింగ్‌కి సంబంధించిన కట్‌ఆఫ్ డేట్‌ని పెంచాలి.

-భారత అవినాష్, జనగామ

### సుప్రీం తీర్పు గుణపాఠం

బిల్కిస్ బానో అత్యాచారం కేసులో నిందితులకు క్షమాభిక్ష పెట్టి ముందస్తుగా విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దుపరుస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు స్వాగతించదగినది. నిందితులను 2022లో ముందస్తు గా విడుదల చేయడంతో బాధితురాలు సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి. అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటిబయాటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియా ఏర్పడి చివరకు ప్రాణాలు కోల్పోవల్సి వస్తోంది. కావునా ఏదైనా ఆరోగ్యసమస్యలు వచ్చినప్పుడు సొంత వైద్యం మానుకుని డాక్టర్ దగ్గరికి వెళ్లి వారు సూచించిన మందులు తీసుకొని వాడుకోవాలి. లేకపోతే ఆరోగ్యం విషమించి ప్రాణాలు పోయే ప్రమాదముంది.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### కోట్ల మంది ఉపాధికి శరాఘాతం

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆధార్ సీడింగ్ కట్ ఆఫ్ డేట్ జనవరి 1తో ముగియడంతో కొన్ని కోట్ల మంది ఉపాధి హామీ కార్మికులు ఉపాధికి దూరం అయ్యే అవకాశం ఉన్నది. దేశంలో నిరుద్యోగం ఏటికేడు పెరుగుతున్న ఆలోచనా విధానం ఏమిటో అర్థం కావడం లేదు. నిజంగా ఈ ప్రభుత్వానికి రోజ్గార్ కల్పించాలి అనుకుంటే ఈ కఠినమైన నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలి. అలాగే ఆధార్ సీడింగ్ డేట్‌ను కూడా పెంచాలి.

–భారత అవినాష్, జనగామ

### అల్లరి మూకలను శిక్షించాలి

**ఊరి పెద్దలు** తప్పు చేసే పిల్లలను దండించే రోజులు రావాలి. అప్పట్లో పెద్ద తప్పులుచేస్తే ఊరినుండి బయటకు పంపించేవారు. ఆ రోజులు మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాంటి రోజులే గొప్ప రోజులు. నేడు తప్పు చేసే పిల్లలను మందలించే పెద్దలు కరవైనారు. అందుకనే పిల్లలు అల్లరి రౌడీలుగా తయారవుతున్నారు. ప్రతిఒక్కరు గమనిస్తున్నారు. అల్లరి పిల్లలు మోటార్ బైక్ దొంగతనాలు చేయడం, పెట్రోలు దొంగతనాలు చేయడం, దారిలో ఆడవారి మెడలో చైన్ లాగి ఇబ్బందికి గురి చేయడం, దారిలో పోతున్న చదువుకునే ఆడపిల్లలను ఎగతాళి చేయడం అత్యధికంగా దారుణంగా ఉంది.

-కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

10-1Pg5:Layout 1 1/1/02 5:51 AM Page 1



# ఫ్రాన్స్ నాలుగోప్రధానిగా గ్యాబ్రియేల్ అట్టల్



**పారిస్, జనవరి 9:** ఫ్రెంచ్‌లీడర్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తొలిసారిగా ఒక గే కేటగిరికి చెందిన నాయకుడు, పిన్నవయసులోని వ్యక్తికి ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేసారు. గాబ్రియేల్ అట్టల్‌ను ప్రధానిగా మాక్రాన్ ఎంపికచేసారు. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న 62 ఏళ్ల ఎలీసాబెత్ బోర్న్ రాజీనామా అనంతరం మాక్రాన్ ఈ చర్యలు చేపట్టారు. యూరోపియన్ పార్లమెంటుఎన్నికలు, ఒలింపిక్ క్రీడలు జరుగుతున్న క్రమంలో మాక్రాన్ ప్రక్షాళన ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈవారంలోనే భారీ ఎత్తున మంత్రివర్గ ప్రక్షాళన కూడా ఉంటుందని తెలుస్తోంది. మాక్రాన్ తన మిగిలి ఉన్న మూడేళ్ల అధ్యక్షపదవిలో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండేందుకే ఆయన ఈ ప్రక్షాలన చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే గాబ్రియేల్ అట్టల్‌ను ప్రధానిగా నియమించారని ఆయనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కూడా ఆదేశాలు జారీచేసినట్లు అధ్యక్ష కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని కార్యాయంలోపాటు ప్రధాని ఆధ్వర్యంలో ఒక భారీ మార్పులు తీసుకురావాలని అట్టల్ భావిస్తున్నట్లు చెపుతున్నారు. వాస్తవానికి అట్టల్ ప్రభుత్వంలో అత్యంత పలుకుబడి, పరపతి ఉన్న నాయకుడిగా పేరుంది. అయితే అంతర్గత వ్యవహారాల మంత్రి గెరాల్ డార్మెనిన్, ఆర్థిక మంత్రి బ్రూనో లీమైరీలు ఈ నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2022లో రెండోసారి ఎన్నికయినప్పటి నుంచి మాక్రాన్‌కు ముళ్లబాటలే ఎదురయ్యాయి. ఫ్రాన్స్‌లో ఆయ్నపై నిరసన లు ఎక్కువయ్యాయి. అంతగా ప్రచారంలేని పింఛన్ సంస్కరణలపై తీవ్రస్థాయిలో దుమారం రేగింది. అలాగే ఇమ్మిగ్రేషన్ చట్టాలపైనా తీవ్ర నిరసన ఎదురయింది. మాక్రాన్ 2027 అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ పగ్గాలుచేపట్టే అవకాశం లేదని, ఆయన ప్రత్యర్థి లీపెన్ అధ్యక్షుడయ్యేందుకు మార్గం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. ఇక కన్సర్వేటివ్ డైలీ పత్రిక లీఫిగారో తన కథనంలో ఎలీసాబెత్ బోర్న్ ప్రస్తుతం అనిశ్చితి స్థితిలో రాజకీయాలను వదిలివెళ్లిపోయారని ప్రస్తావించింది. ఫ్రెంచ్ వనయవస్థలో అధ్యక్షుడు విధివిధానాలునిర్ణయిస్తే ప్రధానమంత్రి రోజువారి ప్రభుత్వ నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తారు. అయితే పాలనాయంత్రాంగం చిక్కుల్లోపడితే మాత్రం మళ్లీ అధ్యక్ష జోక్యం అనివార్యం అవుతుంది. వచ్చే జూన్‌లో యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. మాక్రాన్‌కు పాలనపై పట్టు రుజువుచేసేందుకు ఈ ఎన్నికలు మరింత కీలకం అవుతాయి. ఇపుడు ఫ్రాన్స్‌లో వచ్చిన కొత్తప్రధాని నాలుగో ప్రధాని అవు తారు. 2017 సంవత్సరంనుంచి అధ్యక్షభవనం ఎలిసీనుంచే మాక్రాన్ మొత్తం అధికారాలు తన గుప్పిట్లో ఉంచుకున్నారన్న విమర్శల నేపథ్యంలో తరచూ ప్రధానులు మారుతూ వస్తున్న సంగతి తెలిసిందే.

# వైబ్రెంట్ గుజరాత్ సదస్సుకు 20 దేశాలప్రతినిధులు

## నేడు గాంధీనగర్‌లో ప్రధాని మోడీ ప్రారంభం



**గాంధీనగర్(గుజరాత్),జనవరి 9:** గుజరాత్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇన్వెస్టర్ల సదస్సు వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ ట్రేడ్‌షోకు భారీ ఏర్పాట్లుచేసింది. మొత్తం 20 దేశాలనుంచి ప్రతినిదులు, పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లు వస్తున్నట్లు ప్రకటించింది. ఆస్ట్రేలియా, దక్షిణకొరియా, సింగపూర్, యుఎఇ, యుకె, జర్మనీ, నార్వే, రష్యా, జపాన్ దేశాలనుంచి పారిశ్రామిక బృందాలు వస్తున్నాయి. అంతేకాకుండా సుమారు వందకుపైగా దేశాల ప్రతినిధులు విజిటింగ్ డెలిగేషన్‌గా వస్తున్నారు. మరో 33 మంది భాగస్వాములుగా హాజరవుతున్నారు. ఈ ట్రేడ్‌షోలో సుమారు 1000మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. వివిధ ఉత్పత్తులు, సేవలు విభిన్నరంగాల నుంచి పరిచయం అవుతున్నాయి. వీటిలో ఆగ్రో, ఆహారశుద్ధి, ఆటోమొబైల్స్, ఆటో విడిభాగాలు,సిరామిక్స్, కెమికల్స్, పెట్రో కెమికల్స్, జెమ్స్, జ్యూలరీ, ఫార్మా, ఓడరేవులు, మెరైన ఉత్పత్తులు వంటివి ఉన్నాయి. కీలక పరిశ్రమలు అయిన వస్త్రపరిశ్రమ, రెడీమేడ్ గార్మెంట్స్, విదునయత్ వాహనాలు, గ్రీన్ హైడ్రోజెన్; ఎయిర్‌క్రాఫ్ట్, అనుబంధ రంగాలు, పునరుత్పతినత విదునయత్; సెమికండక్టర్స్, ఇఎస్‌డిఎం, ఫిన్‌టెక్, సైబర్‌సెక్యూరిటీ, కృత్రిమ మేధ వంటి కీలక అంశాలు, విభాగాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే ట్రేడ్‌షోలో ఈ మొబిలిటీ పెవిలియన్‌కూడా ఏర్పాటుచేసారు. ఈ పెవిలియన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, సుస్థిర రవాణా వ్యవస్థ, ఛార్జింగ్ మౌలికవనరులు వంటి వాటిని ఏర్పాటుచేస్తారు. కాగా ప్రధాని నరేంద్రమోడీ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సును గాంధీనగర్‌లోని మహత్మా మందిర్‌లో ప్రారంభిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి ఈ సదస్సులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

కొత్తగా నిర్వహించే సదస్సు పదో సదస్సుగా చెపుతున్నారు. గేట్‌వేటు ది ఫ్యూచర్ సందేశంతో 20 ఏళ్ల వైబ్రంట్ గుజరాత్ విజయాలకు ప్రతీకగా ఈ సదస్సు ఉంటుందని భూపేంద్రపటేల్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



## వక్ఫ్ ఆస్తుల లీజులో మాజీ ఛైర్మన్‌పై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఢిల్లీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఉన్న కాలంలో అవకతవకలు జరిగాయని, మనీలాండరింగ్ జరిగిందంటూ ఈడీ అదికారులు ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్‌పై నమోదు చేసిన కేసులో ఛార్జిషీటు దాఖలుచేసారు. మొత్తం ఐదు సంస్థలను ప్రాసిక్యూషన్ తన ఛార్జిషీటులో పేరొనకన్నది. ఖాన్ జీషన్ హైదర్, దౌద్ నసీర్, జావేద్ ఇమామ్ సిద్ధిఖీ వీరందరిని కేంద్ర ఏజెన్సీ 2023 నవంబరులోనే అరెస్టులు చేసింది. 49 ఏళ్ల ఎమ్మెల్యే ఖాన్ ఢిల్లీలోని ఓఖ్లా నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఈడీ అధికారులు ఖాన్‌ను నిందితునిగా మాత్రం ఛార్జిషీటులో పేర్కొనలేదు. అయితే ఛైర్మన్‌గా ఈ స్థిరాస్తులను తన సహచరులపేరిట కొనుగోలు చేసారని, అలాగే ఢిల్లీ వక్ఫ్‌బోర్డులో అక్రమ నియామకాలనుచేసారని, తద్వారా భారీ సొమ్ములు కూడబెట్టి ఆ సొమ్ముతో తన సన్నిహితులపేర్లతో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈడీ ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా జారీచేసింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డులో ఉద్యోగనియామకాల్లో భారీ సొమ్ములు గుంజారని, వక్ఫ్‌బోర్డు ఆస్తులను అక్రమ పద్ధతుల్లో లీజుకిచ్చి నష్టం కలిగించారని ఆరోపించింది. 2018 నుంచి 2022 వరకూ అమానతుల్లా ఖాన్ ఛైర్మన్‌గా ఉన్నకాలంలోనే ఈ అవకతవకలు అవినీతి చోటుచేసుకున్నదని ఆరోపించింది. సిబిఐ ఎఫ్ఐఆర్, ఢిల్లీపోలీసుల ఫిర్యాదులు అధారంగా మనీలాండరింగ్‌కేసు నమోదుచేసారు. ఈకేసులో ఖాన్ మనీలాండరింగ్‌చేసారని ఆరోపించారు. ఆప్‌జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇదే విషయమై స్పందిస్తూ తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా నిస్తేజ పరిచేందుకే ఎన్డీయే ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

# లాలూ కుటుంబసభ్యులపై ఇడి తొలి చార్జిషీటు

## భూమికి ఉద్యోగం కేసు



**న్యూఢిల్లీ, జనవరి 9:** భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో ఇడి తొలి చార్జిషీటును దాఖలు చేసింది. లాలూ కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లను ఇందులో చేర్చింది. లాలూ సతీమణి, బీహార్ మాజీ సీఎం రబ్రీదేవి, కుమార్తెలు ఎంపీ మీసాభారతి, హేమ యాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్దిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానందర్ చౌదరిలతోపాటు ఏ కోర్టులో ఇడి చార్జిషీటును సమర్పించింది. నిందితులను ప్రాసిక్యూట్ చేయాలని కోర్టును అభ్యర్థించింది. ఈ వ్యవహారంలో ఇంతకు ముందు అటాచ్ చేసిన ఆస్తులను జప్తు చేయాలని కోరింది. జనవరి 16న ఈ కేసు విచారణకు రానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్ కేసులో ఇడీ అధికారులు గత ఏడాది నవంబర్‌లో కత్యాల్‌ను అరెస్టు చేశారు. వాదనలు రికార్డు చేసేందుకు హాజరు కావల్సిందిగా లాలూకు సమన్లు పంపినా.. ఇంకా విచారించలేదు. ఆయన కుమారుడు, బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఒకసారి హాజరయ్యారు. మరోసారి విచారణకు రావాల్సిందిగా ఇటీవల నోటీసులు వచ్చాయి. 2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వే గ్రూప్‌లో గ్రూప్-డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఇడీ.. గతేడాది మార్చిలో ఢిల్లీ బీహార్, ముంబయిలో మొత్తం 25 కోట్ల సోదాలు చేపట్టింది. తేజస్వీ నివాసం తోపాటు లాలూ కుమార్తెలు,బంధువుల తనిఖీలు జరిపింది. రూ. 6కోట్లకు పైగా ఆస్తులను ఆటాచ్ చేసింది.



# మహిళను విడియో తీస్తున్న వ్యక్తికి దేహశుద్ధి

**హుబ్బలి, జనవరి 9:** పొరుగుననే నివసిస్తున్న ఒక మహిళ స్నానం చేస్తున్న దృశ్యానిక దొంగచాటుగా విడియో రికార్డుచేస్తున్న వ్యక్తికి ఇరుగుపొరుగు వాసులు దేహశుద్ధిచేసి వీధిలో స్తంభానికి కట్టివేసారు. కర్ణాటకలోని హుబ్బలి జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. లాడ్ సాహబ్ పేరున్న ఈ వ్యక్తి పొరుగుననే పనులుచేసుకుంటున్నాడు. మహిళ స్నానంచేస్తుండటాన్ని గుర్తించిన వెంటనే దొంగచాటుగా ఒక పక్కనుంచి విడియోరికార్డింగ్ చేయడాన్ని ఆ మహిళ గుర్తించి పెద్దగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వాళ్లు అక్కడకు చేరుకుని ఉదయం ఏడు గంటలప్రాంతంలో గోకుల్‌రోడ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది. స్థానికులు ఈసంఘటనలో ఆయువకుడిని ఈడ్చుకొచ్చి విద్యుత్ స్తంభానికి కట్టేసి చితకబాదారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆయువకుడిని అదుపులోనికి తీసుకుని వైద్యపరీక్షలకు పంపించారు. తదుపరి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మోడీకి మద్దతుగా శరద్‌పవార్.. ప్రధానిని ఏమైనా అంటే ఊరుకోం



**కవరెట్టీ,జనవరి 9:** లక్షద్వీప్ విషయంలో మాల్దీవు- భారత్ మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన అనంతరం భారత్‌పై మాల్దీవ్ మంత్రులు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాలమధ్య వివాదస్పద వాతావరణం తలెత్తిన విషయం తెలిసిందే. తాజాగా మాల్దీవుల వివాదంపై ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవర్ స్పందించారు. ఈ విషయంలో మోడీకి మద్దతుగా నిలిచి శరద్ పవార్. ఇతర దేశాలకు చెందిన వారు ప్రధానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా తాము అంగీకరించబోమని తేల్చి చెప్పారు. మీడీ దేశానికి ప్రధానమంత్రి..వేరే దేశస్థులు మాప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వాటిని మేము అంగీకరించము. మేము ప్రధానమంత్రి పదవి గౌరవిస్తాం. ఆయనకు వ్యతిరేకంగా బయటి వాళ్లు ఏం మాట్లాడినా మేం ఊరుకోం అని పేర్కొన్నారు. కాగా గతవారం ప్రధాని లక్ష్యద్వీలో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఆయన.. కొన్నిగంటలపాటు సముద్ర తీరంలో సేద తీరారు. ఆఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. లక్షద్వీప్‌ను పర్యాటకధామంగా మార్చాలంటూ పేర్కొన్నారు. ఈఫొటో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో పలువురు నెటిజన్లు లక్షద్వీప్‌ను మాల్దీవులతో పోల్చారు. దీనిపై మంత్రులు వ్యంగ్యంగా స్పందించారు. లక్షద్వీప్‌పై అక్కసు గక్కుతూ మోడీని జోకర్‌గా, తోలుబొమ్మగా పేర్కొంటూ ట్వీట్లు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీపై కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు.ఇది ఇరుగుదేశాల మధ్య వివాదాస్పద వాతావరణం ఏర్పడటానికి కారణమైంది. ఈ క్రమంలో ప్రపంచ పర్యాటకులంతా లక్షద్వీప్ వైపు చూస్తున్నారు. చాలా వరకు భారతీయులు మాల్దీవుల పర్యటను రద్దు చేసుకుంటున్నారు. బైకాట్ మాల్దీవులు అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. మరోవైపు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు మాల్దీవ్ ప్రభు త్వం సిద్ధమైంది. భారత్‌పై విమర్శలు చేసిన మం త్రులపై వేటు వేసింది. భారత్‌తో ద్వైపాక్షిక సం బంధాలను బలోపేతం చేసుకునే దిశగా ప్రయ త్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో త్వరలోనే మాల్దీవు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనకు రానున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.

# తమిళనాడు డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్?



**చెన్నై, జనవరి 9:** డీఎంకే నేత, క్రీడాశాఖా మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను తమిళనాడు ఉపముఖ్యమంత్రిగా చేయనున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరిలో స్టాలిన్ విదేశీపర్యటనకు వెళ్లే క్రమంలో ఉదయనిధిని డిప్యూటీ సీఎం హోదాలో ఉంచనున్నారని డీఎంకే వర్గాలు తెలిపాయి. జనవరి 21న సేలంలో జరగనున్న పార్టీ యూత్‌వింగ్ సమావేశం తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేసేది ముఖ్యమంత్రి మాత్రమేనని డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎలంగోవన్ అన్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేయనున్నారనే విషయం తనకు తెలియదని చెప్పారు. అయినప్పటికీ ఉదయనిధి పార్టీలో చాలా చురుకుగా ఉంటారు. డిప్యూటీ సీఎం హోదా ఇవ్వడంలోఎలాంటి తప్పులేదని చెప్పారు. ఈ అంశంపై ఉదయనిధిని ప్రశ్నించగా. ఆయన పుకారుగా పేర్కొన్నారు. ఉదయనిధిని ఉపముఖ్యమంత్రిగా చేస్తున్నారనే వార్తలపై అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం విమర్శించింది. ఉదయనిధికి ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా ఉపముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. 2026లో ఉదయనిధిని ముఖ్యమంత్రిని చేయాలనుకుంటారు. డీఎంకేలో పరివార్ వాదానికే ప్రాధాన్య ం ఉందని, ప్రజాస్వామ్యం లేదని ఏఐఏడీఎంకే నేతలు విమర్శించారు.

# చంద్రుడిపైకి అమెరికా ల్యాండర్ ప్రయోగం విఫలం!



**వాషింగ్టన్, జనవరి 9:** అమెరికా నుంచి దాదాపు 50 యేళ్ల తర్వాత చందమామపైకి ఒక ల్యాండర్ పంపాలని చేసిన ప్రయోగం దాదాపు విఫలమైంది. పెరిగ్రిన్ వ్యోమనౌకగా చంద్రుడిపై దింపాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు దాన్ని అభివృద్ధి చేసిన ప్రైవేట్ కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ప్రకటించింది. ఈ మిషన్ లక్ష్యాలను ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడించింది. ఇంధన లీక్ కారణంగా వ్యోమనౌక కీలక ప్రొపెల్లెంట్‌ను కోల్పోయిందని ఆ సంస్థ తెలిపింది. సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి పెరిగ్రిన్‌ను నింగిలోకి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ల్యాండర్‌కు సంబంధించిన సౌరఫలకం, సూర్యుడికి అభిముఖంగా లేదని ఇంజినీర్లు గుర్తించారు. ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు వెల్లడించారు. దీనివల్ల పెరిగ్రిన్ బ్యాటరీల ఛార్జింగ్ కోసం కావాల్సి న విద్యుదుత్పత్తి జరగడం లేదని చెప్పారు. బ్యాటరీల సమస్యను ఎట్టకేలకు శాస్త్రవేత్తలు పరిష్కరించారు. కానీ ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్ల తలెత్తిన అసలు సమస్యను మాత్రం సరి చేయలేకపోయామని వెల్లడించారు. పెరిగ్రిన్ దిశను సమయానుకూలంగా మార్చే 'యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్'లోని థ్రస్టర్లు ఇంధన లీక్ కారణంగా నిర్దేశిత క్రమంలో పనిచేయడం లేదని ఆస్ట్రోబోటిక్ ప్రకటించింది. అవి గరిష్ఠంగా మరో 40 గంటలు మాత్రమే పనిచేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తర్వాత సూర్యుడికి అభిముఖంగా వ్యోమనౌక దిశను మార్చడం కుదరదని, ఫలితంగా విద్యుదుత్పత్తి నిలిచిపోతుందని వివరించింది. ఆలోపే పెరిగ్రిన్‌ను చంద్రుడికి వీలైనంత దగ్గరగా తీసుకెళ్లడమే తమ ప్రస్తుత లక్ష్యమని వెల్లడించింది. అంటే చంద్రుడిపైకి చేరుకోవాలన్న లక్ష్యం దాదాపు విఫలమైనట్లు! పెరిగ్రిన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యోమనౌక ఎత్తు ఆరు అడుగులు. ఇందులో జాబిల్లిపై నీటి తీరుతెన్నులను శోధించే పెరిగ్రిన్ అయాన్ మాస్ స్పెక్ట్రోమీటర్' సహా పలు సైన్స్ పరికరాలు ఉన్నాయి. ఇంకా అనేక వస్తువులను భూమి నుంచి మోసుకెళ్లింది. వాటిలో ఎవరెస్టు పర్వతం నుంచి సేకరించిన రాతి తునక, చిన్న రోవర్లు, మెక్సికోకు చెందిన చక్రాల రోబోలు, వికీపీడియా ప్రతి, ఒక బిట్‌కాయిన్, కొన్ని ఫోటోలు, డ్రాయింగ్స్, ఆడియో రికార్డింగ్‌లు ఉన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ, జార్జ్ వాషింగ్టన్, ఐజన్‌హోవర్, 'స్టార్ ట్రెక్' టివి ధారావాహిక సృష్టికర్త జీన్ రాడన్‌బెర్రీ, ప్రముఖ సైన్స్ కాల్పనిక సాహిత్య రచయిత ఆర్థర్ సి క్లార్క్‌కు సంబంధించిన అవశేషాలు, డిఎన్ఎనూ ఈ వ్యోగనౌక వెంట తీసుకెళ్లింది.



# అయోధ్యకు చేరుకున్న 44 అడుగుల ధ్వజస్తంభం

**న్యూఢిల్లీ, జనవరి 9:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలయం ముందుప్రతిష్టించనున్న ధ్వజస్తంభాన్ని భారీ రవాణా సదుపాయంతో అయోధ్యకు తీసుకుని వచ్చారు. గుజరాత్‌లోని శ్రీ అంబికా ఇంజనీరింగ్‌వర్క్స్ ఈ ధ్వజస్తంభం తయారుచేసింది. అక్కడినుంచి అయోధ్యకు చేరింది. మొత్తం 5500 కిలోల బరువున్న ఈ ధ్వజస్తంభం 44 అడుగుల పొడవున ఉంది. అయోధ్య రామమందిరం ముందు ఈ ద్వజస్తంభాన్ని ప్రతిష్టచేయనున్నారు. హిందూ శాస్త్రాల ప్రకారం ధరిత్రికి స్వర్గానికి అనుసంధానంగా ఈ ధ్వజస్తంభం నిలుస్తుందని చెపుతారు. గుజరాత్‌లో ఈ ధ్వజస్తంభ వాహనానికి ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ జెండా ఊపి ప్రారంభించారు. సీనియర్‌బిజెపినాయకుడు నితిన్‌పటేల్, జగద్గురు రామ్‌భట్టాచార్య మహరాజ్, మహామండ్లేశ్వర్‌మా విశ్వేశ్వరి భారతీజీ, మహామండ్లేశ్వర్ రిషి భర్తీబాపు ఇతరులు ఈ వాహనం వెంట వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ధ్వజస్తంభంపై కాషాయ జెండాను ఎగురవేస్తారని చెపుతున్నారు. ప్రాణప్రతిష్టరోజుననే ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కూడా జరుగుతుంది. ధ్వజస్తంభం లేదా ధ్వజదండ్ అని పేర్కొంటున్న ఈ స్తంభం మొత్తం ఇత్తడిపూతతో తయారుచేసారు. స్తంభానికిపైనున్న ధ్వజదండ్‌ను మందిరం టాప్‌లో ఏర్పాటుచేస్తారు. మా సంస్థ అంబికా ఇంజనీరింగ్ ఏర్పాటయిన 81 ఏళ్లలో ఇంతటి భారీప్రాజెక్టుచేయలేదని, అది మాకు లభించిన అదృష్టంగా భావిస్తున్నట్లు సంస్థ ఎండి భరత్ మేవాడా అన్నారు.

## అమెరికాలో కలకలం..శ్వేతసౌధం గేటును ఢీకొన్న వాహనం

**వాషింగ్టన్, జనవరి 9:** అమెరికా అధ్యక్ష భవనమైన శ్వేతసౌధం వెలుపలి గేటును ఓ వ్యక్తి వాహనంతో ఢీకొట్టాడు. ఈ ఘటన సోమవారం చోటు చేసుకొంది. స్థానిక మీడియా కథనం ప్రకారం, సాయంత్రం 6 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు యునైటెడ్ సీక్రెట్ సర్వీస్ ప్రతినిధి ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్‌హౌస్‌లో లేరు. ఈ ఘటన జరిగినప్పుడు 15 స్ట్రీట్‌తో పాటు పెన్సిల్వేనియా అవెన్యూ వద్ద రద్దీ ఎక్కువగా ఉంది. అయితే ఇది ట్రాఫిక్ సమస్య కారణంగా జరిగిందా, ఉద్దేశపూర్వకంగా చేసిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2017లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఓ వ్యక్తి కంచె దాటి అధ్యక్ష భవనంలోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో ట్రంప్ లోపలే ఉన్నారు. బరాక్ ఒబామా హయాంలో ఆర్మీ సీనియర్ అధికారి ఒకరు జేబులో కత్తి పెట్టుకుని వైట్ హౌస్‌లోకి వచ్చేందుకు యత్నించడం కలకలం సృష్టించింది.

# జపాన్‌లో మళ్లీ భూకంపం



**టోక్యో, జనవరి 9:** జపాన్ కేంద్ర ప్రాంతంలో మరోసారి భూకంపం సంభవించింది. ఇటీవలే ఒకేసారి 50 భూకంపాలు సంభవించి ప్రజలను అతలాకుతలం చేసిన జపాన్ మరోసారి భూకంపాన్ని చవిచూసింది. రిక్టర్ స్కేలుపై 6.0గా నమోదయిందని సీస్మాలజీ అధికారులు తెలిపారు. జపాన్ తీరంలో మంగలవారం ఈ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు. కొత్తసంవత్సరంరోజున సెంట్రల్ జపాన్‌లో ఎక్కడయితే విధ్వంసం జరిగిందో మళ్లీ ఆదే ప్రాంతంలో భూకంపంసంభవించింది. దీనితో వెంటనే కిషిడా ప్రభుత్వం మాత్రం ప్రజలను అప్రమత్తం చేసింది. ఇటీవలి భూకంపాల్లో 200 మందికిపైగా చనిపోయినట్లు తెలిసిందే. ఇప్పటికీ ఆనాటి ఛాయలు కనిపిస్తూనే ఉన్నాయి. ఇంకా అదికారులు సైతం పునరావాసచర్యలు చేపడుతున్నారు. వజీమా కోస్తా నగరంలోనే 81 మంది వరకూ ఈ భూకంపం బారినపడి చనిపోయినట్లు తెలిసింది. ఈ తాజా భూకంపంపై మరిన్ని వివరాలు సేకరించేందుకు సీస్మాలజీ అధికారులు ఆప్రాంతానికి చేరారు.

## లక్షద్వీప్‌లో రెండో ఎయిర్‌పోర్టుకు కేంద్రం ప్రణాళిక

### మినికోయ్‌దీవుల్లోనే బహూళార్థ ఎయిర్‌పోర్టు నిర్మాణం

**కవరట్టి,జనవరి 9:** లక్షద్వీప్‌లో ప్రధానిమోడీ ఇటీవల నిర్వహించిన పర్యటనతో ఆ దీవుల పేరు ఇపుడు పర్యాటక రంగంలో మారుమోగుతోంది. భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు ఆసకినతచూపిస్తున్నారు. ఈ దీవులకోసం నెట్టింట శోధన పెరిగిపోయింది. కేంద్రప్రభుత్వం కూడా లక్షద్వీప్‌లో మౌలిక వనరులను మరింత మెరుగుపరుస్తోంది. ఈ క్రమంలోనే అక్కడ కొత్తగా మరో ఎయిర్‌పోర్టు నిరినమంచేందుకు ప్రణాళికలు అమలుచేస్తోంది. మిలిటరీ, వాణిజ్య అవసరాల కోసం మినికోయ్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సన్నాహాలుప్రారంభించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫైటర్‌జెట్‌లు,సైనిక రవాణా ఎయిర్ క్రాఫ్టులతోపాటు వాణిజ్య విమానాల నిర్వహణ సామర్థ్యం ఉండేలా ద్వంద్వ ప్రయోజనాలతో కొత్తగా ఎయిర్‌పోర్టు నిర్మించేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. మినికోయ్ దీవుల్లో ఈ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు లక్షద్వీప్‌ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మినికోయ్‌దీవుల్లో రక్షణరంగ అవసరాలకోసం ఎయిర్‌ఫీల్డ్‌ను నిర్మించాలని గతంలోనే ప్రతిపాదనలు వచ్చాయి.

## బ్రెజిల్‌లో ఘోర రోడ్డుప్రమాదం

# టూరిస్టు బస్సు, ట్రక్కు ఢీ, 25 మంది దుర్మరణం



**బ్రసిలియా, జనవరి 9:** బ్రెజిల్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళ్తున్న టూరిస్టు బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 25 మంది దుర్మరణం పాలయ్యారు. బ్రెజిల్‌లోని ఈశాన్య రాష్ట్రమైన బహియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీరప్రాంత పర్యటన నుంచి పర్యాటకులను తీసుకువస్తున్న మినీ టూరిస్టు బస్సు అదుపుతప్పి ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. లోతట్టు బాహియాలోని నోవా ఫాతిమా - గవియావో నగరాల మధ్య ఫెడరల్ రహదానిపై రాత్రిపూట ఈ ప్రమాదం జరిగిందన్నారు. క్షతగా త్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలిం చినట్లు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని బహియా సివిల్ పోలీసులు చెప్పారు.

10-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:52 AM Page 1



# గిరిజనులకు నూరుశాతం సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## - రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్



**- ప్రత్తిపాడు మండలం గిరిజన గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 9, (ప్రభాతవార్త):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు గిరిజన గ్రామాల ప్రజలకు నూరుశాతం అందేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా తొలిరోజు మంగళవారం ప్రత్తిపాడు మండలంలంలోని మెట్టచింత, గిరిజాపురం గిరిజన గ్రామాలను సందర్శించారు. ప్రతీ గిరిజన కుటుంబం దగ్గరకు ఆయన స్వయంగా వెళ్లి వాళ్ల సాధక బాధకాలను అడిగి తెల్సుకున్నారు. వారు గుర్తించిన ప్రధాన సమస్యలైనా కుల ధ్రువీకరణ, సదరం పత్రాల జారీలో అలసత్వం, గిరిజనులకు పక్కా ఇళ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, కరెంటు వంటి సమస్యలు, ఆశా వర్కర్ యొక్క సమస్య, చెక్‌డ్యాం లోపం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం, నిరుద్యోగం వంటి సమస్యలను గిరిజనులు కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ గిరిజన గ్రామాల సమస్యలపై రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, విద్యా, ఆరోగ్యం, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ, ఉపాధి హామీ ఇతర మండల స్థాయి అధికారులతో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలు ప్రకారం గిరిజనులకు అందాల్సిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను నూరుశాతం అందేలా అధికారులు కృషిచేయాలన్నారు. అపరిష్కృతమైన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు చేయాలని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన

ఈ సందర్భంగా తెలిపారు. వడిత్యా శంకర్ నాయక్ ఎస్టీ కమిషన్ సభ్యులు మంగళవారం రాత్రి గిరిజాపురంలోనే బస చేసి, రెండోరోజు మిగిలిన గ్రామల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఎస్టీ కమిషన్ సభ్యులు వెంట జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఏ.విజయశాంతి, ప్రత్తిపాడు డిప్యూటీ తహసీల్దార్ కె.పుణ్యవతి, ఎంపిడీఓ కుమార్ బాబు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గిరిజన ప్రజా సంఘ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# అజ్మీర్ ఉర్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లు



**గుంతకల్లు రైల్వే, జనవరి 9 ప్రభాతవార్త** భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన, రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో వెలసిన హజరత్ ఖాజా గరీబస్ నవాజ్ (ర.అ) వారి 812వ ఉరుసు మహోత్సవాలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి అజ్మీర్‌కు వెళ్లే నెంబర్ 07125 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న సోమవారం బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో అజ్మీర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20న శనివారం అజ్మీర్ నుంచి బయల్దేరుతుంది. ఈ రైళ్లు మార్గం మధ్య లో సికింద్రాబాద్, మల్కాజిగిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, హింగోళీ, వాశ్యం, అకోలా, ఖండ్వా, ఇటార్సి, భోపాల్, బినా, గుణా, మక్సీ ఉజ్జయినీ, రత్లాం, మండాసోర్, నిమచ్, చిత్తోర్ఘర్, భిల్వారా, విజయనగర్, నసిరాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

**కాచిగూడ-మదార్ జంక్షన్-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి మ దార్ జంక్షన్ వెళ్లే నెంబర్ 07129 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15న, సోమవారం కాచిగూడ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో మదార్ జంక్షన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07130 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20న, శనివారం మదార్ జంక్షన్ నుంచి కాచిగూడకు బయల్దేరుతుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో మల్కాజిగిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ఉమ్రీ, ముద్ఖేడ్ నాందేడ్, పూర్ణా, బాస్మత్, హింగోళీ, వాశిం, అకోలా, ఖండ్వా ఇటార్సి, భోపాల్, బినా, గుణా, మక్సీ, ఉజ్జయినీ, రత్లాం, మండాసోర్, నిమచ్, చిత్తోర్ఘర్, భిల్వారా, విజయనగర్, నసిరాబాద్, అజ్మీర్ స్టేషన్లలో నిలుస్తాయి.

**బండారు-మదార్ జంక్షన్-బండారు ప్రత్యేక రైళ్లు :** మచిలీపట్నం నుంచి మ దార్ జంక్షన్ వెళ్లే నెంబర్ 07131ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15న సోమవారం మచిలీపట్నం నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో మదార్ జంక్షన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07132 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21న ఆదివారం మదార్ జంక్షన్ నుంచి బయల్దేరుతుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పెదన, గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్, మహబూబ్‌నగర్, వరంగల్లు, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్షా, నాగ్‌పూర్, ఇటార్సి, భోపాల్, బినా, గుణా, మక్సీ, ఉజ్జయినీ, మండాసోర్, నిమచ్, చిత్తార్ఘర్, బిల్వారా, నసిరాబాద్, అర్జీర్ స్టేషన్లలో నిలుస్తాయి.

**తిరుపతి-అజ్మీర్-తిరుపతి ప్రత్యేక రైళ్లు:** తిరుపతి నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్07227 ప్రత్యేకె క్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న, మ ంగళవారం తిరుపతి నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో అజ్మీర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07228 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 21న, ఆదివారం అజ్మీర్ నుంచి తిరుపతికి బయల్దేరుతుంది. ఈ రైళ్ల మార్గ మ ధ్యంలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, నిడుబోలు, తెనాలి, న్యూగుంటూరు, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్లు, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్షా, నాగ్‌పూర్, ఇటార్సి భోపాల్, యస్.హర్దరాంనగర్, ఉజ్జయినీ, రత్లాం, మండాసోర్, చిత్తార్ఘర్, బిల్వారా, విజయగనర్, నసిరాబాద్, స్టేషన్లలో నిలుస్తాయి. వీటితోపాటు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని నాందేడ్-అజ్మీర్-నాందేడ్‌ల మధ్య కూడా ఉర్సు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి అసమ్మతి సెగ

## మంత్రి పెద్దిరెడ్డికి నేతల వినతి

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి:** పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిపై ఆ పార్టీ అసమ్మతి నేతలు గళం విప్పారు. మంగళవారం కదిరిలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ఇంటిలో సమావేశమై పుట్టపర్తినియోజకవర్గంలో వైసిపి పార్టీ మనుగడ బహుదుర్బరంగా ఉందని, నూతన వ్యక్తికి అవకాశం కల్పించే దిశగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. వైసిపిలోని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని వ్యతిరేకిస్తూ 2014లో పుట్టపర్తి నియోజకవర్గం నుండి వైసిపి తరపున అభ్యర్థిగా పోటీ చేసి అపజయం పాలైన సిఇసి మెంబర్ కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి కుమారుడు ఇంద్రజిత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ నాగేంద్రకుమార్ రెడ్డిలు మోహన్ రెడ్డి ఇంటిలో కలసి నియోజకవర్గంలో తలెత్తుతున్న పలు అంశాలపై చర్చించారు. రాబోయే ఎన్నికలలో ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి అధిష్టానం అవకాశం కల్పిస్తే పార్టీ అపజయం పాలు కాక తప్పదని నిర్ణయిస్తూ పార్టీ నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేయాలంటే కొత్తవ్యక్తికి అవకాశం కల్పించే విధంగా వాస్తవ పరిస్థితులను అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళేందుకు అసమ్మతినేతలు వ్యూహం రచించారు. మంగళవారం రోజు వారు హిందూపురం పర్యటనలో ఉన్న మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డిని కలుసుకొని నియోజకవర్గంలో వైసిపిలో తలెత్తిన పరిణామాలను ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిపై పార్ట శ్రేణులు, ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. అధిష్టానం శ్రీధర్ రెడ్డికే అవకాశం కల్పిస్తే అపజయం పాలు కాక తప్పదని సమాలోచనలు చేసి అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని అసమ్మతి నేతలు మంత్రిని కోరగా, ఇంతవరకు పుట్టపర్తినియోజకవర్గ అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోలేదని మంత్రి వారికి చెప్పినట్లు నేతలు తెలియజేశారు. గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలో వైసిపిలో రగులుతున్న అసమ్మతి ఒక్కసారిగా పెల్లుబికింది. 2009లో పుట్టపర్తి నియోజకవర్గం నుండి వైఎస్.రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కడపల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఈ నియోజకవర్గంలో ఆయనకు కొంత మేర ఒక ప్రత్యేక వర్గం ఉన్నది. 2014లో వైఎస్ఆర్‌సిపి తరపున పోటీ చేసిన సోమశేఖర్ రెడ్డిసైతం గత కొంత కాలంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ తన వర్గాన్ని సమీకరించుకుంటూ తనకే టికెట్ వస్తుందని విశ్వాసతో పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. శ్రీధర్ రెడ్డికే ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే మూకుమ్మడిగారాజీనామాలు చేసేందుకు సైతం వెనుకాడమని అసమ్మతి నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో అసమ్మతి నేతల ప్రకంపనలతో పార్టీ శ్రేణుల్లోసైతం గందరగోళ పరిస్థితి నెలకొంటున్నది. రాబోయే ఎన్నికలలో అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించకపోతే పార్టీ మనుగడ దయనీయంగా ఉంటుందని ఆ పార్టీలోని కొందరు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీధర్‌కికాకుండా ఎవరికి టికెట్ కేటాయించినా వారి విజయానికి తామంతా ఏకతాటిపై వచ్చి కృషి చేస్తామని వారు తెలియజేస్తున్నారు. అధిష్టానం కొత్త వ్యక్తులకు అవకాశం కల్పించక, శ్రీధర్ రెడ్డికే తిరిగి టికెట్ కేటాయిస్తే, కాంగ్రెస్ పార్టీ నాయకత్వాని తీసుకుంటున్న షర్మిల నాయకత్వంలో ఆ పార్టీలోకి చేరేందుకు అసమ్మతి నేతలు కొందరు సమాలోచనలు చేస్తున్నట్లు తెలియవస్తున్నది. రెండు రోజుల క్రితమే ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సైతం కదిరి వెళ్ళి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డిని కలసి మీ పూర్తి సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. రోజురోజుకు వైసిపిలో రగులుతున్న అసమ్మతి నేతలతో ఏమి చేయాలో దిక్కుతోచక ఇటు స్థానిక ఎమ్మెల్యే మరియు అధిష్టానం అసహనానికి గురౌతున్నట్లు తెలియవస్తున్నది. ఏది ఏమైనా ఎన్నికలలో అధిష్టానం వైసిపిని చక్కదిద్ది ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నది వేచిచూడాలి.



అంగన్‌వాడి శిబిరంలో మద్దతుగా కూర్చున్న బాలయ్య

# మున్సిపల్ కార్మికులు, అంగన్‌వాడీలకు బాలయ్య సంఘీభావం

**హిందూపురం, జనవరి 9 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె బాట పట్టిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, అంగన్‌వాడీ ఉద్యోగులకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంఘీభావం తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చిన బాలయ్య మూడవ రోజు మంగళవారం పట్టణంలో వారి దీక్ష శిబిరాలను సందర్శించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ పాలనలో కీలకమైన రెండు విభాగాల కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకుండా పోవడం దారుణమైన విషయమని మండిపడ్డారు. కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పనిచేసిన వారిపై ప్రభుత్వ తీరుకు నిరసనగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్, తది తరులు బాలకృష్ణకు వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం ఇందిరాగాంధీ సర్కిల్ సమీపంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీల ఆందోళన శిబిరానికి ఎమ్మెల్యే చేరుకుని వారితో పాటు కూర్చుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడివర్కర్లకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. డిమాండ్లను వెంటనే వైసిపి ప్రభుత్వం పరిష్కరించాలని, ప్రజా వ్యతిరేక పాలనకు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీచైర్మన్ అనిల్, అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్ కుమార్, కొల్లకుంట అంజనప్ప, వున్నారు.

# విహారయాత్రలో విషాదం

## - ఇద్దరు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 9, (ప్రభాతవార్త):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ పోలవరం సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన నలుగురిలో ఇద్దరు ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందారు. మృతులు మహమ్మద్ జబ్బిర్ (18), సుభార్జిని (17), వీరు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారని సెలవులు చివరిరోజు కావడంతో స్నేహితులతో కలిసి వచ్చినట్లు తోటి స్నేహితులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టంకి రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సిఐ వాస వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన

## ఎస్సై వెంకటరమణ, రైటర్ ప్రసాద్

**రావులపాలెం , జనవరి 9, (ప్రభాతవార్త):** కోనసీమ ముఖద్వారం రావులపాలెం పోలీస్ స్టేషన్‌పై మంగళవారం రాత్రి ఏసీబీ అధికారులు దాడి చేశారు. ఒక కేసులో బాధితుల వద్ద నుంచి రూ.25వేలు లంచం తీసుకుంటూ ఎస్సై ఎం.వెంకటరమణ, రైటర్ ప్రసాద్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక ఇంటర్ నెట్ సంస్థకు సంబంధించిన కేబుల్ వైరు తగిలి గత నెలలో ఒక వ్యక్తి మృతిచెందారు. ఈ కేసు మాఫీ చేసేందుకు సదరు సంస్థ ఉద్యోగిని ఎస్సై, కానిస్టేబుల్ లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సదరు ఉద్యోగి ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. దీంతో మంగళవారం సాయంత్రం ఒక పథకం ప్రకారం రసాయనాలు పూసిన నగదు ఇచ్చి ఉద్యోగిని పోలీసుల వద్దకు పంపించారు. నగదు తీసు కుంటుండగా దాడిచేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# దుర్గమ్మ సేవలో ఇజ్రాయెల్ అంబాసిడర్‌లు

**ఇంద్రకీలాద్రి, జనవరి 9, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ను మంగళవారం ఇజ్రాయిల్ దేశ అంబాసిడర్లు నార్ గిలోన్, హదాస్ బకెస్ట్‌లు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న శ్రీ ఓంకారేశ్వర పీఠాధిపతి:**
దుర్గమ్మను మంగళవారం తెలంగాణ లోని శ్రీఓంకారేశ్వర పీఠాధిపతి డా ప్రతాప దక్షిణామూర్తి దీక్షితులు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం స్వామీజి అనుగ్రహభాషణం చేశారు.

**14న సంక్రాంతి ఉత్సవాలు:** ఈనెల 14నుండి దుర్గమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వరసా ఇమవార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. 14న భోగి పండుగ పురస్కరించుకుని శ్రీ లక్ష్మి గణపతి స్వామివారం మందిరము వద్ద భోగి మంటలు, హరిదాసులచే సంకీర్తన, బసవన్నల విన్యాసములతో పాటు కొత్త రాజగోపురం వద్ద బొమ్మల కొలువు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమాలను వీక్షించి దుర్గమ్మ ఆశీస్సులు అందుకోవాలన్నారు.



ఇజ్రాయిల్ దేశ అంబాసిడర్‌లు నార్ గిలోన్ మరియు హదాస్ బకెస్ట్ లకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# రఘువీరారెడ్డితో ఎమ్మెల్యే కాపు భేటీ

## చర్చనీయాంశంగా మారిన వీరి కలయిక

**అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రప్రభుత్వ విప్, వైసీపీ రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి తన సతీమణి కాపు భారతతో కలిసి కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నేత, సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రఘువీరారెడ్డి స్వగ్రామం మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామానికి వెళ్లి కలిసినట్లు, ఏకాంతంగా కొద్ది సేపు తాజా రాజకీయాలు చర్చించినట్లు తెలియవచ్చింది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున కళ్యాణదుర్గం నుంచి కాపు పోటీ చేయాలని భావిస్తున్న నేపథ్యంలో వీరిద్దరి క లయిక చర్చనీయాంశంగా మారింది. రాయదుర్గం నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆశించినా వైసీపీ అధిష్టానం టికెట్టు నిరాకరించడం తెలిసిందే. దీంతో కళ్యానదుగ్రం లేదా రాయదుర్గం నుంచి ఎలాగైనా పోటీ చేయాలని పట్టుదలతో కాపు రామచంద్రారెడ్డి మంగళవారం సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని ఆయన స్వగృహంలో కలిసినట్లు క ఆపు మద్దతుదారులు చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో న ఇలబడాలని నిర్ణయించుకొని తన భార్య కాపు భారతితో కలిసి

రఘువీరా స్వగ్రామం నీలకంఠాపురానికి వెళ్లి ఆయనతో బేటీ అయ్యారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం టికెట్‌ల విషయంపై ఆయన రఘువీరాతో చర్చించినట్లు తెలుస్తోంది.

# సుబ్రమణ్య స్వామికి విశేష అలంకరణ

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి. అయితే భక్తుల తాకిడిని బట్టి ఆలయాధికారులు భక్తులు ఏ ఆలయం వద్ద అధికంగా ఉంటున్నారో అక్కడ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద విశేష పూజలతో పాటు అలంకారాలు నిర్వహించారు. హారతి ఇవ్వటానికి ప్రత్యేక అర్చకుని ఏర్పాటు చేసారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.

ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన ' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వ హించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.

చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురలిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ స్వామి ఆలయానికి శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆల యంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి.

# జగన్ పాలనతో ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు

## - రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 9, (ప్రభాతవార్త):** ఒకరి వల్ల ఒక రాష్ట్రం ఒక తరం కోట్లాది మంది ప్రజలు నష్టపోయిన సందర్భం దేశంలో ఎక్కడా లేదని ఆంధ్ర రాష్ట్రంలోనే ఉందని జగన్ ప్రజా వేదిక కూల్చివేతతో అధికారం చేపట్టి నేడు రాష్ట్రాన్ని అన్ని విధాలా కూల్చి వేశాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా జగన్మోహనరెడ్డి నాశనం చేశాడని, ఆంధ్రప్రదేశ్ పచ్చని పంటలకు నిలయం అని అలాంటి రాష్ట్రంలో రైతన్నలు పంటలు పండించలేక పండించిన పంటను అమ్ముకోలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, కౌలు రైతులు అయితే పంట నష్టపోయిన చిత్తు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్ర రాష్ట్రంలో రోజుకి ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, జగన్మోహనరెడ్డి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు వెళ్లి పోతున్నారని తెలుగుదేశం పార్టీ హయాంలో అనేక పరిశ్రమలు రాష్ట్రంలోకి తీసుకుని వస్తే జగన్ గంజాయిని తీసుకొచ్చారని గోరంట్ల ఎదే ద్దవా చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న గుండా రాజకీయాలకు రాష్ట్రంలో పరిశ్రమలు రావడం లేదని ప్రతి సంవత్సరం జనవరి 1కి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానన్న జగన్ తను అధికారం చేపట్టాక ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారని గోరంట్ల ప్రశ్నించారు. నేడు జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టాక అధిక ధరల పేరుతో ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని, నిత్యవసర వస్తువులు, కరెంటు బిల్లులు ఇతర వస్తువులపై అధిక ధరలు పేరుతో ప్రజలను అష్టకష్టాలు పెడుతున్నారని, రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపదను, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియా ముఖ్యమం త్రి కనుసన్నల్లో జరుగుతుందని, వైసిపి ప్రభుత్వ నాయకులకు రంగులపై పేర్లపై ఉండే పిచ్చి రాష్ట్రాభివృద్ధిపై ఉంటే బాగుండేదని జగన్ తన ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని దానివల్ల వారిని మార్పులు చేస్తున్నామని జగన్ చెప్పడం హాస్యాస్పదమని రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యమంత్రినే మార్చాలి అనుకుంటున్నారని అది జగన్‌కు తెలియడం లేదని గోరంట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి ప్రత్తిపాటి రామారావు చౌదరి, జిల్లా కార్యదర్శి పిన్నింటి ఏకబాబు, తలారి మూర్తి, పిన్నింటి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాపై కన్నేసిన ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## మొన్న కుప్పం-నేడు హిందూపురంలో పర్యటనలు - టిడిపి కోటలో పాగాకు ప్రయత్నం

**అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక మంత్రి అయిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తన ప్రతిపాదనలు అందజేయడంతోపాటు వారి ఎంపిక, గెలుపుకోసం కూడా సన్నాహాలు చేయడం విశేషం. బావా బామ్మర్దులైన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, సినీ నటుడు బాలకృష్ణలను టార్గెట్ చేస్తూ ఎన్నికల్లో వారు ఓ టమికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనదైన శైలిలో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. నాలుగైదు నెలల కిందట టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైసీపీ బలోపేతం కోసం, చంద్రబాబుకు చెక్ పెట్టేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ప్రస్తుం అదే విధంగా సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలో ఆరు రోజులు పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిష్ట వేసి వైసీపీ క్యాడర్‌ను ఉత్సాహపరచడం చర్చనీయాంశంగా మారింది. గత రెండు రోజులుగా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రామాల్లో పాటిస్తూ సభల్లో పాల్గొంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చినాక అమలు చేయలేదని, మళ్లీ ఇప్పుడు హామీలు ఇస్తున్నారని ప్రజలు నమ్మవద్దని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివరిస్తున్నారు. హిందూపురం శాసనసభస్థానానికి వైసీపీ తరుపున కురుబ సామాజిక వర్గానికి చెందిన దీపిక, హిందూపురం లో క్ సభ స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి శాంతాను ఇప్పటికే వైసీపీ అధిష్టాన వర్గం ఎంపిక చేసింది. ఆ ఇద్దరు అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ వారిని గెలిపించండి అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జోరుగా సభలు సమావేశాలు నిర్వహించడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం అభ్యర్థులే ముఖ్యంగా నందమూరి కుటుంబానికి అండగా ఉంటున్న హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం వైసీపీ కన్ను వేయడం గమనించ దగ్గ విషయం.

**హిందూపురంలో రెండో రోజు కొనసాగిన మంత్రి పర్యటన :** హిందూపురంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన కొనసాగింది. సోమవారం రోజు హిందూపురం రూరల్ మండలంలో 7 పంచాయితీల్లో పర్యటించారు. మరో ఏడు పంచాయితీల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. నేడు (బుధవారం) పూలకుంట, కగ్గల్లు, మణేసముద్రం, మలుగూరు, ఎం.బీరేపల్లి, చలివెందుల, బాలంపల్లిలో పర్యటనలు ఉంటాయన్నారు. వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర ముగించి నేటితో ఐదేళ్లు పూర్తి చేసిన సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కేక్ కట్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న, నేడు హిందూపురంలో ఏడు పంచాయితీల్లో పర్యటనలు, ప్రజల ఉత్సాహం చూస్తుంటే క చ్చితంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అర్థమవుతోందన్నారు. పాదయాత్ర ముగించి నేటికి ఐదేళ్లు పూర్తి పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన సమస్యలను మేనిఫెస్టోలో పొందుపరిచారు. వీటిని 99.5 శాతం అమలు చేసిన ఘనతను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దక్కించుకున్నారన్నారు. కరోనాతో రెండేళ్లు ప్రపంచమంతా నష్టపోయినా కూడా ఎక్కడా కూడా పథకాలు ఆపలేదన్నారు. ఇదే సమయంలో బాలకృష్ణ, చంద్రబాబు, లోకేస్‌లు దాక్కున్నారన్నారు. సీఎం జగన్ ఎక్కడా కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హతకు మాత్రమే పథకాలు అందించారన్నారు. పాలన అంతా ప్రజల ఇంటి ముందు ఉన్న సచివాలయంలో ఉందన్నారు. టిడిపి లాగ జన్మభూమి కమిటీలను వేసి ప్రజల్ని దోచుకునే పరిస్థితి లేదన్నారు. జన్మభూమి కిమటీలకు నచ్చిన వారికే గతంలో పథకాలు లభించేవన్నారు. మహిళలకి 31.5 లక్షలు ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. పెన్షన్‌లు పెంచి 3వేలు చేస్తే.. టీడీపీ వారు పెన్షన్ ఇవ్వరు అని విష ప్రచారంచేస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ తరహాలో చంద్రబాబు హామీలు అమలు చేశారా..? 600 హామీలు, 100 పేజీల మేనిఫెస్టోతో 2014 ఎ న్నికలు గెలిచి, చంద్రబాబు ఆహామీలను ఏమి చేశారో ప్రజలకు తెలియదా అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలపై అధ్యయనం కోసం దేశ విదేశాల నుంచి వచ్చారన్నారు. వైఎస్ జగన్, చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని ప్రజలు ఓటు వేయాలన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



## ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు



విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి జనవరి 9వ తేదీతో ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం సాయంత్రం విశాఖ లాసన్స్ బే కాలనీ, తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు



8లో

## సచివాలయ, వలంటీర్ల సేవలు భేష్

### మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు



8లో

## విజయ్ వైపే అధిష్ఠానం మొగ్గు...!

### - అనకాపల్లి లోక్ సభ బరిలో యువనేత - ఆరోసారి జెండా ఎగరవేయడానికి టీడీపీ తహతహ



విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త

యువతకు ప్రాధాన్యమిచ్చే క్రమంలో ఈసారి అనకాపల్లి లోక్‌సభ నుంచి పార్టీ సోషల్ మీడియా (ఐటిడిపి) ఇన్‌చార్జి చింతకాయల విజయ్‌ను తెలుగుదేశం పోటీకి దించనుంది. జిల్లాలో ప్రధానమైన వెలమ సామాజిక వర్గానికి పెద్ద పీట వేసేలా పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన కుమారుడికి అనకాపల్లి టికెట్ ఇవ్వాలని మొదటి నుంచి అధిష్టానాన్ని కోరుతూ ఉన్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కుసన్నిహితుడిగా మసలుతున్న విజయ్ అనకాపల్లి జిల్లాలో పార్టీ వ్యవహారాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అనకాపల్లి లోక్‌సభ నుంచి 1996లో విజయ్ తండ్రి అయ్యన్న పాత్రుడు ఎన్నికయ్యారు. 1983లో ఎమ్మెల్యేగా ఎన్నికైన అయ్యన్న టీడీపీ హయాంలో సాంకేతిక విద్యాశాఖ రోడ్లు, భవనాలు, అటవీ శాఖ మంత్రిగా సేవలందించారు. అనకాపల్లి లోక్ సభ పరిధిలో వెలమ, కాపు, గవర, సామాజిక వర్గాల ప్రాభవం ఎక్కువ. లోక్‌సభ సభ్యులుగా ఈ సామాజిక వర్గాల వారే ఎన్నికవుతూ వస్తున్నారు. సంఖ్యా ప్రాధాన్యం దృష్టిలో ఉంచుకుని ప్రధాన రాజకీయ పార్టీలు ఈ లోక్ సభ పరిధిలోని మాడుగుల, నర్సీపట్నం, పెందుర్తి టిక్కెట్లను వెలమ సామాజిక మిగతా 10లో

## పెద్దల సభకు వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే గొల్ల ?





విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి

పార్లమెంట్‌లో పెద్దల సభకు విశాఖ ఉమ్మడి జిల్లాకు చెందిన వారికే పెద్ద పీట వేస్తూ వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుందని సమాచారం. టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ , ఉత్తరాంధ్ర జిల్లా పార్టీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డితో పాటు పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావులకు కేటాయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి అధిష్టానం అవకాశం ఇవ్వలేదు. ఈయన స్థానంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులకు కేటాయిం చిన విషయం అందరికీ తెలిసిందే. మార్చిలో జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు అవకాశం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న వి.విజయసాయి రెడ్డి గతంలో ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్తగానే పనిచేసినప్పుడు, ఆ పదవి వరించింది. అదేవిధంగా ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్తగా ఉన్న వైవీ సుబ్బారెడ్డికి రాజ్యసభకు ఎంపికచేయడంపై పార్టీ వర్గాల్లో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్ యాత్రను జయప్రదం చేయండి

### - కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



8లో

## పార్టీలో కష్టపడిన వారికే పదవులివ్వండి



### - ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

కష్టపడేటటువంటి వారిని పట్టించుకోకుండా కనీసం జెండా పట్టుకోని వారికి వైసీపీ అందలమెక్కిస్తుందని జనసేన పార్టీ నాయకులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ జి.వెంకటేశ్వరరావు (జీవీ)కి రేరా చైర్మన్‌గా ప్రకటిచండంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జీవీ పార్టీలో ఎప్పుడైనా కష్టపడ్డారా...కనీసం జెండాకు ఎన్ని రంగులు ఉన్నాయో కూడా తెలుసా అని ప్రశ్నించారు. ధనుంజయ రెడ్డి కనీసం మంత్రులకు కూడా అపాయింట్‌మెంట్ ఎవరని అటువంటి వ్యక్తి తనకు మిత్రులందరికి జీవి చెప్పుకుంటున్నట్లు తెలిపారు. జీవీ హైగ్రీవను టేకవర్ చేశారని ఒక బిల్డర్‌గా ఉన్నారని అదేవిధంగా నగరంలో మరొక బిల్డర్ ఎంవివి అని తెలిపారు. విశాఖ ప్రజలకు వీరిద్దరు బిల్డర్లు కలిపి రెండు ఆణిముత్యాలని ఎద్దేమో చేశారు. జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో రెండు రత్నాలు వీళ్లిద్దరని ఆ రెండు రత్నాలు ఏం చెబితే అదే జరుగుతుందని ఆయన తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వీసి ప్రసాద్ రెడ్డి తాను ప్రభుత్వ ఉద్యోగి అని మరచిపోయి కూడా వైసీపీ పార్టీ కోసం ఆలోచించేవారన్నారు. అటువంటి వ్యక్తి కాశీ విశ్వనాథని ఎంవివి దగ్గర నియమించుకోమంటే వీరు గంటా బినామీలని ఎద్దేవా చేసి మాట్లాడారని ఆయన తెలిపారు. మరి ఈ రోజు - మిగతా 10లో

## విశాఖలో 'జైల్‌భరో' ఉధృతం

### - వేలాదిగా పాల్గొన్న అంగన్వాడీలు, కార్మిక సంఘాలు - ఎక్కడికక్కడ బలవంతపు అరెస్టులు



8లో

## ఆ నలుగురు 'ఏం చెబితే దానికే ఊ కొట్టిన' పాలకవర్గ సభ్యులు

### - లేకుంటే తర్వాత పర్యవసానాలు తప్పవని హెచ్చరిక



8లో

## ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ స్టేక్ హోల్డర్స్ వర్క్‌షాప్





8లో

## పేదింట్లో పెద్ద కొడుకు జగనన్న : అవంతి





8లో

## శ్రీ ప్రకాష్‌లో ముగిసిన 47వ వార్షికోత్సవ వేడుకలు

### - అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



8లో

## మాట తప్పడు మన జగనన్న : బూడి

### - దేవరాపల్లిలో ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం



8లో

## అర్హులైన ఓట్ల తొలగింపునకు బాబు కుట్ర

### - వైసిపి రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి

చంద్రబాబు బోగస్ ఫిర్యాదులతో అర్హులైన ఓట్ల తొలగింపునకు కుట్ర పన్నారని రాజ్యసభ సభ్యులు వి.విజ యసాయి రెడ్డి ఆరోపించారు. లక్షల ఓట్లను తొలగించా లంటూ కోనేరు సురేష్ ద్వారా బల్క్ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులను ఆయన కలిశారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ టిడిపి ఉద్దేశ పూర్వకంగానే వైఎస్ఆర్‌సీపీ ఓట్లను టార్గెట్ చేసిందన్నారు. మరో వైపు దొంగ ఓట్ల చేర్పుకు టీడీపీ పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే 4.36 లక్షల డూప్లికేట్ ఓట్లను గుర్తించామన్నారు. తెలుగు దేశం పార్టీకి చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన బల్క్ ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని ఎన్నికల అధికార యంత్రాంగం మొత్తం పని చేసు_ందా ? ఆయన ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలపై రోజుకో అబద్ధంతో అటు ఓటర్లనూ ఇటు ఎన్నికల సంఘాన్ని టీడీపీ తప్పుదోవ పట్టిస్తుందన్నారు. వైఎస్ఆర్‌సీపీ మద్ధతుదార్లు, సానుభూతిపర్ల ఓట్లను టార్గెట్‌చేసిన కోనేరు సురేష్ లాంటి దుర్మార్గులు టిడిపిలో ఇంకా అనేకమంది ఉన్నారన్నారు. బల్క్ ఫిర్యాదులు ఒకే వ్యక్తి ఇచ్చినట్టయితే, అలాంటి వాటిని స్వీకరించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను - మిగతా 8లో



## అర్హులైన ఓట్ల తొలగింపునకు బాబు కుట్ర

7వ పేజీ తరువాయి..

కోరామన్నారు. తమపార్టీ తరపున గత ఏడాది డిసెంబర్ 14న కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ ఓటర్ ప్రొఫైలింగ్‌కు పాల్పడుతుందనే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎన్నికల కమిషన్ డ్యాష్‌బోర్డులో ఉన్న డేటాను ఆధారంగా చేసుకుని మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ లో ఓటరు పేరు, ఊరు, ఇతర చిరునామా, జెండర్, వయస్సు, కులంతోపాటు అతను సపోర్టు చేసే రాజకీయ పార్టీ , మొబైల్ నెంబరు వంటి వివరాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల వారీగా ఓటర్లను వేరుచేయడమనేది చట్టవిరుద్ధచర్యగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. తెలుగుదేశం పార్టీ సేకరించిన ఓటర్ డేటా మొత్తాన్ని అమెరికాలోని న్యూయార్క్‌లోని ఒక సర్వర్ పాయింట్ వద్ద స్టోర్ చేస్తున్నారనా న్నరు. గతంలో టీడీపీ సేవా మిత్ర యాప్ ద్వారా ఈ విధంగా సేకరించడం, అప్పట్లో ఆయాప్‌పై ఎని న్నికల సంఘం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నుంచి చట్టవిరుద్ధంగా సమాచారాన్ని సేకరించడం ఆ పార్టీ మాల్‌ప్రాక్టీస్‌లో ఒక భాగంగా చేసుకుందని ఆయన ఆరోపించారు. 2024 నుంచి రాబోయే అయిదేళ్లలో టీడీపీ పథకాల ద్వారా ఓటరు ఎంత మేలు పొందుతారనే లెక్కలేసి బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ అనే ప్రమాణ పత్రంతో కూడిన కార్డుల్ని పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ విధంగా రెండు లక్షల 40 వేల మందికి ఈ కార్డులందజేతను అన్ని ఆధారాలలతో సహా పట్టుకుని సీఈసీకి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. వన్‌సిటిజన్..వన్ ఓటు అనేది వైఎస్ఆర్‌సీపీ సిద్ధాంతమన్నారు.గుర్తింపు లేని రాజకీయ పార్టీ జనసేన అని ఆయన ఎద్దేవా చేశారు. 175 స్థానాల్లో పోటీ చేయని పార్టీకి కామన్‌సింబల్ గాజుగ్లాసు కేటాయింపు చట్టవిరుద్ధమేన్నారు. టీడీపీ తమ అలెయెన్స్‌పార్టీగా జనసేనను చెప్పుకుంటుందని, మరి ఇనా న్నళ్లు బీజేపీ అలెయెన్స్‌గా జనసేన పార్టీ ఎలా చెప్పుకుందని ఆయన ప్రశ్నించారు. జనసేన ఏ పార్టీతో అలెయెన్స్ పార్టీగా పనిచేస్తుందో స్పష్టంచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు వేర్వేరు పార్టీలతో అలెయెన్స్ పెట్టుకుని , గుర్తింపు లేని పార్టీ జనసేనను ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ఎలా అనుమతించారనేది మా వాదన ఆయన వివరించారు. గుర్తింపులేని పార్టీకి అపాయింటె మ్మెంట్ అనుమతిపై సీఇసీ వద్ద అభ్యంతరం తెలిపామన్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తింపులేని జనసేనపార్టీకి సీఈసీని కలిసే అవకాశం ఎలా ఇస్తారని , ఈవిషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. చంద్రబాబు, లోకేష్‌లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తండ్రీకొడుకులు సీఎంపై అసభ్య పదజాలం వాడటం తీవ్ర అభ్యంతకరమన్నారు.నారా లోకేష్ ఎక్కడ తన పార్టీ సమావేశంలో మాట్లాడినా, ఒక ఎర్రబుక్కు చూపిస్తూ తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే అధికారుల్ని ఈ ఎర్రబుక్కులో ఎక్కించి , అధికారంలోకి రాగానే వారిని జైళ్లకు పంపుతామని బెదిరిస్తున్నార న్నారు. నిజానికి అధికార్లు ఏ రాజకీయ పార్టీకి పనిచేయరని, అధికార్లు ఎప్పుడూ బ్యాలెన్సింగ్‌గానే పనిచేస్తారన్నారు. అంధ్రా , తెలంగాణా రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలు ఒకే రోజు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ఓట్లను ఆంధ్రా ఓటర్ల జాబితాలోకి తీసుకోచ్చే మాల్‌ప్రాక్టీస్ జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే దాదాపు నాలుగులక్షల 36వేల 268 ఓట్లు తెలంగాణా ఓటర్ల జాబితాలోనూ ఆంధ్రాలోనూ డూప్లికేటింగ్ ఓట్లుగా కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణాలో ఆంధ్రా సెటిలర్స్‌ను రేపటి ఆంధ్రా ఎన్నికల్లో పాల్గొనేందుకు టీడీపీ వ్యూహం పన్నిందని ఆయన ఆరోపించారు. టీడీపీ అనుకూల సామాజికవర్గ ఓటర్లను తెలంగాణా జాబితాలో తొలగించకుండానే ఆంధ్రాలో ఓటు హక్కు కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన తెలిపారు.

## విశాఖలో 'జైల్‌భరో' ఉధృతం

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా ఎస్మీచట్టాన్ని ప్రయోగించడంపా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అంగన్‌వాడీలు, మన్సిపల్, సమగ్రశిక్షా అభియాన ఉద్యోగులకు మద్దతుగా మంగళవారం అన్ని కార్మికసంఘాలుజైల్‌భరోకు పిలుపునిచ్చాయి.సమ్మెలు సాగుతున్నా స్పందించని ప్రభుత్వ తీరుకునిరసనగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాల్లోను ఈ కార్యక్రమాలు జరుగుతాయని నాయకులు ప్రకటించారు. ఆయా జిల్లాల్లోకార్మిక, ప్రజాసంఘాలలు, రైతు, వయవసాయ కార్మిక, రైతు,కౌలు రైతు సంఘాలు నిరసనను ఉధృతంగా నిర్వహించాయి. ఎక్కడికక్కడ పోలీసులు ఆందోళనకారులపై జులుం రపదర్శించారు. బలవంతపు అరెస్టులు చేశారు. ఇది రాష్ట్ర కార్మికోద్యమ చరిత్రలో, ప్రజాతంత్ర ఉద్యమ చరిత్రలో నిరంకుశ చర్య అని ట్రేడ్‌యూనియన్,రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. విశాకలోని జరిగిన ఈ ఆందోళనలో నేతలతో సమా 300 మందిని పోలీసులు అరెస్టు చేసారు.

## సచివాలయ, వలంటీర్ల సేవలు భేష్ : అవంతి

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

భీమిలీ నియోజకవర్గం మధురవాడ జోన్-2లో మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా తమ సేవలు ద్వారా అందించినందుకు గాను మాజీ మంత్రి , భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారికి ఆత్మీయ కానుకలు అందించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గాయని వంగపండు ఉష గీతాలాపన అందరిని ఆకర్షించింది. అనంతరం జగన్మోహన్ రెడ్డి నాడు ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్ర ముగిసి 5 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా అవంతి, జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక కేకును కట్ చేసి వైసీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో ఏ పథకం ప్రవేశ పెట్టిన అది మధ్యలో ఉన్న దళారులు ద్వారా ప్రజలకు అందకపోవడంతో వారు ఆ పథకాలను పొందలేకపోయారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు జగనన్నకు పాదయాత్రలో తెలియజేయడంతో ఆయన గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ఎలాంటి లంచాలకు తావు లేకుండా గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను సమానంగా లబ్ధిదారులకు అందించడమే కాక తుఫానులు వంటి ఎలాంటి విపత్తులు సంభవించిన వెంటనే సంబంధిత ప్రాంతాలకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం ఇలా తమ తమ పరిధిలో గల ప్రతీ సేవలను పరిపూర్ణం చేయడంలో సఫలీకృతులు అయ్యారని, అంత మాత్రమే కాక కరోనా సమయంలో ఒకరిని ఒకరు ముఖా ముఖిగా చూసుకోలేని ముట్టుకోలేని భయంకర పరిస్థితుల్లో జగనన్న ప్రభుత్వంలో వారధులుయిన ఈ సచివాలయ వాలంటీర్లతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా ప్రాణాలకు తెగించి సేవలు అందించడం చేశారని అలాంటి వారిని గౌరవ ప్రదమైన విధంగా వారికి తగు గుర్తింపు ఇవ్వవలసిన బాధ్యత ఉందని జగనన్న మీపై ఎంతో నమ్మకం ఉంచారు. ఆయన ఉంచిన నమ్మకాన్ని మీరు కూడా అంతే విధంగా బాధ్యతలు నిర్వర్తించారని మేమైనా మీరైనా ప్రజలకు సేవలు అందించాలన్నదే మొదటి ప్రాముఖ్యత కావున వారికి మరిన్ని సేవలు అందించాలని మాట్లాడారు. అనంతరం అవంతి 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక చేతుల మీదుగా ప్రభుత్వ పాలన యంత్రాంగంలో గల వారధులైన వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి పండుగ కానుకలు అందివ్వడం జరిగింది. అనంతరం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును విచ్చేసిన వారి అందరికీ వడ్డించడం జరిగింది. 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ సందీప్ బాబు, ప్రముఖ గాయని వంగపండు ఉష, జీవీఎంసీ మధురవాడ జోన్-2 వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ స్టేక్ హోల్డర్స్ వర్క్‌షాప్

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

100కి పైగా ఉత్తరాంధ్రకు సంబంధించిన పరిశ్రమలతో హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్‌లో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, ఎండీ, సీఈఓ డా.వి. వినోద్‌కుమార్ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను అమలు చేయడానికి 100 కు పైగా పరిశ్రమల ప్రతినిధులతో వర్క్‌షాప్ ప్రిన్సిపల్ సెక్రటరీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్. సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వినోద్‌కుమార్ ఛైర్మన్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రిన్సిపాల్ సెక్రటరీ, మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరుల తయారు చేయడానికి ఇప్పటికే స్కిల్ కన్సల్టింగ్ స్కాటీమ్‌ని తీసుకుని వచ్చింది ఇప్పుడు కూడా ఇండస్ట్రీ కస్టమైజ్ స్కిల్ల ట్రైనింగ్స్ అండ్ ప్లేస్‌మెంట్ అనే ప్రోగ్రాం ద్వారా పరిశ్రమ అవసరం ఉండి ఏ విద్యార్థికైతే శిక్షణ అవసరమైనది పరిశ్రమలకు ఈ కోర్సులలో డిమాండ్ ఉందో ఆ కోర్సులలో పరిశ్రమలలో 30-45 రోజుల్లో శిక్షణ ఇచ్చి అది పరిశ్రమలో ఉపాధి కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలలోనే కాకుండా ఐటీ, సర్వీస్ సెక్టార్‌లో కూడా శిక్షణలు ఉద్యోగం చేస్తుందని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ సంచాలకులు గాది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ యువతకి అవసరమైన నైపుణ్యాలను కల్పించడంలో ముందు వరుసలో ఉన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే స్కిల్ కాలేజింగ్ సిస్టమ్ ద్వారా 192 స్కిల్ హబ్‌లను, 26 స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 50,000 లకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అలాగే, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాలో 2 జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఇప్పటికే 30 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో స్కిల్ యూనివర్సిటీని కూడా తీసుకుని వస్తామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ డా.వి.వినోద్‌కుమార్ సంస్థ చేపడుతున్న శిక్షణలను పరిశ్రమ ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ యువతకి ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఎటువంటి శిక్షణ అయినా అవసరం కోసం సిద్ధంగా ఉందని చెప్పారు. అలాగే రానున్న రోజుల్లో ఇండస్ట్రీ కస్టమైజ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రాం ని కూడా మొదలు పెట్టడానికి అవసరమైన మార్గదర్శకాలనిప్పుడు జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో శిక్షణ గుర్తు అవగాహన ఒప్పందం జరిగింది. ప్రిన్సిపాల్ సెక్రటరీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వినోద్‌కుమార్ ఛైర్మన్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం కె.ఎస్.విశ్వనాథన్, ఈడి దినేష్‌కుమార్, ఐటిఏపి సంస్థ అధినేత శ్రీలక్ష్మి, రిటైల్ సెక్టార్ సీఓఓ జేమ్స్ ఆర్ఫెల్ ఏపీఎస్ఎస్‌డిసి, జిఎం గోపీనాథ్, ఏపీఎస్ఎస్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ నలుగురు 'ఏం చెబితే దానికే ఊ కొట్టిన' పాలకవర్గ సభ్యులు

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

జివిఎంసిలో మాయలు అన్నీ ఇన్నీ కావు. 'ఆ నలుగురు' ఏం చెబితే అదే జరుగుతోంది అంటూ ఇప్పటికే పాలకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా సోమవారం జరిగిన ఉదంతం ఒకటి బయటపడింది.2024-2025 సంవత్సర బడ్జెట్ సమావేశం సందర్భంగా మంగళవారం జివిఎంసిలో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహానకు ఏర్పాట్లుచేసారు. ఏడాది బడ్జెట్‌లో ప్రారంభ నిల్వతో కలిసి రూ.5614 కోట్ల అంచనాలు రూపిందించారు. అయితే కనీసం కార్పొరేటర్లతో మావేశం నిర్వహించలేదని, ప్రతిపాదనల్ని అజెండాలో చేర్చలేదని ఇప్పటికే ప్రతిపక్ష కార్పొరేటర్లు మండిపడుతున్నారు. అంతేకాకుండా బడ్జెట్ లెక్కలన్నీ కాకిలెక్కలేనని, ఆ గారడీ అందరికీ తెలుసునని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ముందే ఊహించిన అధికార పార్టీపెద్దలు షాడో మీటింగ్‌లో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం నుంచి మంగళవారం ఉదయం వరకు వివిధ ప్రత్యేకసమావేశాలు నిర్వహించి బడ్జెట్ మీటింగ్‌లో ఎవరూ ఏమి మాట్లాడొద్దని, ఏం చెబితే అది ఊ కొట్టాలని, చప్పట్లు కొట్టాలని అధికార పార్టీ కార్పొరేటర్లకు చెప్పుకొచ్చారు. లేకపోతే తర్వాత జరిగే పరిణామాలు చూడాల్సి వస్తుందని బెదిరించారు. వాస్తవానికి ఇప్పటికే కౌన్సిల్‌లో దాదాపు 50 శాతం మంది అధికార పార్టీ కార్పొరేటర్లు కనీసం తమ అభిప్రాయానికి వ్యక్తం చేయలేకపోతున్నారు. కోరంలో కూడా సగానికి మంది లేరని తెలుస్తుంది.

## రాహుల్ యాత్రను జయప్రదం చేయండి

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

ఈనెల 14 నుంచి కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్‌జోడో న్యాయయాత్రను కాంగ్రెస్ శ్రేణులన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాహుల్‌గాంధీ ఈనెల 14న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ప్రారంభమై,66 రోజులపాటుకొనసాగిచివరగా ముంబాయిలో ముగుస్తుందన్నారు. ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల్లో 110 జిల్లాల్లో గల 100 పార్లమెంట్ నియోజకవర్గా గుండా కొనసాతాదన్నారు.ఈ సందర్భంగా జోడో న్యాయయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిసిసిప్రెసిడెంట్లు, అన్ని రాష్ట్రాల సిఎల్పి లీడర్లతో జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో శ్రీకాకుళం డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ముగిసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం విశాఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర పార్లమెంటు, సీటీ నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్‌లో ముగిసిన 47వ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు 47 వ వార్షికోత్సవ వేడుకలు జోష్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవస్థాపకులు, చైర్మన్ బిఎస్‌సిపిఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) మాజీ చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య ముఖ్యఅతిథిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డా.కూరపాటి కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రత్యేక కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ, సెకోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, కొడాలి కేశవరావు, మేనేజింగ్ డైరెక్టర్ అడ్వాన్స్డ్ మైనింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, నాదెళ్ల వెంకట సుబ్బారావు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ ఇండస్ట్రీస్ వైవి ఎస్ చలపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిధులందరూ విద్యార్థులు ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలను తిలకించారు. అతిథులు శాంతి కపోతాలను ఎగురవేసి, జాతీయ జెండా, శ్రీప్రకాష్ జెండాలకు వందన సమర్పణ గావించడంతో పాటు జోష్ టార్చ్‌ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించగా, సుమారు 300 మంది ఎన్‌సిసి విద్యార్థులచే నిర్వహించిన గౌరవ వందనాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రత్యేక కార్యదర్శి కె.లక్ష్మీ నారాయణ స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి బొల్లినేని కృష్ణయ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనేది ప్రతీ విద్యార్థి పెట్టుకోవాలని, నిత్యం వ్యాయామం తప్పనిసరి చేసుకోవాలని, తల్లిదండ్రి, గురువు, దైవం వీరిని ఉన్నతమైన దృష్టితోచూడాలని, ధనం ఎప్పటికైనా సంపాదించగలమని చదువు, ఆరోగ్యం సరిగా ఉన్నప్పుడు, ఎప్పటికైనా ఉన్నత స్థితికి చేరుకుంటామని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు నేటి విద్యార్థులకు ఇచ్చే నిజమైన సంపద చదువు, ఆరోగ్యం మాత్రమే అని తెలిపారు. డా.కూరపాటి కృష్ణయ్య మాట్లాడుతూ గురువులను విద్యార్థులు ఎప్పటికీ మర్చిపోకూడదని ఎందుకంటే గురువులే ఎటువంటి స్వార్థం లేకుండా జ్ఞానాన్ని పంచుతారని, క్రమశిక్షణ జీవితంలో చాలా అవసరం అని, ఈ రోజు ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులు క్రమశిక్షణ ఉట్టిపడేలా ప్రదర్శన ఇచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రత్యేక కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జీవితంలో ఉత్తమమైన మార్గాన్ని ఎన్నుకునే జ్ఞానం చదువు ద్వారానే వస్తుందని మాతృభాష పట్ల పట్టు సాధిస్తే మిగతా భాషల మీద పట్టు సాధించగలుగుతామని, అభ్యసన సరైన రీతిలో ఉండాలంటే దానికి తగిన వనరులు, క్లాస్ రూంలో ప్రత్యేక వాతావరణం ఉన్నప్పుడే సరైన విద్య వారు పొందగలుగుతారని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో, పరీక్షల నందు గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతి అందజేశారు. హాజరైన అతిథులకు విద్యా సంస్థల అధినేత సిహెచ్‌వి కె.నరసింహారావు, శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డా.కంటిపూడి నరేంద్రబాబు, విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన యోగా, పిరమిడ్స్, జుంటా డాన్స్ ఎంతో ఆకట్టుకున్నాయి. ఆడపిల్లలు ఏ విధంగా రక్షణ పొందాలో వారి ఆత్మస్థైర్యం ఏ విధంగా పెంచుకోవాలో అనే అంశంపై విద్యార్థినులు ప్రదర్శించిన సిలంబం (కర్రసాము) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మల్లఖంట ఆంశంలో విద్యార్థులు చేసిన సాహసోపేత ప్రదర్శన ఆహుతుల మన్ననలు పొందడంతో పాటుగా నేటి బాల బాలికలు విశాల పోటీ ప్రపంచంలో తమ ప్రతిభ ద్వారా ప్రపంచం మొత్తానికి తమని తాము ప్రతిధ్వనించేలా చేసుకునే మార్గాలు ఉండగా చిన్న స్క్రీన్‌కు ఎందుకు పరిమితం అవుతూన్నరు అనే అంశంతో విద్యార్థులు ప్రదర్శించిన రైతుల నృత్యం, కాశ్మీరీ నృత్యం, హనుమాన్ ప్రదర్శన, కృష్ణ, గోపికల నృత్యాలు, దేశభక్తి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించాయి. సుమారు 1500 మంది విద్యార్థులు ప్రదర్శన ఇవ్వగా, కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందంతో పాటుగా తుని, పాయకరావుపేటకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.







### జగన్ మళ్లీ ఏ మొఖం పెట్టుకొని

## ఓట్లు అడుగుతాడు : ఎమ్మెల్యే గణబాబు

గాజువాక ,జనవరి 9,ప్రభాతవార్త



అమలు కాని హామీలిచ్చి,ఒక్క చాన్స్ కావాలంటూ గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతాడని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యమంత్రి విధానాలపై ధ్వజమెత్తారు. సోమవారం పశ్చిమనియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం వైష్ణవి ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సంక్షేమం గాలికి వదిలేసాడని, కొత్త పరిశ్రమల నిర్మాణం లేవని, ఉన్న పాత పరిశ్రమలు రాష్ట్రం విడిచి పోతున్నాయని దీనివల్ల యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని విమర్శించారు. మంచినీటి ప్రోజెక్టుల నిర్మాణం అటకెక్కాయని, రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి తయారు చేసారని మండిపడ్డారు. మైన్స్, శాండ్, మద్యం మాఫియా ఎక్కువైపోయిందని అన్నారు. ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి నమ్మడం లేదని, ముఖ్యమంత్రిని ప్రజలు నమ్మడం లేదని ఘాటుగా విమర్శించారు. రానున్న ఎన్నికలలో తెదేపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని, అప్పుడే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తేదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, గతంలో హైదరాబాద్ నగరాన్ని విజన్ 2020 అంటూ దేశంలోనే ధీటైన నగరంగా అభివృద్ధి చెందడానికి చంద్రబాబు నాయుడు ముందుచూపేనని అన్నారు. రాష్ట్రంలో కూడా అమరావతిని అదే తరహాలో తీర్చి దిద్దుతారని అన్నారు. మంచి నీటి ప్రోజెక్టులు పోలవరాన్ని పూర్తి చేసి, సాగును ఉరుకలు పెట్టిస్తారని అన్నారు. ప్రజలు తెదేపా, జనసేనాకు మద్దతుగా నిలవాలని రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## పేదింట్లో పెద్ద కొడుకు జగనన్న : అవంతి

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం మధురవాడ జోన్-2, 6వ వార్డు సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక ఆధ్వర్యంలో 6వ వార్డు 40వ సచివాలయంలో మొదటిరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించారు. 6వ వార్డులో మొదటిరోజు పర్యటనరకు విచ్చేసిన అవంతికి ప్రియాంకకి అశేష ప్రజానీకం ఆధ్వర్యంలో అడుగడుగునా సాదర స్వాగతం పలికారు. పర్యటనలో అవంతి ప్రియాంక నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.దాదా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం కి పూల మాలలు వేసి సుమాంజలి ఘటించి నినాదాలు పలికారు. అనంతరం అవంతి చొరవతో భగవాన్ దాస్ కాలనీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను అవంతి ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. పర్యటనలో భాగంగా అవంతి శ్రీనివాసరావు ప్రియాంకలు 650 ఇళ్లు గడప గడపకు వెళ్లి ఈ నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజలకు వివరించారు.వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజలను అభిప్రాయాలు తెలుపమని అడుగగా వైసీపీ ప్రభుత్వం పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అవంతి లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమం అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని గత ప్రభుత్వంలో పేదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా చూసి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దుతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రియాంక మాట్లాడుతూ అడగనిదే అమ్మఅయినా అన్నం పెట్టదు అలాంటిది అడగకుండానే ఇచ్చిన హామీలకు గానూ మ్యానిఫెస్టోను ఓ బైబిల్, ఓ భగవద్గీత, ఓ ఖురాన్ అంత పవిత్రంగా భావించి గత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోకుండా వారి స్వలాభం కోసం పనిచేశారని జగనన్న అయితే పేదవారికి పెత్తందారులకు మధ్య వారధిగా నాయకుడై నిలబడి ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలని వినూత్న నూతన సంస్కరణలు తీసుకువచ్చి సుభిక్షమైన సంతోషకరమైన పాలనకు శ్రీకారం చుట్టి మీ కళ్లల్లో ఆనందం వెల్లి విరిసేలా చేశారని అలాంటి నాయకుడు మళ్లీ మీకు వస్తేనే ఇప్పటి పథకాలు అన్ని మీకు ఎలాంటి లంచం లేకుండా అందుతాయని కనుక అది మీరు గుర్తు పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో భీమిలీలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతిని గెలిపించారని అవంతి గెలిస్తే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని పిలుపునిస్తూ మాట్లాడరు. భగవాన్ దాస్ కాలనీ, పల్లీ నగర్‌లో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అవంతి అడగగా ఆయన దృష్టిలో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని సీసీ రోడ్డు డ్రైనేజీ మరమ్మ పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదని వాటిని మరల పున: పరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 6వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త





భీమిలీ నియోజకవర్గం భీమిలీ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర ్యంలో భీమిలీ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు మండల అధికారులతో నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఈ నాలుగున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి తోడ్పాటుతో చేసిన అభివృద్ధి పనులపై మిగిలిన పనులపై అధికారులను అడిగి తెలసుకున్నారు. అనంతరం ప్రతీ పంచాయితీ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అవంతి సర్పంచ్ ఎంపీటీసీలను అడగగా వారు మీ దయవలన చాలా సమస్యలు పరిష్కారం అయినా చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని చెప్పుకోగానే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో భాగంగా అవంతి మాట్లాడుతూ ఎలక్షన్ నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్న నేపధ్యంలో మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రప్రథమంగా మండలంలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యార్థం జగనన్న ఇళ్ల నిర్మాణాలు సీసీ రోడ్డు నిర్మాణం కాలువలు నిర్మాణాలు ప్రత్యేక దృష్టి అధికారులు సారించాలని, ప్రజలకు అందించడంలో ఎలాంటి అలసత్వం చూపినా సహించేది లేదని, ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు రెండు కళ్ల లాంటివారని వారు బాగుంటేనే మనం బాగుంటామని కనుక ప్రతీ ఒక్కరూ బాధ్యతతో మెలగాలని మాట్లాడారు. సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు మండల పరిషత్ అధికారులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మాట తప్పడు మన జగనన్న : బూడి

దేవరాపల్లి, జనవరి 9,ప్రభాతవార్త

దేవరాపల్లి సచివాలయం పరిధిలో ప్రత్యక్ష పరోక్ష సంక్షేమ పథకాల ద్వారా 29,35,47,516 నగదు అందజేత.కొత్తవలస- దేవరాపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చిన్న నందిపల్లి వరకు రెండు కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన తారు రోడ్డును ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కె.స్వామి నాయుడు ఇంటి మీదుగా ఎస్.రామూర్తి ఇంటి వరకు 19.94 లక్షల రూపాలయతో సీసీ రోడ్డును 23.94 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం-2ను, రూ.20లక్షల తో దేవరాపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లను బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ఏనాడు తప్పలేదని, చెపి ్పనది చెప్పినట్లుగా చేయడమే కాకుండా చెప్పినటువంటి హామీలను కూడా అమలు పరచడం జరిగిందిన, అవ్వ తాతల వికలాంగుల వితంతువుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా నేడు పెన్షన్ పంపిణీ లో మరో రూ.250 పెంచుతూ రూ.3వేలను అందజేయడం జరుగుతుందని మండలం కేంద్రం సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు లబ్ధిదారులకు వివరించారు. 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్‌ఇంటి వద్దనేన పెన్షన్ అందజేస్తున్నారని, గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఏనాడు కూడా వివక్షత అన్న పదంకు చోటు ఇవ్వకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా తాను చెప్పిన మాటను మరువలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి పాటుపడుతున్నారని, వారికి రాబోవు రోజుల్లో మనందరం అండదండలు ఉండాలన్నారు. గతంలో దేవరాపల్లి ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని, తన హయాంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుని విజ్ఞప్తి చేశారు. ఏకధాటిగా సుమారు 6గం.లు విరామం ఏలకుండా 1100 గృహాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుని నవరత్నాలు ప్రజలకు అందుతున్నాయా లేదా మీ యొక్క సమ్యలు ఏమిటి ఇక్కడ మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజీ రోడ్డు ప్రజల యొక్క ఆరోగ్యం తెలుసుకుంటూ, సమస్యలు తెలుసుకుంటూ ప్రతి గడపకు తిరుగుతూ అడగడం జరిగింది. ఉన్న ప్రతి ఇంటికి లక్షల వరకు లబ్ధి చేకూర్చడం జరిగిందని వెల్లడించారు.

**నూతన రేషన్ కార్డులు అందజేత....**

నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధి దారులకు మంత్రి అందజేశారు. అనంతరం పెంచిన రూ.3 వేల పింఛను పలువురికి అందజేశారు.

కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులతో త్రాగునీటి ఇబ్బందులు అంటూ రోడ్డుపై మహిళలు బైఠాయింపు

### రాకపోకలకు అంతరాయం



రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. తంటికొండ పంచాయతీ వట్టిగడ్డగ్రామంలో రోడ్డుకు ఇరుప్రక్కల పైపులైను త్రవ్వడంతో నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఒక ట్యాంకర్‌తో నాలుగు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయడం వలన తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటూ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి ఆధ్వర్యంలో యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణతో బాటు మహిళలు ఖాళీబిందెలతో రోడ్డుపై బైఠాయించారు. సుమారు గంట పాటు రాకపోకలు స్థంబించారు. జాతీయ రహదారి కాంట్రాక్టరు సిబ్బంది వచ్చి రోజంతా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. రోడ్డుకు ఇరుప్రక్కల త్రాగునీటి పైపు లైన్లు త్రవ్వడానికి కూలీలు ఉంటే సొమ్ములు ఇస్తామని అనడంతో ఆందోళనను విరమించారు.

## సేవా సంస్థలకు వసుధా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక చేయూత

గాజువాక జనవరి9,ప్రభాతవార్త



సేవా కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, తద్వారా మనశ్శాంతితోపాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని వసుధా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామ రాజు అన్నారు. మంగళవారం సి యస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా అగనంపూడిగ్రామంలోని హోమీ బాబా కాన్సర్ హాస్పటల్ అండ్ రీసర్చ్ సెంటర్ సందర్శించి సంస్థకు రూ.2లక్షలు ఆర్ధిక సహాయాన్ని అందజేసారు. వసుధా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ దేనం కొండ కృష్ణంరాజు చేతుల మీదుగా వసుధా ఫౌండేషన్ ఇచ్చిన చెక్కును సి.ఎం.ఏ డిప్యూడి ఎకౌంట్ ఆఫీసర్ సి.హెచ్.సునీతకు అందజేసారు. అనంతరం గాజువాకలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.2లక్షలు, ఉక్కునగరంలోని సత్యసాయి ఆర్గనైజేషన్‌కు రూ.ఒక లక్ష రుపాయలను చెక్కు రూపంలో అందజేసారు. ఈ సంధర్భంగా వసుధా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవాగుణంతో మెలగాలని అన్నారు. ప్రతీ పేదవారికి అండగా నిలవాలని, సంపాదనలో ఎంతో కొంత ప్రజా సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని,యువతకు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. వసుధా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా సంస్థలకు ఆర్ధిక చేయూతనందిస్తున్నామని, వాటిని సేవా సంస్థలు అభివృద్ధికి ఉపయోగించుకోవాలని, పేదవారికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపు నిచ్చారు. సత్యసాయి ఆర్గనైజేషన్, మానవత సేవా సంస్థ చైర్మన్ దేనం కొండ కృష్ణంరాజు పర్యవేక్షణలో 'మానవత' స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వసుధా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్లు దేనం కొండ కృష్ణంరాజు, ఎం.వి.సుబ్బరాజు, బి.వి. ప్రసాదరావు, హోమీబాబా కాన్సర్ హాస్పిటల్ సిబ్బంది టి.వి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'సంక్రాంతి'ముందుగా..పింఛన్ల పండుగ..!

### చిట్టింపాడు,ఆడాకుల,బకులూరు,అంతాడల్లో పింఛన్లపంపిణీ



కొయ్యూరు, జనవరి9, ప్రభాతవార్త

సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వ చలవతో అవ్వాతాతలకు గ్రామాల్లో సంక్రాంతి కంటే ముందుగా, పింఛన్ల పండగ వచ్చినట్టయిందని మండలవైసిపినేతలు అభివర్ణించారు. మంగళవారం మండలంలోని చిట్టింపాడు పంచాయితీ చిట్టింపాడు, మల్లవరం గ్రామాల్లో జెడ్పీటిసి వారానూకరాజు, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ, జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబరు నీలాపుసూరిబాబు, వైసిపినేత ఉల్లిరామ్మూర్తి తదితరులునూ, అలాగే ఆడాకుల సచివాలయపరిధిలోని ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాల్లో వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపినేత గాడిఅచ్చిరాజు, గ్రామపెద్దలు అలాగే బకులూరులో వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైస్‌సర్పంచ్ రాంబాబు, వార్డుమెంబరు పొట్టికరాంబాబు, గ్రామపెద్దలు పెయ్యలదేముడు అలాగే అంతాడలో సర్పంచ్ సుర్లచంద్రరావు ఆధ్వర్యంలో ఎంఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబరు రేమెలగంగాధర్ తదితరుల నేతృత్వంలో అవ్వాతాతలకు పెంచిన పింఛన్లను రూ.3వేల చొప్పున అవ్వాతాతలకు అందజేసారు. వేర్వేరుగా జనిగిన ఈ కార్యక్రమాల్లో నేతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ-గతప్రభుత్వాలు మాటలతో కాలక్షేపంచేస్తే ప్రస్తుత వైసిపిప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ చేతలతో పాలన సాగిస్తుందన్నారు. అన్నివర్గాలవారికి సమపాళ్లలో సంక్షేమం అందిస్తున్న సిఎంజగన్‌ను మరలా ఆశీర్వదించాల్సిన బాధ్యత అవ్వాతాతలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామసచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాలరాముని పవిత్రఅక్షింతల పంపిణీ!

కొయ్యూరు, జనవరి9, ప్రభాతవార్త



మండలంలోని బీడిపాలెం పంచాయితీ పరిధి గ్రామాల్లో అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు పంపిణీచేసిన బాలరాముడ్ని పూజించిన పవిత్రఅక్షింతల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ మండలప్రతినిధులు మల్లిబాబు, వెంకటేశ్వర్లు, వీరాజు, సత్తిబాబు, టిటిడి ధర్మప్రచారకర్త పద్మరాజు, గిరిజన పూజారులు సోమరాజు, వెంకటేశ్వర్లు, అమ్మాజీ, భవాని, ప్రసాద్ తదితరులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.ఈ పవిత్రఅక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామాల్లో అత్యంత ఆధ్యాత్మికంగా నిర్వహిచారు.

## జిల్లావైసిపి అధ్యక్షుడ్ని కలిసిన మండలనేతలు



కొయ్యూరు, జనవరి9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన అరకుప్రస్తుత ఎమ్మెల్యే శెట్టిపాల్గునను పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి సమక్షంలో మండల వైసిపినేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. మండలానికి చెందిన మాజీపిఎసిఎస్ అధ్యక్షుడు అప్పనగజ్జయదొర, నేతలు గాడిసత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, బకులూరుసర్పంచ్ పొట్టికశ్రీను తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాలో వైసిపి బలోపేతానికి నూతన అధ్యక్షుడు శెట్టిపాల్గుణమరింతకృషి చేయగలరని ఆకాక్షించారు.

## జగన్‌ను తల్లి,చెల్లే నమ్మరని రాష్ట్రప్రజలు ఎలా నమ్మాలి-విజయ్

మాకవరపాలెం జనవరి 9 ప్రభాతవార్త



తల్లి,చెల్లితోపాటు కుటుంబానికే లేని నమ్మకం రాష్ట్రప్రజలు నిన్ను ఎందుకు నమ్ముతారని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాలయ విజయ్ విమర్శించారు. ఈమేరకు మంగళవారం మండలంలోని తామరం గ్రామంలో తెలుగుదేశంపార్టీ ఆత్మీయ సమాశం కోసూరు శ్రీను అధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యతిధిగా విచ్చేసిన విజయ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై తీవ్రస్థాయిలో దుయ్యపట్టారు.రాజదానిలేని రాష్ట్రంగా పాలనను అస్తవ్యస్తచేసిన వైసిపి పార్టీని ప్రజలు ఇంటికి పంపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.నర్సీపట్నం నియోజవర్గంలో ఎమ్మెల్యే అసమర్ధతకు నర్సీపట్నం ఏరియా అసుపత్రి పరిస్థితి అద్దపడుతుందన్నారు. కనీసం జనరేటర్ లేకుండా సెల్-ఫోన్ల సహాయంలో చికిత్సలు చేసున్నారంటే ఎమ్మెల్యే గణేష్ నిద్రపోతున్నారని ప్రశ్నించారు.చంద్రబాబునాయుడు రాష్ట్రరాజదానిగా అమరావతిని అంతర్జాయితీ స్థాయిలో నిర్మాణం చేయాలని సగానికి పైగా నిర్మిస్తే జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి అమరావతిని స్మశానం చేసారని దీనిన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. అంతకముందు మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిపిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు వైసిపి పాలన తీరును ఎండ కడుతూ రాబోయి తెలుగుదేశంపార్టీయేనని ఇప్పఇకే టిడిపి ప్రకటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో తామరం టిడిపి నాయకులు గంగిరెడ్ల నాయుడు కోసూరు మణి మండల టిడిపి నాయకులు బీమబోయినపాలెం సర్పంచ్ రుత్తలనందకిషోర్ టిడిపి నాయకులు సిద్దాబుత్తల వెంకటరమణ(శ్రీను) దుంగలరమణ తామరం జనసేన నాయకులు సురేష్ అధిక సంఖ్యలో మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ - ఓటు వేసి ఆశీర్వదించండి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు - దగ్గుబాటి పురంధేశ్వరి అరకులోయ లో రెండు రోజుల పర్యటన విజయవంతం

అరకులోయ, జనవరి 9, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పేదల సంక్షేమం కోసం పని చేసే పార్టీ అని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపి కి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. మంగళవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆమె ఆ పార్టీ నేత మాజీ ఎంపి కొత్తపల్లి గీత తో కలిసి మాట్లాడారు. అరకులోయ లో ఒక రోజు పర్యటనకు వచ్చిన తాను రెండు రోజులు పర్యటన జరిపినట్లు తెలిపారు. పర్యటనలో బిజెపి మహిళా మోర్చా, స్థానిక నాయకులు, ఉద్యోగులు, అధ్యాపకులు తో సమావేశమై మాట్లాడడం జరిగిందన్నారు. తమ పర్యటన పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని చెప్పారు. బిజెపి పేదల కోసం పని చేసే పార్టీ అని అన్నారు. బిజెపి కి ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. బిజెపి ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో నిధులు కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సక్రమంగా వినియోగించడం లేదన్నారు. కేంద్రం ఇళ్ళు నిర్మాణానికి నిదులు ఇస్తు ఇళ్ళు నిర్మాణం చేయలేదన్నారు. జల మిషన్ నిదులు వినియోగించలేదని తెలిపారు. గిరిజనులకు సౌకర్యాలు లేకుండా వైసిపి కుట్ర చేసిందని చెప్పారు.రోడ్లు అధ్వాన్నంగా మారాయని, వైద్యం సౌకర్యం లేదన్నారు. 6 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం రోడ్లుకు నిధులు కేటాయిస్తే రోడ్లు మరమ్మత్తులు కూడా చేయలేదని తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బిజెపి కృషి చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ బలీయమైన శక్తిగా ఎదిగిందన్నారు. బిజెపి విజయం సాదించడానికి అవసరమైన కసరత్తు ప్రారంభించినట్లు చెప్పారు. కాగా ఎన్నికల కమిషన్ ని బిజెపి ప్రతినిధులు కలిసి పిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓట్లు లిస్టు లో ఓట్లు గల్లంతు అయ్యాయని, వైసిపి నకిలీ ఎపెక్స్ కార్డులు తయారు చేసిందన్నారు. ఇదిలా ఉండగా ద్రౌపది ముర్మును బిజెపి రాష్ట్రపతిని చేసిందన్నారు. కాగా పురందేశ్వరి అరకు పర్యటనలో బాగంగా మండలం లోని గన్నెల గ్రామంలో కార్యకర్తల సమావేశం జరిగింది. బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా సమావేశం లో పురంధేశ్వరి విజ్ఞప్తి చేసారు. రెండు రోజుల అరకు పర్యటనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ ఎపి కొత్త పల్లి గీత కు గ్రామంలో అపూర్వ స్వాగతం పలికారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, స్థానిక నాయకులు రాంచందర్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శ

పాడేరు,జనవరి9,ప్రభాతవార్త

పాడేరు మండలం నక్కలపుట్టు జంక్షన్ సమీపంలో జరిగిన బైక్-ట్యాంకర్ ఢీ కొన్న ప్రమాదంలో వనుగుపల్లి గ్రామానికి చెందిన పూజారిగిరిజ అక్కడికక్కడే దుర్మరణం చెందగా భర్త పూజారి రామకొండబాబు తీవ్రగాయాలు పాలై పాడేరు జిల్లా ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొంద ుతున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌని ్సల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని గాయపడిన రామకొండబాబును పరామర్శించారు.భార్య గిరిజన మృతిపై ఎమ్మెల్యే సంతాప సానుభూతిని తెలియజేసారు.ప్రమాదం జరిగిన తీరును ఎమ్మెల్యే అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా గాయపడిన కొండబాబుకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు



విశాఖసిటీ, జనవరి 9 ప్రభాతవార్త

79వ వార్డు అగనంపూడి పరిధి శాంతినగర్‌లో కొలువైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగంగా స్వామివారికి అర్చనలు అభిషేకాలు ప్రధానార్చకులు సత్యనారాయణ ఆచార్యులు చేసారు. అనంతరం ఈకేచారి దంపతులు బుధవారం ఉదయం 8.30 గంటలకు తిరువీధి కార్యక్రమం అనగా సోమవారం ఉత్సవ విగ్రహాలను శాంతినగర్ శ్రీనివాస్ నగర్‌నుంచి గల్లవారిపాలెం అభిరామ్ శనివాడ జాబిలిల్స్ కాలనీ మీదుగా తిరువీధి కార్యక్రమం ఏర్పాట్లు ఆలయ కమిటీ ప్రతినిధులతో సమీక్షించారు.

## ఉపాధ్యాయులు గృహనిర్బంధాలు అరెస్టులపై యుటిఎఫ్ నేతలు ధ్వజం



రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త

ఈనెల 9, 10 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్ వద్ద 36 గంటలు పాటు ఉపాధ్యా యులు చేస్తున్న యుటిఎఫ్ పోరుబాట కార్యక్రమాలను ఉపాధ్యాయులను వెళ్ళకుండా గృహని ర్భందాలు, అరెస్టులు చేయడంపై రాజవొ మ్మంగి మండల యుటిఎఫ్ అధ్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ ద్వజమెత్తారు మంగళవారం రాజవొమ్మంగిలో యుటిఎఫ్ ముఖ్య నేతలు సమావేశం జరిగింది. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డిఏలు, పిఎఫ్ రుణాల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రస్థాయిలో తమ న్యాయమైన డిమాండ్లు తెలిపేందుకు వెళ్తున్న ఉపాధ్యాయులను అక్రమ అరెస్టులు చేయడం దారుణమని జిల్లా కౌన్సిల్ మిరియాల రమేష్‌బాబు అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన యుటిఎఫ్ నాయకులను వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ బీరబోయిన వెంకటలక్ష్మి, ఉదయ్ అన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని మండల గౌరవ అధ్యక్షురాలు మిరియాల సత్యవతి, ఉపాధ్యక్షులు తాడే లక్ష్మీప్రసన్నలు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు బీరబోయిన వెంకటలక్ష్మి, ఉదయ్. మండల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ, జిల్లా కౌన్సిలర్ మిరియాల రమేష్‌బాబు, మండల గౌరవ అధ్యక్షురాలు సత్యవతి, అసోసియేట్ ప్రసిడెంట్ పరిశిక సుబ్బారావు, లక్ష్మీప్రసన్న, యుటిఎఫ్ మండల కార్యవర్గసభ్యులు జంపా రాంబాబు, రెడ్డి లక్ష్మి, విజయకుమారి, రాధ పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో జగన్నన ఆరోగ్య సురక్షలో 140 మందికి ఉచిత వైద్యసేవలు



రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్యశిబిరాన్ని సర్పంచ్ కించు వెంకటలక్ష్మి ప్రారంబించారు. డా.జీవన్, పిహెచ్‌సి వైద్యు లు డా.నాగా ర్జునలు 140 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కంటిపరీక్షలను నా నాజీ చేసారు. ఈకార్యక్రమంలో డా.జీవన్, డా.నాగార్జున, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యాముల్, పద్ధరాజు, యం.యల్.హెచ్‌పిలు కుమారి, సరస్వతి, లక్ష్మి, భవాని, 104 డిఇఓ శ్రీను, శివ, ఆరోగ్య మిత్ర రాజబాబు, ఆశవర్కర్లు జమున, వెంకటలక్ష్మి, ఉషారాణి, రాజులమ్మ, సచివాలయ సెక్రటరీ పావని, రాంబాబు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేరవేర్చిన ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి



కూనవరం, జనవరి 9, (ప్రభాతవార్త):

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులకు, వితంతువులకు మూడు వేల రూపాయలు పింఛన్లు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరంలో మంగళవారం వైఎస్ఆర్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వృద్దులు, వితంతువులు పింఛన్లు పొందాలంటే జన్మభూమి కమిటీ ఆధీనంలో ఉండేదని ఆ కమిటీ కొందరికి మాత్రమే పింఛన్ ఇచ్చేదని విమర్శించారు. ఈ రోజున 60 సంవత్సరాలు నిండిన వృద్దులకు, అర్హులైన వితంతువులకు నేరుగా పింఛన్ అందించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. వాలంటీర్ల ద్వారా నేరుగా పింఛన్ దారులకే డబ్బు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ మండలంలో సంక్షేమ పథకాల ద్వారా 120 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా వివరించారు. తర్వాత ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి మీ అందరి మద్దతు కావాలని కోరారు. ఈ సభలో జడ్పీటిసి గుజ్జా విజయ, ఎంపిపి పాయం రంగమ్మ, వైఎస్సార్‌సిపి మండల అధ్యక్షులు ఆలూరి కోటయ్య, ఎస్టీ కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ చిచ్చడి మురళీ, మేరు కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, ఆర్యకటిక కార్పొరేషన్ డైరెక్టర్ అరవా వెంకట రామారావు, ఎంపిటిసి కొమ్మాని అనంతలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ ఆవుల మరియాదాస్, సొసైటీ అధ్యక్షులు నోముల కొండలరావు, వైఎస్సార్‌సిపి నాయకులు పాల్గొన్నారు. సుమారు 4వేల మంది హాజరయ్యారు.


## 'మానవత' స్వచ్ఛంద సేవా సభ్యులచే అంత్యక్రియలు

గాజువాక జనవరి8,ప్రభాతవార్త

జీవీయంసీ 69వ వార్డు కాపు తుంగ్లాంలో అనారోగ్యంతో స్వర్గస్తులైన ప్రజాపతి రాంజీ మృతదేహానికి గాజువాక ఎస్ఐ ఎం రవికుమార్ ఆదేశాల మేరకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దేనం కొండ కృష్ణంరాజు మాట్లాడుతూ కాపు తుంగ్లాంలో గత రెండేళ్ళుగా నివాసం ఉంటున్న ప్రజాపతి రాంజీది స్వంత ఊరు ఉత్తరప్రదేశ్ కర్ఛపూర్ అని అనారోగ్యంతో కెజిహెచ్ లో మృతి చెందాడని అన్నారు. ఆయనకు ఎవరు లేకపోవడంతో శాంతి రథం ద్వారా స్మశాన వాటికకు తీసుకొచ్చి గాజువాక పోలీసుల ఆదేశాల మేరకు అంత్య క్రియలను నిర్వహించామని తెలిపారు. తాము మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేనం కొండ కృష్ణంరాజు తెలిపారు.

## 21న పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి తీర్థమహోత్సవం

### పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,జనవరి9,ప్రభాతవార్త:

ఈనెల21వ తేదీన ఉత్తరా ఆంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండ మ్మఅమ్మవారి వార్షిక తీర్థవ ుహోత్సవం సంక్రాంతి పండుగ అనం తరం ప్రతీ ఏడాది నిర్వహించెలా ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిం చనున్నామని ఆలయ కమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వెల్లడించారు.మంగళవారం అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అధ్యక్షతన తీర్థమహోత్సం తేదీ నిర్వాహణకై ఆలయ కమిటీ,గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా చైర్‌పర్సన్,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హాజరై ఈ ఏడాది ఘనంగా అమ్మవారి తీర్థమహోత్సవం ఘనంగా ఈనెల 21వ తేదీన నిర్వహించడానికి నిర్ణయించడం జరగిందన్నారు.ఈ తీర్థమహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు వేలాది హాజరై విజయవంతం చేయాలని కోరారు.తీర్థం రోజూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు.ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,మాజీ జిల్లాపరిషత్ చైర్‌సర్సన్ వంజంగి కాంతమ్మ,ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు పలాసి కృష్ణారావు,కె.గంగన్నపడాల్, రొబ్బానాగ భూషణంరాజు,హౌసింగ్ జెఇ వంతినిభ రాజబాబు,ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయకమిటీ సభ్యులుకొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, కురుసానాగభూషణం,యాదగిరి శ్రీను.సాధనాల గోపినాయుడు,ఈశ్వరమ్మ,లకే ఈశ్వరి,లకే రత్నా బాయి,లకే బేబి,శివరాత్రి నాగేశ్వరరావు,సూరిబాబు,బాబురావు,సిద్దినాతి కొండలరావు,బాబు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని కలిన బిజెపి సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ



పాడేరు,జనవరి9,ప్రభాతవార్త


అల్లూరిజిల్లా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు అరకులో పర్యటించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని బిజెపి సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ మర్యాధపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పాడేరు,అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో నెలకొని ఉన్న గిరిజనుల సమస్యలు బిజెపి బలోపేతం చేస్తున్న కృషిని పురందేశ్వరికి కురుసా పార్వతమ్మ వివరించారు.అలాగే త్వరలో జరగనున్న ఎన్నికలపై వీరిద్దరూ చర్చించారు.

## నోటీసులు తీసుకుని విధుల్లోకి చేరండి. సిడిపిఓ యల్.దేవమణి

రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త



అంగన్ వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ రాజవొ మ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఎదురుగా మండల యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 29 రోజులుగా దీక్షలు చేస్తున్న విషయమే. మంగళవారం సాయంత్రం రాజ వొమ్మంగి సిడిపిఓ ఎల్.దేవమణి దీక్షాశిబిరం వద్ద వచ్చారు. విధుల్లోకి చేరాలని కోరారు. షోకాజ్ నోటీసులు తీసుకుని పదిరోజుల్లో వివరణ ఇవ్వాలని అన్నారు. నోటీసులు తీసుకోమని చిన్ని కుమారి, వెంకటలక్ష్మి, అక్కడ ఉన్నవారంతా చెప్పడం జరిగింది. అక్కడ నుండి సిడిపిఓ వెవెళ్ళిపోయారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ యల్.దేవమణి, యుడిసి సత్యకుమారి, పుట్టా రామరాజు, కె.సూరిబాబు, కె.జగన్నాధం, టి.శ్రీనివాస్, యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, సుందరమ్మ, వర్కర్లు, హెల్పర్లు, యస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు.




**బ్యాంక్ ఆఫ్ బరోడా**

(ROSARB) రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పిజే ప్లాజా, నాల్గొవ అంతస్తు, విఐపి రోడ్డు , హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 7995565212, ఇ మెయిల్: sarvis@bankofbaroda.com

### డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత:** **శ్రీ దబ్బీరు వెంకటేశ్వరరావు,** తండ్రి : డి. గజపతిరావు, డి.నెం.57-4-41, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం - 530008. **హామీదారులు: 1. శ్రీమతి దబ్బీరు దేవిక,** భర్త : శ్రీ డి. వెంకటేశ్వరరావు, డి.నెం.57-4-41, దుర్గా నగర్, కంచరపాలెం, విశాఖపట్నం - 530008. **2. శ్రీ దూది వెంకట భాస్కర్‌రావు,** తండ్రి : శ్రీ డి. ఆది నారాయణ, డి.నెం. 38-33-34/4, 2ఎఫ్-1, ఆంధ్రకేసరి నగర్, మర్రిపాలెం, విశాఖపట్నం - 530018.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్ , మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం (అకౌంట్ నెం.26170600023023) - టెర్మ్ లోన్ (బరోడా హోమ్ లోన్) ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.19-12-2023**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.04-12-2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.25,04,455.04** పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల నాలుగు వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయల నాలుగు పైసలు మాత్రమే) + **అన్ సర్వీస్‌డ్ వడ్డీ రూ.56,217/-** + వర్తించని వడ్డీ **రూ.26,132.05** పై + **తేది.10.12.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, కంచరపాలెం గ్రామ పాత సర్వే నెం.30 మరియు కొత్త సర్వే నెం.13/1 (విశాఖపట్నం (అర్బన్) తహశీల్దార్ SR.No.403/2012/AT/Dt/23.05.2012 ఎండోర్స్‌మెంట్ సర్టిఫికెట్ ప్రకారం), పట్టా నెం.16, దుర్గా నగర్ ఏరియా వద్ద 120.75 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 1/3 వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 40.25 చ॥గ॥లు లేదా 33.654 చ॥మీ॥ల మొత్తంలో 1/3 వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 4 చ॥గ॥లు లేదా 3.344 చ॥మీ॥ల ఉమ్మడి దారి విస్తీర్ణం మరియు 108.75 చ॥గ॥లు లేదా 90.915 చ॥మీ॥ల మొత్తంలో 1/3వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 36.25 చ॥గ॥లు లేదా 30.309 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనం పూర్తి మొదటి అంతస్తు నందు 1035 చ॥అ॥ల విస్తీర్ణంతో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.లు 104612 & 104613, వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.14565, అసెస్మెంట్ నెం.66820, డి.నెం.57-4-37తో గల ఆర్‌సిసి భవనం మొదటి అంతస్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : పల్లా అక్కులు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : శ్రీ ఆదారి సత్యారావు గారికి చెందిన ఆస్తి, **పడమర** : 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : 87*2.6 వెడల్పు ఉమ్మడి దారి ఆ తరువాత సామందు బద్రకమ్మ గారి ఆస్తి. **కొలతలు : తూర్పు** : 11".3' అ॥లు లేదా 03.42 మీ॥లు., **దక్షిణం** : 87".0' అ॥లు లేదా 26.51 మీ॥లు, **పడమర** : 11".3' అ॥లు లేదా 03.42 మీ॥లు, **ఉత్తరం** : 87".0' అ॥లు లేదా 26.54 మీ॥లు.,

తేది : 09-01-2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | బ్యాంక్ ఆఫ్ బరోడా

## బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ ప్రారంభం

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

ఇండియన్ ఈక్విటీలు, ఇంటర్నేషనల్ ఈక్విటీలు, ఆర్బిట్రేజ్,ఫిక్స్‌డ్ ఇన్‌కమ్, గోల్డ్ సిల్వర్‌తో సహా విభిన్న అసెట్ క్లాస్‌లలో పెట్టుబడిని అనుమతించే ఓపెన్-ఎండ్ స్కీమ్ అయిన బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్టు బంధన్ మ్యూచువల్ ఫండ్ ప్రకటించింది.సెక్యూరిటీ ఎంపిక లేదా మార్కెట్ టైమింగ్‌కంటే ఆస్తి కేటాయింపు అనేది రిటర్న్ వేరియబిలిటీని ప్రభావితం చేసే ప్రధాన అంశం అని అధ్యయనాలు నిర్ధారించాయి. ఈ కొత్తఫండ వివిధ ఆస్తి తరగతుల్లో పెట్టుబడులను వైవిధ్యపరచడం ద్వారా రివార్డ్, రిస్కకని ఆప్టిమైజ్ చేయడానికి బహుళ ఆస్తి కేటాయింపు వ్యూహాన్ని అనుసరిస్తుంది. ప్రతి ఒక్కటి వృద్ధి, స్థిరత్వం మద్ర్యోల్బణ రక్షణ పరంగా ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తాయి.న కొత్తఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఒ) ఈనెల 10వ తేదీ బుధవారంనాడు తెరవబడుతుందన్నారు.ఇది ఈనెల 20వతేదీతో ముగుస్తుంది. బంధన్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌లో పెట్టుబడులు లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులు, పెట్టుబడి సలహాదారులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చేయవచ్చని బంధన్ ఎఎంసి సిఇఒ విశాల్‌కపూర్ తెలిపారు.

## వృద్ధిని వేగవంతం చేస్తున్న టాటా స్టార్‌బక్స్ ప్రణాళికలు

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

నవంబర్ నెలలో విడుదలచేసిన స్టార్‌బుక్స్ దీర్ఘకాలిక ట్రిపుల్‌షాట్‌రీ ఇన్వెన్షన్ స్ట్రాటజీని అనుసరించి టాటా స్టార్‌బక్స్ ప్రైవేట్ లిబిటెడ్ నేడు,2028నాటికి భారతదేశంలో వెయ్యి స్టోర్‌లను నిర్వహించాలి లేదా ప్రతి మూడురోజులకు ఒక కొత్త స్టోర్ తెరవాలనే తన ఆశయాన్ని ప్రకటించింది. ఈ వ్యూహం ఉద్యోగాలకోసం స్థానిక భాగస్వాములను, నైపుణ్యవంతులను చేయడం,వినియోగదారులకు ఉన్నతమైన అనుభవాన్ని అందించే కొత్తస్టోర్‌లనుతెరవడం మరియు ప్రంచవ్యాప్తంగా ఉన్న స్టార్‌బక్స్ కస్టమర్‌లకు భారతీయ సంతతి కాఫీనిప్రచారంచేయడంపై దృష్టిపెడుతుంది. ఇప్పటికే ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, భారతదేశం సమున్నతి స్థాయిలో ఉంది మరియు ఆర్థిక అంచనాల ప్రకారం 2030 నాటికి ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ఇది స్టార్‌బక్స్‌కు వృద్ధికి కేంద్రంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా స్టార్‌బక్స్ యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో ఒకటిగా భారతదేశం వ్యూహాత్మకప్రాముఖ్యత కలిగిఉండడంతో పాటుగా మార్కెట్‌లో స్టార్‌బక్స దాని ఉనికిని రెట్టింపు చేస్తుంది.

## క్రైస్తవ పాస్టర్ల వివాహ లైసెన్సుదరఖాస్తును 15 రోజుల్లోగా పంపాలి



జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవ పాస్టర్లుకోరిక మేరకు క్రైస్తవుల వివాహ లైసెన్సును 15రోజులలో గ్రామ, వార్డు సచివాలయాలు, జిల్లా అధికారుల ద్వారా 15 రోజులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కు దరఖాస్తులు పంపించే విధంగా జిఒ మంజూరు చేసారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్‌చైర్మన్ డా.జాన్‌వెస్లీ తెలిపారు. ఈ జిఒ నెంబర్ ఎం.ఎస్.డబ్ల్యు 01-2290832/ఎ.వన్/2024 ఎస్.డి.ఎం-1 తారీఖు 5 జనవరి 2024వ సంవత్సరంలో విడుదల చేసామన్నారు. ఈ జిఒ మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా విడుదల చేయడం జరిగిందని, పాస్టర్లకు వివాహం చేయడానికి లైసెన్సు సర్టిఫికేట్లసమస్యను ప్రభుత్వం పరిశీలించి జిల్లా అధికారుల వద్ద జాప్యాన్ని నివారించి 45 రోజులలో వివాహ లైసెన్స్ జారీ చేసే విధంగా ఈప్రక్రియను సులభతరం చేయాలని ఈ జిఒను విడుదల చేసినట్టు తెలిపారు.ఈ విషయమై ప్రతి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు పంపారని తెలిపారు. ఈ వివాహ యుఎన్ 2920344/ఎస్.డి.ఎం./ఎ1 2019 అక్టోబర్ ఒకటో తేదీన ఇచ్చిన జిఒ ప్రకారం మార్గదర్శకాలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ వివాహ లైసెన్స్ దరఖాస్తుకోసం కావాల్సిన పత్రాలు అన్ని ఆ జిఒలోనే పొందుపరిచినట్టు డా.జాన్‌వెస్లీ తెలిపారు.అంతేకాకుండా అర్హుఖన పేద క్రైస్తవులకు గౌరవ వేతనంగా రూ.5000లు రాష్ట్రంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పాస్టర్ల గౌరవ వేతనానికి సంబంధించి మూడోవిడత దరఖాస్తు చేసుకోవడానికి త్వరలోనే నోటిఫికేషన్ ఇచ్చేవిధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని డా.జాన్‌వెస్లీ తెలిపారు.

## అప్పన్నను దర్శించుకున్న పార్లమెంటరీ ఎనర్జీ బ్రాంచ్ స్టాండింగ్‌కమిటి

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త



సింహాద్రి అప్పన్నను మంగళవారం స్టాండింగ్‌కమిటి చైర్‌పర్సన్‌లోక్‌సభ సెక్రటేరియట్ ఎనర్జీబ్రాంచ్ స్టాండింగ్‌కమిటి సభ్యులు జగదాంబిక పాల్ చైర్‌పర్సన్ కిసాన్‌కపూర్ ఎంపి సునీల్‌కుమార్ మెంఆండల్ ఎంపి కెఆర్‌ఎన్ రాజేష్‌కుఆర్, ఎంపి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యని ర్వాహణాధికారి భ్రమరాం పర్యవేక్షణ అధికారి పిల్ల శ్రీనివాస్ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆలయ సాంప్రదాయ ంప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా వీరు ప్పసన్తంభం ఆలింగణం చేసుకుని అనంతరం బేడా మండపం చుట్టు ప్రదక్షిణ చేసి స్వామి అంతరాలయంలోను గోదాదేవి సన్నిధిలోనుగోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. స్వామవారి దర్శనం ఆస్థాన మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ఆలయ కార్యనిర్వహణ అధికారి స్వామి వారి చిత్రపటాలను, ప్రసాదాలను అందచేసారు.

## విద్యారంగంలో ముందడుగు వేసిన ఎపి విద్యాశాఖ

### ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్

జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త

ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మార్గదర్శకత్వంలో ఎపి విద్యాశాఖానలైన్ కార్యక్రమం నిర్వహించింది. ఆదులో మన రాష్ట్రంలోని 400 ఇంజనీరింగ్‌కళాశాలల నుండి 2వేల మందికి పైగా బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులుపాల్గొన్నారు. అయితే ఆఖరి సంవత్సరం విద్యార్థులు తమ పరీక్షల తర్వాత, తమ ఇంటర్న్‌షిప్ లేదా ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా 6 నెలలు ఉన్నత విద్యాసంస్థలలో (ఒక సెమిస్టర్ లో పాటు) 3 పాఠశాలలకు వారానికి 2 రోజులు, ఒక్కో పాఠశాల/గదిపాఠాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ జనవరి 22న ప్రారంభమై ఏప్రిల్ 30 వరకు సాగుతుంది. సాంకేతిక ఆధారిత బోధన, అభ్యాసం కోసం డిజిటల్ ట్యాబ్‌లు స్మార్ట్ ఇంటరాక్టివ్ ప్యానెల్‌లను (ఐఎఫ్‌పి) ఉపయోగించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సామర్థ్యం పెంపుదల ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం.అదనంగా ప్రభుత్వ పాఠశాల్లో ఉపయోగిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వంటి అత్యాధునిక అంశాలను విద్యార్థులు నేర్చుకోవాలన్నారు.

## ఓటర్ల జాబితా పరిపూర్ణం అయ్యేంతవరకు ఎన్నికల నోటిఫికేషన్ వద్దు

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపణ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షించాలని డిమాండ్



విశాఖసిటీ, జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఓటర్ల జాబితా పరిపూర్ణం సిద్ధం అయ్యేంత వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వవద్దని, కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా 20 లక్షలకు పైగా ఓట్లు అక్రమంగా తొలగించారంటూ విజయవాడలోని నోవోటెల్ హోటల్ లో మంగళవారం కేంద్ర ఎన్నికల ముఖ్యఅధికారి రాజీవ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రామ్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో తమ పార్టీకి ఎవరైతే ఓట్లువేయరో వారిని ముందుగానే గుర్తించి ఓటు హక్కులేకుండా చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేసారన్నారు. ఆ యంత్రాంగమే వాలంటీర్ల వ్యవస్థ అని ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ నియమించి ఎవరు ఏపార్టీ అనుకూలంగా ఉన్నారో గుర్తించి మరీ ఆయా ఓటర్లను తొలగించారన్నారు. వాస్తవానికి ఫారం నంబర్7 ఆధారాలను కూడా ముఖ్య ఎన్నికల అధికారికి అందజేశామన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో అత్యంత విలువైన ఓటు హక్కును కలిగి ఉండడం ప్రజల ప్రాథమిక హక్కు అన్నారు. అటువంటి హక్కు లకు విఘాతం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితులలో అక్రమంగా ఓట్లు తొలగింపునకు కారణమైన వాలంటీర్లతో పాటు ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కలిసారు.

## 85 వార్డులో జయహో బీసీ కార్యక్రమం

విశాఖసిటీ, జనవరి 9 ప్రభాతవార్త



జయహో బీసీ కార్యక్రమమును 85 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దొరిబాబు ఆధ్వర్యంలో అగనంపూడి పీపుడువ అంబేద్కర్ విగ్రహం కూడలిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దొరిబాబు మాట్లాడుతూ బీసీలు ఎప్పుడూ కూడా తెలుగుదేశం పార్టీకి బ్యాక్‌బోన్‌గా నిలబడతారని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వలనే బీసీలకు గుర్తింపు వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక జిల్లా నాయకులతో పాటు జయహో బీసీ ముద్రణతో వాహనములతో ప్రచారం చేస్తూ ఇంటింటికి పాంప్లెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు గుర్రం సూరకాజు, పార్లమెంటరి సెక్రెటరీ గంతకోరు అప్పారావు, వార్డు ప్రధాన కార్యదర్శి పెందుర రాజు. వార్డు బీసీ సెల్ అధ్యక్షులు మొల్లేటి, ప్రధాన కార్యదర్శి అండిబోయిన మంగరాజు, గాజువాక బీసీ ఉపాధ్యక్షులు గొర్లి గురుమూర్తి వార్డు ఉపాధ్యక్షులు కడవల రమణ , బంధం దానబాబు, ముమ్మరాజు, కత్తిలింక్, డొక్కా రమేష్, ఇల్లపు ఈశ్వరరావు, గొల్లపల్లి సూరకాజు, బొబ్బరిసెంతారావు, ఎల్లపు సాంబశివరావు, ఉరికాటి బోయన్న, పొన్నంది వెంకటరమణ,గజ్జల సూరకాజు, ఎలమంచిలి రమణ, గీతా అన్నపూర్ణ ,కొయ్యబోయన్న ,సంఢపాటి జోగారావు, నియోజకవర్గ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు టిడిపి అధినేత

### చంద్రబాబు నాయుడు రాక

### విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనకు పయనం

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నగరానికి రానున్నారు. రా ...కదలిరా.. పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లాలో పర్యటనకు వెళ్లనున్నారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు బొబ్బిలిలో రా ...కదలిరా.. బహిరంగ సభకు హాజరవుతారు. ఉదయం గన్నవరం నుంచి బయలుదేరి 11 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలీకాప్టర్‌లో బొబ్బిలి వెళ్తారు. బహిరంగ సభ అనంతరం హెలీకాప్టర్‌లో కాకినాడ జిల్లా తుని సమీపంలో చామవరంలో జరిగే సభలో పాల్గొంటారు.

## ప్రజాసంకల్ప యాత్రకు ఆరేళ్లు అయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో

విశాఖసిటీ, జనవరి 9 ప్రభాతవార్త



ప్రజా సంకల్పయాత్రలో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఏదైతే హామీ ఇచ్చారో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక వాటికి మించి అమలు చేశారని వైసీపీ విశాఖ ఉత్తర నియో జకవర్గ సమన్వయకర్త నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆరు సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆధ్వర్యంలో మంగళవారం ఎండాడలో కాలేజీ రోడ్డులో గల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుకున్నారు. ఈ మేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కేకే రాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో 2017 లో ప్రజా సంకల్పయాత్రతో ప్రజల ముందుకు వచ్చి అందరి సమస్యలు తెలుసుకుని నవరత్నాల పేరుతో ఓవైపు అభివృద్ధి మరో వైపు ప్రజాసంక్షేం రెండు కళ్ళుగా అమలు చేయడంతోపాటు ప్రతి విద్యార్థి కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని విద్యారంగంలో పెను మారు ్పలను తీసుకొచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు అన్నీ రంగాల్లో కూడా అవినీతిగా మార్చారన్నారు. బడుగు బలహీనవర్గాలకు చంద్రబాబ గురువులు మాట్లాడుతూ నాడునేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు మార్చారన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో పోర్టుల నిర్మాణ,వైద్యకళాశాలలు, భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రానున్న 2024 ఎన్నికలల్లో అత్యధిక మెజారిటీతో వైసీపీ అధికారంలో కి వచ్చి మళ్ళీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అందరితోపాటు తాను కోరుకుంటున్నారని గురువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కారొ ్పరేషన్ చైర్మన్ లు పిల్లా సుజాత, పిల్లి సుజాత, అంబేద్కర్ యూనివర్శిటీ పాలక మండలి సభ్యురాలు పేడాడ రమణి కుమారి పార్టీ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, నడింపల్లి కృష్ణంరాజు, మాధవి వర్మ, అల్లంపల్లి రాజబాబు, కె.వి.బాబా, బోని శివరామకృష్ణ ,పెంద్ర అప్పన జగ్గుపల్లి అప్పలరాజు, కె.రామన్న పాత్రుడు రాజేశ్వరి, దాసరి రమేష్, మసిన లక్ష్మి, సుశీల ,పద్మావతి, కొట్యాడసూర్య, నగేష్, పిల్ల సూరిబాబు,పాల్గొన్నారు.

## పాడేరులో అంగన్‌వాడీలు జైల్‌భరో ఉద్రిక్తత

### బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

పాడేరు, జనవరి 9 ప్రభావార్త




సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్మా జిఒ2ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని,ఎస్ఎస్ఎ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అక్రమ తొలగింపు నోటీసులను వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు,ఇతర కార్మిక సంఘాటు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పాడేరు జిల్లా కేంద్రంలో జైలు భరోసాకార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా అంగన్‌వాడీలు ఐటిడిఎ ఎదురుగా ఉన్న ఆర్టీసి కాంప్లెక్సు రోడ్డుపై అంగన్‌వాడీలు బైటాయించి నిరసనగా నినాదాలు చేయడంతో ట్రాఫిక్ స్థంభించుకుపోయింది.దీంతో పోలీసులు మహిళా పోలీసులు రంగ ప్రవేశం చేసి రోడ్డుపై బైటాయించిన అంగన్‌వాడీలను,సిఐటియు నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు బలవంతంగా ఈడ్చూకు వెళుతూ వ్యాన్,జీపుల్లో పాడేరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.దీంతో పోలీసులకు అంగన్‌వాడీల మద్య తీవ్ర తోపులాటతో పాటు వాగ్వాదం చోటుచేసుకుంది.వీరిని అరెస్టు చేసే క్రమంలో కాంప్లెక్సు రోడ్డులో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కష్టజీవులైన అంగన్‌వాడీలను కార్మికులపై దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురిచేస్తుందన్నారు .అంగన్‌వాడీలు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహిరిస్తూ ఉందన్నారు.రాష్ట్రంలో లక్షలాది మంది రోడ్డుపైకి వచ్చి ఇచ్చిన హామీల్లో జీతాలు పెంచాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే పోలీసులతో అరెస్టులు చేయించడం దారుణమన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేసారు.పోలీసులు అరెస్టులు చేసిన నాయకులను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సభ్యులు ఎల్,సుందరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.మంగమ్మ,అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె.భాగ్యలక్ష్మి,గిరిజన సంఘం నాయకులు బుచ్చిబాబు,విద్యార్థి సంఘం నాయకులు చిన్నారావు,హస్పటల్,పారిశుద్ధ్య కార్మికులు,ఐకెపి కార్మికులు వందలాది మంది పాల్గొన్నారు.

## విజయ్ వైపే అధిష్టానం మొగ్గు

7వ పేజి తరువాయి

వర్గానికి కేటాయించడం రివాజు. టీడీపీ టికెట్టు కోసం కాపు వర్గం నుంచి గట్టి పోటీ ఎదురైనప్పటికీ ప్రజల్లో విజయ్‌కున్న ఇమేజ్ కలిసి వస్తుందని పార్టీ మొగ్గు చూపించినట్లు సమాచారం. స్థానికేతర నాయకుడిని పోటీల్లోకి దించే కంటే స్థానికుడైన విజయ్‌ను బరిలోకి దించితే మంచి మెజార్టీ సాధించవచ్చని అంతర్గత సర్వేల్లో తేలింది. వైసీపీ తరుపున విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ కుమార్తె రమాకుమారి లేదా చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పోటీ చేసే అవకాశముంది. అధికార పార్టీ అభ్యర్థిని ధీటుగా ఎదుర్కొని విజయం సాధించే సత్తా విజయ్‌కు ఉందని స్థానిక నాయకత్వం కూడా నమ్ముతోంది. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ 2009లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ చతురత, సేవా గుణం, పార్టీ పట్ల అంకితభావం లోకేష్‌ను ఆకర్షించేలా చేశాయి. లోకేష్ ప్రోత్సాహంతో విజయ్ అనేక పార్టీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఐటిడిఎ ఇన్‌చార్జిగా ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో విజయ్ ప్రముఖ పాత్ర పోషించారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోను విస్తృతంగా జనంలోకి తీసుకువెళ్లారు. చంద్రబాబు అరెస్టు సమయంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా సోషల్ మీడియాను దగ్గర చేశారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన విజయ్ పార్టీ కార్యకర్తలను నిత్యం అందుబాటులో ఉండే నేతగా పేరు తెచ్చుకున్నారు. వైసీపీ ప్రభుత్వం తండ్రి అయ్యన్నలానే అరెస్టు చేసి వేధింపులకు గురి చేసినా వెరవకుండా జిల్లాలో పార్టీని ముందుకు నడిపించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత అనకాపల్లి లోక్‌సభ నుంచి ఎక్కువసార్లు విజయం సాధించిన పార్టీగా టీడీపీ ఉంది. ఆ పార్టీ తరుపున పెతకంశెట్టి అప్పల నరసింహం (1984), చింతకాయల అయ్యన్న పాత్రుడు ‘(1996), గంటా శ్రీనివాసరావు (1999) పప్పల చలపతిరావు (2004) ముత్తంశెట్టి శ్రీనివాసరావు (2014) ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్ 4 సార్లు, వైసీపీ ఒకసారి విజయం సాధించింది. జనసేనతో కలిసి ఈ సారి బరిలోకి దిగుతున్న టీడీపీ అనకాపల్లిలోక్‌సభ పరిధిలోని అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, పెందుర్తి, యలమంచిలి, మాడుగుల, పాయకరావుపేట, నియోజకవర్గాల్లో బలంగా ఉంది. కార్యకర్తలకు అందుబాటులో ఉండే విజయ్ అభ్యర్థి అయితే టీడీపీ విజయం నల్లేరు మీద నడకేనని పార్టీ శ్రేణులు కూడా ధీమాగా ఉన్నాయి.

## పార్టీలో కష్టపడే వారికి పదవులు ఇవ్వండి

7వ పేజి తరువాయి

జీవీ గంటా బినామీ కాదా అని ప్రశ్నించారు. అటువంటి వ్యక్తికి ఇంకా ఏ విధంగా రేరా ఇస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ గురించి ఏమైనా ఎప్పుడైనా మాట్లాడారా అని ఆయనకు పార్టీతో సంబంధం లేదని అటువంటి వ్యక్తికి పదవులు జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా కట్టబెడతారని ప్రశ్నించారు. ఇప్పటికే ఎంతో మంది పార్టీ నుంచి వెళ్లిపోతున్నారని అటువంటి వారికి పదవులు కట్టబెడితే ఇంకా ఉన్నవాళ్లు కూడా వెళ్లిపోతే ప్రమాదం ఉందని ఆయన జగన్మోహన్ రెడ్డికి తెలిపారు. భూములు దోచి ఎస్ఎఫ్‌టి తక్కువగా చేసి అమ్ముతున్నారని దీని వల్ల నగరంలో బిల్డర్లు ఎంత ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

యలమంచిలి, జనవరి 9, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పోతు రెడ్డిపాలెం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళ వారం ఎంపీపీ బోదుపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు దీర్ఘకాలిక వైద్యం అందక ఇబ్బంది పడుతున్న వారికి ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రెండో విడత ప్రారంభించడం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి వైద్యం కోసమే ఈ కార్యక్రమాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ అప్పలనాయుడు ఏఎంసీ చైర్మన్ బోద్దపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము, రేగుపాలెం సర్పంచ్ మహాలక్ష్మి, వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ వైసిపి పార్టీ నాయకులు మర్రి రాజు గొర్ల వెంకట్ చిన్నం నాయుడు కళా సీతారాం ఎడ్ల వాసు, వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో భార్యభర్తలు మృతి



యలమంచిలి, జనవరి 9, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలిద్దరూ మృతి చెందినట్లు రూరల్ ఇన్చార్జి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఇన్చార్జి ఎస్ఐ రామకృష్ణ తెలియజేసిన వివరాలు ప్రకారం విశాఖపట్నం నుండి స్వగ్రామం కిర్లంపూడికి తల్లిదండ్రులను పలకరించడానికి కారులో ప్రయాణమై వెళ్లి తిరుగు ప్రయాణం విశాఖపట్నంకి బయలుదేరుగా రాత్రి సమయంలో పోతిరెడ్డి పాలెం జంక్షన్ వద్ద బైకును తప్పించబోయి డివైడర్ ఎక్కి ఇటుపక్క మార్గంలోకి కార్ రావడంతో లారీ బలంగా ఢీకొనడంతోటే సంఘటన స్థలంలో భార్యాభర్తలిద్దరూ మృతి చెందినట్లు తెలిపారు. మృతులు ఏనుగు దొరబాబు(53), ఏనుగు నేలవేణి(48) మృతుల కుమారుడు సూరజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ గఫూర్. రూరల్ ఇన్చార్జి ఎస్ఐ రామకృష్ణ వద్ద నుండి వివరాలను అడిగి తెలుసుకుని పోతిరెడ్డి పాలెం జంక్షన్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి...



పీఎం పాలెం, జనవరి 9,ప్రభాతవార్త

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఆర్.తాళ్లవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల లక్ష్మీపురం సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష ఫోల్డర్, కేస్ షీట్‌లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియచేశారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలియచేస్తారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలియచేసారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మొత్తం 605 శిబిరాలు జూన్ నెలాఖరు వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిన్న రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్స్, వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు అరుణిమ సింగ్ వారి బృందం మధురవాడ, ఆనందపురం, ఆర్.తాళ్లవలస, పెదగంట్యాడ, కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో సందర్శించి పేషెంట్ ఫీడ్ బ్యాక్ సిస్టం, ఎన్‌సిడి, ఆరోగ్యశ్రీ అవగాహనా సదస్సులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించి డిఎంహెచ్‌వోతో సంభాషించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## 5వ వార్డు అభివృద్ధికి సహకరించండి

### వార్డు ప్రజలకు మౌళిక వసతుల కల్పన, చెరువుల అభివృద్ధి తక్షణం నిర్వహించండి...

### -జీవీఎంసీ కౌన్సిల్ (బడ్జెట్) సమావేశంలో జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారికి వినతిపత్రం అందించిన 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత

పీఎం పాలెం, జనవరి 9, ప్రభాతవార్త



మంగళవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లిహేమలత 5వ వార్డ్ అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారిను కోరారు. ముఖ్యంగా జీవీఎంసీ జోన్-2 పరిధిలో గల చెరువులలో 5వ వార్డుకు చెందిన సర్వే నెంబర్ 61లోని బొట్టవానిపాలెం వెంపల చెరువు, సర్వే నెంబర్ 65లోని నగరంపాలెం రాళ్ల చెరువులు ఒకప్పుడు ప్రజలకు, పంట పొలాలకు స్వచ్ఛమైన నీరు అందించేవి. కానీ ఎన్నో ఏళ్లుగా పునరుద్ధరణకు నోచుకోకపోవడం వలన నీటి సామ ర్థ్యం తగ్గిపోయి కళావిహీనంగా మారాయి. కావున తమరు మరొకమారు మా అభ్యర్ధనను పరిశీలించి త్వరితగతిన పునరుద్ధరణ పనులు జరిగేలా తగుచర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మొల్లిహేమలత కోరారు. దీర్ఘకాలిక సమస్యలైనా రాజీవ్ గృహకల్ప, జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీలలో దశాబ్దాలుగా ఉన్నటువంటి యూజీడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అయ్యప్పనగర్ త్రాగునీటి ప్రాజెక్టులో భాగంగా వికలాంగుల కాలనీ, కార్పెంటర్స్ కాలనీ, స్వయంకృషి నగర్ తదితర కొండవాలు ప్రాంతాలలో త్రాగునీటి పైప్లైన్‌లు వేయమని, వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చేతిపంపు బోర్లు మంజూరు చేయమని, మారికవలస నుండి ఓజోన్ వ్యాలీ కాలనీకి వెళ్లే రహదారి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని, రెండు దశాబ్దాల క్రితం ఏర్పడిన అయోధ్యనగర్ కాలనీకి మౌలిక వసతులు కల్పన, తుఫాన్ విపత్తుల నుండి రక్షణకు కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడ, మెట్ల మార్గాలు నిర్మించమని తదితర అంశాలపై మేయర్‌కు వివరించి వినతపత్రం అందించారు. ఈసమస్యపై శాశ్వత పరిష్కారాన్ని చూపాలని కార్పొరేటర్ కోరారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మాధవధార, జనవరి 9, ప్రభాతవార్త


స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల లో సంక్రాంతి సంబరాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గణపతి, బొమ్మల కొలువు దగ్గర దీపారాధన చేసి కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు ప్రారంభించారు. తరువాత గంగిరెద్దులు ఆడించడం, హరిదాసులు గీతాలు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేయడం, సంక్రాంతి పొంగల్‌ను వండటం, తెలుగు అబ్బాయి, తెలుగు అమ్మాయి పోటీలు, భోగీ మంటలు, చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోయటం, సాంప్రదాయ పిండివంటలు ప్రదర్శన ఇలా అనేకరకాల కార్యక్రమాలను తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహించటం జరిగింది. విద్యార్థులందరూ ఈ సంబరాలకు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చారు. తరువాత విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు పాటలు పాడి, నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సాయి దేవమణి, ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి, ఎం.ఉదయ్ కిరణ్, ఎన్‌సిసి ఆఫీసర్ బి.సూరపునాయుడు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభను వెలికితీయటానికే ఆడుదాం ఆంధ్ర ఆటలు



వి.ఆర్.పురం, జనవరి 9, ప్రభాతవార్త

మారుమూల గ్రామాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయటానికే, రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని పలువు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం వి.ఆర్.పురం జూనియర్ కాలేజి మైదానంలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ పోటీలను స్థానిక ప్రజా ప్రతనిధులు ప్రారంభించారు. తొలిరోజు రామవరం సచివాలయం నుండి ఒక జట్టు, వి.ఆర్. పురం నుండి మరో జట్టు తలపడ్డాయి. కార్యక్రమంలో రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ రత్నకుమారి, వి.ఆర్.పురం ఉప సర్పంచ్ కోట్ల శ్రీను, జెసిఎస్ మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, ఎస్.సి, ఎస్ టి డివిజన్ సభ్యులు చిక్కాల బాలకృష్ణ, వడ్డిగూడెం సచివాలయం కన్వీనర్ ముత్యాల శ్రీధర్ సుమన్, రేఖపల్లి సచివాలయం కన్వీనర్ ఎం కన్నారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా మన్యం టైగర్ కెవి రమణ వర్ధంతి

వి.ఆర్.పురం, జనవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రం వి.ఆర్.పురం రాజీవ్ సెంటర్‌లో మంగళవారం మన్యం టైగర్ స్వర్గీయ కెవి రమణ 16.వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేని లీల కృష్ణ (నాగేంద్రప్రసాద్) కెవి రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కెవి రమణ తన జీవిత కాలంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఎనలేని సేవలు చేసి ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లాలో కెవి రమణ మన్యం టైగర్‌గా పేరు ప్రఖ్యాతాలు సాధించి ఉన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో, ఆంధ్రా రాజకీయాల సమీకరణాలు మారు తున్నాయి. మండలంలో కాంగ్రెస్ నాయకులు తమ దివంగత ప్రియతమ నేతలను స్మరించుకుంటు, పార్టీ కార్యక్రమాల్లో జోష్ పెంచుతున్నారు. ఇందులో భాగంగా పార్టీ శ్రేణులు మన్యం టైగర్ కెవి రమణ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌డి సర్ఫరాజ్, ఆ పార్టీ మండల కార్యదర్శి కుంజా రమేష్, నాయకులు కడుపు సత్యనారాయణ, ఎం.నాగు, సాయి బాబా, దుర్గరావు, సమ్మక్క, సావిత్రమ్మ, కార్యకర్తలు కెవి రమణ అభిమానులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై ఆదిదేవుని తిరువీధి సేవ



నక్కపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అశ్వ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్ కు ఆలయ అర్చక స్వామి సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు అభిషేకములు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరకూ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి ఉపాయములలోనూ అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పీసపాటి వేంకట శేషాచార్యులు భాగవతం గోపాలాచార్యులు సందారి వెంకట రాజగోపాల్ ఆచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమములు పూర్తి చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అశ్వ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకి వాహనముపైన అధిష్టింపచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి ప్రతీక్షలో భాగంగా అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావై లోని ఒరుత్తి మగనాయ్ ప్పిరన్ద 25వ పాశురమతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాద వినియోగము జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గురవయ్య గ్రామానికి చెందిన రేవటి సింగరాచార్యులు నున్న సుభాష్ నక్కపల్లి గ్రామానికి చెందిన శ్రీ వైష్ణవ గోష్టి సభ్యులు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్ర ఉన్న నాయకుడు



నక్కపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఊహించని పథకాల ప్రవేశపెట్టి ఆర్థికంగా ఏ కుటుంబం చితికి పోకుండా బలోపేతం అయ్యేటట్టు కృషిచేసిన ఆయనకు ఒక చరిత్ర ఉందని ఆ చరిత్ర ప్రజలకు తెలుసని అదే మరోసారి ముఖ్యమంత్రి చేస్తాదని పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద వైకాపా శ్రేణులు సంబరాలు నిర్వహించారు.



ఎక్కడికి వచ్చిన ఆయనకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జగన్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024 సంవత్సరంలో మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎవరు ఎన్ని దొడ్డిదారులు తొక్కిన ఆయనే ముఖ్యమంత్రి అవుతారని పేద ప్రజల ఆయన పక్షాన ఉన్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కంబాల జోగులును రామకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, సర్పంచులు ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, కొల్లాటి పార్వతి, బుజ్జి, తోట సత్తిబాబు, సాదిరెడ్డి శ్రీను, సురేష్ వర్మ, తల్లా భార్గవ్, నేతల ఐరు రత్నకుమారి, మండల వైకాపా నాయకులు వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మ కల్యాన్, ముద్ద శ్రీను, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, గొర్ల గోవింద, మన బాలు తాతారావు, వెదుళ్ళ రమణ, కాకర వెంకట్రావు, దేవరపు వెంకట సత్యవ్య, కొలనాటి నానాజీ, రోకల శ్రీను, వైదిశెట్టి, జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, మామిడి వరహాలు, మహేష్, మాడెం రాజు తదితరులు ఉన్నారు.

## వాలంటీర్లు అభినందనలు...



నక్కపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్యపేట సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వార్డు వాలంటీర్లు ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ వేసుకోవడంతో అక్కడ ఒక కార్యక్రమానికి వచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు వారిని అభినందించారు. ఇటువంటి ఆలోచన ఎవరికి కలిగిందని తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ శ్రీనివాసరావు లతోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జడ్పీటిసి గోసల కాసులమ్మ తోపాటు పలువురు అడగ్గా మా సొంత నిర్ణయం అని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేకమైన డ్రెస్ కోడ్ కు ఎంత ఖర్చయిందని తెలుసుకున్న జడ్పీటిసి వారి ఖర్చులు భరిస్తానని వారికి తెలిపారు.

## రాజకీయ పార్టీలతో ఆర్వో సమావేశం...



నక్కపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీలతో పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి మంగళవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమావేశం అయ్యారు. ఓటరు జాబితా సవరణ ఒక పోలింగ్ కేంద్రంలో కుటుంబంతో ఓటు వినియోగించుకున్నట్లు జాబితాలో వారి పేర్లు ఉండేటట్లు తదితర విషయాలపై చర్చించారు. తహశీల్దార్ అంబేద్కర్ అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం జరిగిన సమావేశంలో వైకాపా పార్టీ తరఫున జడ్పీటిసి కాకర దేవి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, కొణతాల శ్రీను, టిడిపి తరఫున మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జానకి శ్రీనుతో పాటు తహశీల్దార్లు జయప్రకాష్ ఉప తాసిల్దార్ ఎం.వి నిరంజ, ఎన్నికల డీటీ తాతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప ఉన్నారు.

## ప్రజా సంకల్పయాత్ర ఓ ప్రభంజనం : పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు,జనవరి9,ప్రభాతవార్త

ప్రజా సంకల్పయాత్ర నేటి ప్రజా సంక్షేమ పాలన స్థాపన కు నాంది అని అది ఒక ప్రభంజనమని పాడేరు శాసన సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంటు సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ముగింపు నేటికీ ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం పాడేరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేడు పేద ప్రజల పక్షాన పాదయాత్ర చేసి ప్రతి సమస్యను తెలుసుకొని వాటిని మేనిఫెస్టో రూపంలో తీసుకొచ్చిన సంక్షేమ పాలన అందించేందుకు ఈ ప్రజాసంకల్పయాత్ర ఓ నాంది అని తెలిపారు. ఆ మహనేత ఆశయ సాధన దిశగా ఈ రోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి దాని తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర కే ప్రజాదరణ లభించిందని చారిత్రక అంశాలుగా మిగిలాయని ఆమె పేర్కొన్నారు. నాడు ప్రజాసంకల్పయాత్రలో తెలుసుకున్న ప్రతి సమస్యను మేనిఫెస్టో రూపంలో పొందుపరిచి ఆ హామీలను 100% నెరవేర్చినటువంటి ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు గాని అల్లూరి సీతారామరాజు పేరిట జిల్లా ఏర్పాటు గాని విద్య, వైద్యరంగంలో తీసుకువచ్చిన మార్పులను గాని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సౌకర్యం ఏర్పాటు చేయడం గాని ఇంటింటికి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం వంటివి అటువంటివన్నీ కూడా ఆరోజు పాదయాత్రలో తెలుసుకున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఆమె పునరుద్ఘాటించారు. గిరిజనులకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ పునరుద్ధరించుకునేందుకు సార్వత్రిక ఎన్నికల కోసం గిరిజన ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి పాడేరు సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఏపీ ఎంపీ వైర్మన్ కూతంగి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరగం దశమూర్తి, సర్పంచులు వంతాల రాంబాబు, వంతల బొంజు బాబు, గల్లేలి లింగ మూర్తి, సోమల లక్ష్మణరావు, వంతల నరేష్, గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీలు కొత్తూరు నరసింహమూర్తి, లకే రామకృష్ణ పాత్రుడు, సల్లా చిట్టెమ్మ, ముదిలి సత్యనారాయణ, గబాడ సన్యాసిరావు, కూడా చిన్నారావు, దోసూరి సన్యాసిరావు, సీనియర్ నాయకులు మోద బాబురావు, మినుముల కన్నాపాత్రుడు, కోడా సుశీల, లకే సత్యవతి, సమరెడ్డి ఊర్వశి రాణి, కోటేశ్వరరావు రత్నాబాయి, సప్పి అర్జున్, చిన్ని కుమారి బోడిగి పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సంఘాల నేతలు అరెస్టులు... ఉద్యమం ఆగదంటూ నినాదాలు



రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగిలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీలు, ప్రజాసంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తులపై విడుదల చేసారు. ప్రభుత్వం ఉక్కుపాదంతో కార్మికులను అణిచివేయాలని చూస్తే ఉద్యమం ఆగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు, అంగన్వాడి యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారిలు అన్నారు. 29వ రోజు సమ్మె కొనసాగింది. అంగన్వడీలు మంగళవారం రాజవొమ్మంగిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం,రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు,. ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేశారు. పోలీసులు అంగన్వాడీలను సిఐటియు, గిరిజన సంఘం డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో కార్మికులు పోలీస్ స్టేషన్ లోనే బైఠాయించారు. జైలు భరో కార్యక్రమం చేపట్టి, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని లేని పక్షంలో ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అంగన్వాడీల సమ్మెకు టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మద్దతు తెలిపారు, ప్రభుత్వ వైఖరిని అయన దుయ్యబట్టారు. ఈ కె. సూరిబాబు, కె.జగన్నాథం పుట్టా రామరాజు, టి.శ్రీనివాస్, ఎల్ సత్యవతి, నూకరత్నం,కె లక్ష్మీ, చిన్న మ్ములు, రమణి, రమణ,రత్నం,రాజేశ్వరి,మంగ, రాధ, భవాని, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డుల ప్రయోజనాలపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించాలి



హుకుంపేట, జనవరి 9, ప్రభాతవార్త

ఆయుష్మాన్ భారత్ కార్డుల ప్రయోజనాలపై గిరిజన గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. మంగళవారం భీమవరం పంచాయితీ గుమ్మడి గుండువ గ్రామంలో జరుగుతున్న ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పివిటిజి కుటుంబానికి ఆయుష్మాన్ భారత్ కార్డులను అందించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డుల ప్రయోజనాలుపై గిరిజనులకు అవగాహన ఉండాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు కలిగిన వారికి ప్రభుత్వం రూ.5 లక్షల విలువైన వైద్య సహాయాన్ని ఉచితంగా అందిస్తుందని చెప్పారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు ఆయు ష్మాన్ భారత్ కార్డులను వినియోగిం చుకుని వైద్య సహాయం పొందాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్లు, తాగునీటి సదుపాయాలు, రహదారులు, విద్యుత్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రధాన మంత్రి ఉజ్వల్ పథకంలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తామని ఆయన తెలి పారు. ఇల్లు నిర్మిం చుకునే వారికి రూ.2 లక్షల 39వేలు ప్రభుత్వం మంజూరు చేస్తోందని అన్నారు. భీమవరం పంచాయతీలో 24 మందికి ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందరికీ పొడుప ట్టాలు ఉన్నాయా, రైతు భరోసా వస్తుందా అని అడిగి తెలుసుకు న్నారు. రైతు భరోసా రాణి వారికి రైతు భరోసా అందిస్తామని సంబంధి త జాబితా సిద్ధం చేయాలని రెవె న్యూ శాఖ అధికారులను ఆదేశించా రు. ఏజెన్సీలో మేనరికపు వివాహాల వలన సికిల్ సెల్ అనీమియా వస్తోం దని 40 ఏళ్లు లోపు వారికి సికిల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహిస్తా రని చెప్పారు. సికిల్ సెల్ అనీమి యా బాధితులకు ప్రభుత్వం రూ.10వేలు పెన్షన్ అందిస్తుందని చెప్పారు. భీమవరం గ్రామం నుండి కాలినడకని వెళ్లి గుమ్మడి గండువ గ్రామాకి చేరుకు న్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో పరిశీలించి మరమత్తులు చేస్తామని చెప్పారు. ఎంపీడీవో వెంకటరావు, గృహనిర్మాణ శాఖ ఎఈ గౌరీ శంకరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా పార్టీ నాయకులతో గిరిజన ప్రాంత ప్రజల మనుగడ నిర్వీర్యం



హుకుంపేట, జనవరి 9, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లో ప్రజల మనుగడ వైకాపా పార్టీ నాయకులతో నిర్వీర్యం అవుతుందని జనసేన మండల నాయకులు కోటేశ్వరరావు, చిరంజీవిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలో పట్టం పంచాయతీ డాబవల స గ్రామంలో సమావేశం నిర్వహించి అనంతరం ఆగ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి యువకులు పార్టీలోకి చేరటంతో జనసేన నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నేటి నాయకులు గిరిజన సంపద కోల్లకోట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో తెలిసి తెలియక చేసిన పని మూలంగా నేడు రాష్ట్రంలో పాటు గిరిజన ప్రాంతం తీవ్రంగా నష్టాపోయి అభివృద్ధి దూరం అయ్యామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేస్తే కడప రౌడిఈజం పూర్తి స్థాయిలో చూపిస్తాడని దీనిని గుర్తించి జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయం రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్యలకు వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం చేతకాని తనం అన్నారు. ఈకార్యక్రమంలో రమేష్ లక్ష్మణ్, సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో విషాదం.... ఇద్దరు మృతి......

రంపచోడవరం, జనవరి 9 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహార యాత్రకు వచ్చిన నలుగురిలో ఇద్దరు ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు. మృతులు మహమ్మద్ జబ్బిర్ (18) సుభార్జిని (17)వీరు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. సెలవులు చివరి రోజు కావడంతో స్నేహితులతో కలిసి వచ్చినట్టు తోటి స్నేహితులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టంకి రంపచోడవరం ఏరియా ఆసుపత్రి తరలించారు. సిఐ వాస వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.

## సర్పంచ్ బొజ్జయ్య ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల పంపిణీ



రంపచోడవరం, జనవరి 9, ప్రభాతవార్త

స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో సామాజిక సమతా సంకల్ప సాధికార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా డా.బి.ఆర్ అంబేద్కర్ వారి చిత్రపటమునకు పూలమాలలతో అలంకరించి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ మంగా బొజ్జయ్య మాట్లాడుతూ ఈ నెల 19న విజయవాడలో ముఖ్యమంత్రి డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కలదు సదరు కార్యక్రమం పురస్కరించుకొని అవగాహన సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం సదరు కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ చేయడం జరిగింది. కొత్తగా మంజూరైనటువంటి 5 లక్షల నుండి 25 లక్షలకు పెరిగినటువంటి 524 ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిసెట్టి బాలాకృష్ణ, ఎంపీటీసీ ఉలవ లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజావలి, వైసిపి జిల్లామహిళా అధ్యక్షురాలు కాపారపు రూతు, వైసిపి నాయకులు దండంగి సింహాద్రి షేక్ ఇబ్రహీం వార్డ్ మెంబర్ కప్పల వెంకట్రావు, ఈవో పీఆర్డీ జాన్ మిల్టన్ పాల్గొన్నారు.

## అలరించిన సంక్రాంతి సంబరాలు

గాజువాక,జనవరి 9,ప్రభాతవార్త



స్థానిక క్రాంతి నగర్‌లోని శ్రీ సాయి లత పాఠశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఎగ్జిబిషన్‌ను జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తూ సంక్రాంతిని ప్రతిబింబించే విధంగా ఎగ్జిబిషన్‌లను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ మొదలగు పండుగలలోని విషయాలను తెలియజేస్తూ వివిధ రకాల నమూనాలను తయారుచేసి ఎగ్జిబిషన్‌లో ఉంచారు. ప్రదర్శన ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల కరస్పాండెంట్ వై.రామ్‌లాల్ మిత్ర మాట్లాడుతూ మన సంస్కృతిని గురించి, పండుగల విశిష్టతను గురించి చిన్నారులకు పాఠశాల స్థాయిలోనే అవగాహన ఏర్పరచడం కోసం ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ కె.శైలజ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి అనేక రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారని వారంతా అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్దసంఖ్యలో తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## జనసేనలో చేరిన 30 వైసిపి కుటుంబాలు




నర్సీపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం యరకన్నపాలెం గ్రామానికి చెందిన 30 వైసిపి కుటుంబాలు మంగళవారం రుత్తల వాసు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా యరకన్నపాలెంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్య చంద్ర వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ వైసిపి ప్రజావ్యతిరేక పాలనపై విసుగుచెంది జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీలో వైసిపి నాయకుల చేరికలు కొనసాగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరెన్ని చేరికలు పెరుగుతాయన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. పార్టీలో చేరిక వారు పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి నాయకుల అహంకార చర్యలకు విస్తుపోయి పార్టీలో చేరామన్నారు. హౌసింగ్ పేమెంట్లు రాకుండా వైసిపి నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో హౌసింగ్ పేమెంట్లు, చేయూత వంటి వాటి కోసం కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని చెప్పారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, నర్సీపట్నం రూరల్ నాయకులు బంగారు నాయుడు, నాతవరం మండల సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు క్రమంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, జనవరి 9, ప్రభాతవార్త



గర్భిణీలు క్రమంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత్ మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీ 9 నెలల కాలంలో ఒకసారైనా అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలి అన్నారు. క్రమంగా పరీక్షలు చేయించుకుని, రక్తహీనత కలిగిన గర్భిణీలు వైద్యాధికారి చూసిన విధంగా మందులు వేసుకోవాలన్నారు. ప్రమాదకర ప్రసవాలుగా గుర్తించిన గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలన్నారు. గర్భిణీలు ప్రసవ సమయానికి ఐదు రోజులు ముందుగానే ఆసుపత్రిలో చేరాలన్నారు. చింతపల్లిలో ఉన్న గర్భిణుల వసతి గృహాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి, ఎంఎల్‌హెచ్ పి,ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నిందించే నైతిక హక్కు ఎమ్మెల్యే గణబాబుకు లేదు

### నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు



గాజువాక, జనవరి 9,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గణబాబు విరుచుకుపడడం సబబు కాదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నిందించే నైతిక హక్కు గణబాబుకు లేదని విశాఖ నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే గణబాబు మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలకు స్పందించిన పత్నిరావు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారు లబ్ధి పొందుతున్నారని నవరత్నాల పేరిట పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని పూర్తి శాతంగా అందరికీ అందుతున్నాయని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వైకాపా పాలనలో ఎంత అభివృద్ధి చెందిందో నియోజకవర్గ ప్రజలకు తెలుసునని గత రెండు సంవత్సరాల క్రితం కరోనా విపత్తు సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అండగా ఉండి పలు వైద్య సేవలు అందే విధంగా అధికారులను అప్రమత్తం చేశారని ఆ సమయంలో పశ్చిమ లో ప్రతి ఒక్క నాయకునికి బాధ్యతలు అప్పగించి ప్రజలకు సేవలు అందించే ప్రక్రియ చేపట్టారని దీనిలో నేనే స్వయంగా చాలా మంది వద్దకు వెళ్లి వారికి వైద్య సేవలు అందించానని అదే సమయంలో ఎమ్మెల్యేగా గణబాబు ఉండి ఏమి చేశారని కనీసం నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు కనుక్కో లేని పరిస్థితుల్లో ఇంట్లోనే ఉండిపోయిన గణబాబు ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిని నిందించడం సరికాదని పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు అక్కడే వదిలేసి ఎమ్మెల్యేగా కొనసాగడమే తప్ప పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం హయాంలో పశ్చిమ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి జరిగిందని ఆయన ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి అంతా జరిగిందని ఈసారి జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బంగపాటు తప్పదని పశ్చిమ నియోజకవర్గంలో గెలుపు సాధించి పార్టీ జెండా వైసీపీ జెండా ఎగురవేస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే ఆయన గెలిపిస్తాయని రానున్న ఎన్నికల్లో వన్ సైడ్ వార్‌గా వైకాపా విజయం తప్పదని ఆయన గంటాపదంగా చెప్పారు.

## సారా తయారీ స్థావరాలపై దాడులు



నర్సీపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

నర్సీపట్నం రూరల్ ఎస్సై ధనుంజయనాయుడు మంగళవారం సారా తయారీ స్థావరాలపై దాడులు చేపట్టారు. మండలంలోని గురందొరపాలెం గ్రామ శివారులో నాటుసారా తయారీ కేంద్రాలపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సారా తయారీకి ఉపయోగించే 800 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేశారు. ఎస్సై మాట్లాడుతూ సారా నిర్మూలనకు ప్రత్యేక దృష్టిసారించామన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



నర్సీపట్నం,జనవరి 9, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామానికి చెందిన సుర్ల రవి 2021లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతని కుటుంబానికి 3లక్షల చెక్కును అందించారు. అలాగే నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి థెరిస్సా కాలనీకు చెందిన సరపాక దేవి కుమార్తె సరపాక రేవతి ఉడుకుతున్న అన్నంలో పడి ఒళ్ళంతా కాలి తీవ్రమైన గాయాలతో చికిత్స పొందింది. వారి కుటుంబానికి రూ.2లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎం జగన్‌కు ఎమ్మెల్యే గణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పురందేశ్వరి దృష్టికి ఆదివాసి ఉద్యోగ, ప్రజా సమస్యలు

అరకులోయ, జనవరి 9, ప్రభాతవార్త



అరకులోయ పర్యటనకు విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి ఆదివాసి ఉద్యోగ, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అల్లూరి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం తీసుకువెళ్లి పరిష్కరించమని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, అసోసియేట్ అధ్యక్షుడు ఎం ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఆర్ అనిల్ కుమార్, ఉప కోశాధికారి వి.కొండల రావు విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసి ఉద్యోగులు, గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పరందేశ్వరి దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. షెడ్యూల్ ప్రాంతాల్లో శతశాతం ఉద్యోగ అవకాశాలు స్థానిక ఆదివాసీలకే కల్పించే ఉద్యోగ నియామక చట్టం తీసుకురావాలని, ఆదివాసీ రక్షణ చట్టాలు ఒకటి బై డెబ్బై, పీసా చట్టాలను పూర్తిస్థాయిగా అమలు చేయాలని, బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని సంస్థలను పరిష్కరించాలని బిజెపి నేత పురందేశ్వరికి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘం సభ్యులు డి బుచ్చేశ్వరరావు, కె మాలయ్య, ఆర్ కామరాజు, పి తిరుపతిరావు, మాధవరావు, ఎం శ్రీను, ఎం శోభన్, ఎస్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన న్యాయవాది అవులూరి....



ఎటపాక, జనవరి 9, ప్రభాతవార్త

మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అవులూరి సత్యనారాయణ సర్పంచ్ గుండి సీతా లక్ష్మి ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి అధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ అనంత బాబు సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీలో ఎంతో చురుకుగా పార్టీ కార్యకలాపాలు చేసినప్పటికీ ఆ పార్టీలో సరైన గుర్తింపు లేదని వైసీపీ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ కార్యాచరణ, ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ఇంకా అనేక పథకాలు నచ్చి అందులో చేరాను అని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నూట డెబ్బై ఐదు సీట్లు సాధించి జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆయన కోరారు.

## పిసిసి అధ్యక్షులను కలిసిన కాంగ్రెస్ నాయకులు...

పాయకరావుపేట/నక్కపల్లి, జనవరి 9, ప్రభాతవార్త



పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ను పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సాయంత్రం పాయకరావుపేట వై జంక్షన్ వద్ద కలిశారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ నాయకత్వంలో రుద్రరాజును సత్కరించారు. శంకర్‌తో పాటు పార్టీ నాయకులు ప్రగడ చక్కరావు, నీలి అశోక్, గణేష్ మారుతి చక్రవర్తి, అప్పలరాజు, జిల్లా కార్యదర్శి చింతకాయల సింహాద్రి తదితరులు ఉన్నారు.



## భూముల రీసర్వేపై తహశీల్దార్ సమీక్ష ...

నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే విషయమై మండలంలోని చందనాడ గ్రామ రెవెన్యూ పరిధిలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రైతులు ఎటువంటి సందేహాలు ఉన్న తెలియజేయవచ్చని సర్వేపైన ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తగాదాలున్న రాతపూర్వకంగా తెలియజేయవచ్చని సూచించారు. సర్పంచ్ తల్లా రోహిణి, భార్గవ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపీటీసీ గంట తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## జానకయ్య పేటలో జగనన్న సురక్ష....

నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం గుడిచర్ల పీహెచ్సీ, పెనుగొల్లు పిహెచ్సి వైద్యులు సారథ్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. పలు వైద్య పరీక్షలు నిర్వహించి శిబిరానికి వచ్చిన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ వి.శ్రీనివాసరావు, జడ్పిటిసి గోసల కాసులమ్మ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మామిడి బాబ్జి, సత్తిబాబు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



మండలంలోని సిహెచ్ఎల్ పురంలో నూతనంగా పెంచిన పింఛన్ సొమ్మును సర్పంచ్ కర్రీ రాజబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. జడ్పిటిసి గోసల కాసులమ్మ, పొడగట్ల పాపారావు, గంట తిరుపతిరావు తదితరులు ఉన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)




# రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సిఎం జగన్‌దే

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 9, (ప్రభాతవార్త):** రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఆయనకు పాలన సాగించి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఖాళీ లేనందున తక్షణం పదవి నుంచి పాలన తప్పుకుని ఆ పార్టీలో సీనియర్ నాయకులు బొత్సా సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సిఎం పదవి అప్పగిస్తే మేలని రామకృష్ణ వ్యాఖ్యానించారు. రాష్ట్ర రైతు మహాసభల్లో పాల్గొనేందుకు మంగళవారం రాజమహేంద్రవరం వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ రివర్‌బే ఆహ్వానం ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక వైపు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే మరోకవైపు ఉద్యోగులు, కార్మికులు ఆందోళనలకు సిద్ధమవుతున్నారన్నారు. వారి సమస్యలపై చర్చించాల్సిన సిఎం జగన్మోహనరెడ్డి వైసిపి అధ్యక్షుడిగా ఎమ్మెల్యేలు, ఎంపిలను బదిలీ చేసే పనిలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయన తక్షణం పదవి నుంచి తప్పుకుని సీనియర్ మంత్రులు బొత్స, పెద్దిరెడ్డిలో ఎవరికైనా పదవి అప్పగిస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగైనా కనీసం వారి సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. రుషికొండను బోడి గుండు చేసి సీఎం కార్యాలయం పేరుతో 451 కోట్లతో భవనాలు కడుతున్న జగన్‌కు అంగన్వాడీలకు వేతనాలు పెంచడానికి డబ్బులు లేవా అని ప్రశ్నించారు. అసలైన పెత్తందారు ఆయనేనని, ప్రభుత్వ సొమ్మును దుబారా చేస్తూ 11 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు రాష్ట్రంలో పాలన కంటే మళ్ళీ అధికారంలోకి రావడానికి పార్టీలో ఎమ్మెల్యేలను మార్చడం పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న జగన్‌కు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని, రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న ప్రధాని మోడీకి రామాలయం ప్రారంభించే అర్హత లేదని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, స్థానిక నాయకులు కూండ్రపు రాంబాబు, వంగమూరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌పిఎస్ రద్దు చేసేవరకు పోరాటం ఆగదు

## - కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రైల్వే కార్మికుల పోరుబాట



ఎన్ఎస్‌పిను రద్దు చయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రైల్వే కార్మికులు

**గుంతకల్లు రైల్వే, జనవరి 9 ప్రభాతవార్త** జాతీయ పెన్షన్‌పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రైల్వేకార్మికులు పోరుబాట పట్టారు. జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి, పాతపెన్షన్ పథకాన్ని తక్షణం పునరుద్దరించాలనే ఏకైక ఎజెండాతో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులపాటు రైల్వే కార్యాలయాలు, వర్క్‌షాపులు, డిపోలు, రైల్వేస్టేషన్ల ఎదుట, రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని పాత పెన్షన్ పథకం పునరుద్దరణ జాతీయ ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, జోనల్ సహాయ కార్యదర్శి భరణ్ భాను ప్రసాద్‌ల ఆదేశాల మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని 25 బ్రాంచిలలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి పాతపెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రస్తుతం మూడు రోజులపాటు రిలే దీక్షలు ప్రారంభించామని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం దిగిరాని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎస్ మల్లిఖార్జున డివిజన్, సిడబ్ల్యుసి సభ్యుడు కుళ్లాయప్ప, ఆయా బ్రాంచీల కార్యదర్శులు సుభానుల్లా, అప్పారావు, టిఎంకె జోసేఫ్, లక్ష్మినారాయణ, బాలకృష్ణ, అమృత్ రాజ్, శ్రీరామ్‌కుమార్, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిల నుంచి అధిక సంఖ్యలో సంఘ్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 10కోట్లకు పైగా ఉజ్వల్ గ్యాస్‌కనెక్షన్‌లు మంజూరు : కేంద్రమంత్రి శ్రీపాదయశోద నాయక్


ఆయుష్మాన్ భారత్ కార్డును అందచేస్తున్న కేంద్రమంత్రి నాయక్

విజయవాడ(గన్నవరం), జనవరి 9, ప్రభాతవార్త : మహిళల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా మహిళలకు పొగపొయ్యిల నుండి విముక్తి కల్పించేందుకు దేశవ్యాప్తంగా 10కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు చేసినట్లు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖామంత్రి శ్రీపాదయశోదనాయక్ పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మహిళల గౌరవానికి రక్షణ కల్పించేందుకు కేంద్రప్రభుత్వ నిధులతో దేశవ్యాప్తంగా 12కోట్ల మరుగుదొడ్లు నిర్మించినట్లు చెప్పారు. ప్రధానమంత్రి మహిళా వందనం పథకం కింద ప్రసూతి సెలవులు 26వారాలకు పెంచామని చెప్పారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ కొత్తగా 19విశ్వవిద్యాలయాలు, 7ట్రిపుల్ ఐటిలు నిర్మాణం మొదలైందన్నారు. ప్రస్తుతం మన దేశం ఆర్థిక అభివృద్ధిలో 5వస్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని మోడీ కృషిచేస్తున్నట్లు వివరించారు. సంక్షేమపథకాలు పేదప్రజలకు అందించేందుకు సంకల్పయాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు. జలజీవన్‌మిషన్ అమలులో నూరుశాతం ఫలితాలు సాధించి, ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసిన గుడ్లవల్లేరు సర్పంచ్ వర్ధాల లక్ష్మణరావు, యోగశిక్షకులు సుధారాణి, రోప్‌స్కిప్పింగ్‌లో ప్రతిభ చూపిన ఉమామహేశ్వరులను మంత్రి ఈసందర్భంగా సత్కరించారు. ఈసందర్భంగా ఉజ్వల్ గ్యాస్‌కనెక్షన్‌లు, ఆయుష్మాన్‌భారత్ కార్డులను మంత్రి చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సంకల్పయాత్ర జిల్లాప్రభారి ఐఏఎస్ అధికారి యం.రామచంద్రుడు, గుడివాడ ఆర్డీఓ పద్మావతి, డియంహెచ్ఓ డాక్టర్ గీతాబాయ్, ఆరోగ్యశ్రీ జిల్లాకోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, జిల్లావ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎపి విఆర్వోస్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

**విజయవాడ, జనవరి 9, ప్రభాతువార్త' :** రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు రాష్ట్ర సచివాలయంలో ఆయన చాంబర్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం (విఆర్వో) నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన సంఘం రాష్ట్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ క్రమంలో విఆర్వోల ఇతర సమస్యలపై చర్చించి వెంటనే విఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు రేషియో మరియు వన్‌టైమ్ సెటిల్మెంట్ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని, అదే క్రమంలో కామన్ డివివో ఫైల్ విషయంలో చర్యలు తీసుకొని, సర్వే ఎగ్జామ్స్‌లో ఫెయిలైన గ్రేడ్-2 విఆర్వోల విషయంలో కూడా చర్యలు తీసుకుని అందరికి ప్రొబిషన్ డిక్లేర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు, రాష్ట్ర ఉపాధ్యఓఉలు మిరియాల లక్ష్మీనారాయణ, వి ప్రసన్నలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ అనూష, చైతన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సైకోను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

## - ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను పిడిగుద్దులు గుద్దుతున్నాడు

## - ఆళ్లగడ్డలో సభలో చంద్రబాబు



**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధి చేత కానీ ముఖ్యమంత్రిని సాగనంపే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈసభలో జనాల ఆవేశాన్ని చూస్తుంటే త్వరలోనే సాగనంపే విధంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని శోభా, భూమా నాగిరెడ్డి ఘాట్ సమీపంలో రా...కదలిరా..తెలుగుదేశం పిలుస్తోంది రా.. మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఆళ్లగడ్డలో ఇటువంటి సభ నిర్వహించి 25సంవత్సరాలు పైగా అయిందని రా..కదలిరా...తెలుగుదేశం పిలుస్తోందిరా అనే ఒక్కమాటతో నంద్యాల పార్లమెంటు కదలివచ్చి ఆళ్లగడ్డ అదిరిపడినట్టుగా అనిపిస్తోందన్నారు. ఇప్పుడు ఇంత గొప్ప భారీ బహిరంగ సభ జరగడం మళ్లీ పాతరోజులు గుర్తుకు వస్తున్నాయని తెలిపారు. జనాల ఊపు చుస్తుంటే నంద్యాల జిల్లా ఏడు అసెంబ్లీస్థానాలకు ఏడు అసెంబ్లీస్థానాలు గెలుస్తామన్న ధీమా ఉందన్నారు. ఈబహిరంగ సభను చూసి ప్యాలెస్‌లో ఉన్న పిల్లి అదిరిపడుతుందన్నారు. ఎందరో మహానుభావులు పుట్టిన ప్రాంతంగా బ్రిటిష్‌వారిని గడ గడలాండించిన ఎందరో వీరులు పుట్టిన గడ్డ అన్నారు. అప్పటి ప్రధానమంత్రి పివి నరసింహారావు అమలుచేసిన ఆర్థిక వ్యవస్థను తిరిగి దిగ్విజయంగా పూర్తిచేసిన ఘనత టిడిపిదే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఐటి కంపెనీలు తీసుకువచ్చి ఎందరో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం పేదవారి పాలిటశాపంగా మారిందని పేదలు నిరుపేదలుగానే మిగిలిపోయారన్నారు. యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగిందన్నారు. ఈ ఆళ్లగడ్డ నుంచే మళ్లీ సువర్ణయుగం తీసుకువచ్చేందుకు తనకు అవకాశం ఇవ్వాలన్నారు. సువర్ణయుగం కావాలా? మళ్లీ రాతియుగం కావాల మీరే తేల్చుకోండని ప్రజలను కోరారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 45 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ అనుభవంతో ఏపని మొదలుపెట్టినా ముందుచూపుతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇలాంటి అనుభవస్తులను దూరం చేసుకొని ప్రజలు అనర్హులకు, అసమర్థులకు, రాక్షసులకు రాజ్యం అప్పగించారన్నారు. ఇలాంటి వ్యక్తులను ఎన్నుకోకుంటే రాష్ట్రంలో ఈదౌర్భాగ్య పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈసైకోకు రద్దులు, గుద్దులు, ముద్దులు, నొక్కుడు, కూల్చివేతలు, కేసులు, దాడులు తప్ప ఇంకేమి అభివృద్ధి చేయలేని మూర్ఖుడు అన్నారు. తాను ప్రజావేదిక నిర్మిస్తే ప్రభుత్వం వచ్చిన తక్షణమే ఆ ప్రజావేదికను కూల్చివేశారన్నారు. అనాడు మొత్తుకొని పలుమార్లు ప్రజలకు చెప్పామని ప్రజలు వినకుండా ముద్దులకు సంబరపడి ఈసైకోను తీసుకురావడంతో అందరిని నట్టేట ముంచారన్నారు. నందికొట్కూరులో రూ.650 కోట్లతో తాను మెగా సీడ్స్ ప్రారంభించామని ఇక్కడి నుంచే ప్రపంచవ్యాప్తంగా విత్తన సరఫరా చేయాలనుకున్నామన్నారు. ఈయన అధికారంలోకి వచ్చి వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. ఓర్వకల్లులో 15 నెలల్లో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేసిన ఘనత టిడిపిదే అన్నారు. అదే ఓర్వకల్లులో ఇంటర్‌టౌన్ షిప్ ఏర్పాటుచేసి ఒక పారిశ్రామికవాడలా చేయాలనుకున్నామని అలాగే 6 వేల మెగావాట్లతో సోలార్ ప్రాజెక్టును తీసుకువచ్చి ప్రారంభించామని వీటన్నింటిని కూడ నిర్వీర్యం చేశారన్నారు. రాయలసీమలో అన్ని వనరులున్నాయని రతనాల సీమను రాళ్ళసీమగా మార్చారన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుగంగ తీసుకువచ్చి ఈప్రాంతాలన్ని సస్యశ్యామలం అయ్యేందుకు కృషిచేశారన్నారు. తాను కూడ గోదావరి నీరు 350 టిఎంసిలు జిల్లాకు తీసుకువచ్చి వ్యవసాయ రంగానికి పెద్దపీటవేయాలనుకున్నామన్నారు.

# రైతుసాధికారసంస్థకు అవార్డుల పంట


కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రైతుసాధికారసంస్థ లీడ్ ప్రభాకర్

**విజయవాడ(గన్నవరం), జనవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రకృతి, సేంద్రయ వ్యవసాయపద్ధతుల్లో పంటలసాగును ప్రోత్సహిస్తున్న రైతుసాధికారసంస్థ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రదర్శనలో అవార్డుల పంట పండిస్తుంది. గత నెల 28వతేదీ నుండి 30వతేదీ వరకు కేరళలో జరిగిన జాతీయస్థాయి ఆర్గానిక్ ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు లభించగా, ఈనెల 5వతేదీ నుండి 7వతేదీ వరకు మిల్లెట్స్, ఆర్గానిక్స్‌పై బెంగుళూరులో జరిగిన అంతర్జాతీయ సేంద్రియ వాణిజ్య ప్రదర్శనలో ఇతర రాష్ట్రాల కేటగిరిలో బెస్ట్ స్టేట్ ఫెవిలియన్, ఉత్తమస్టాల్ అవార్డులను సొంతం చేసుకుంది. కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్, వ్యవసాయశాఖామంత్రి చెలువ రాయస్వామి చేతుల మీదుగా రైతుసాధి కారసంస్థ తరుపున సీనియర్ థిమాటిక్ లీడ్ బి.ప్రభాకర్ అవార్డులు అందుకున్నారు. ఈప్రదర్శనలో స్టాల్‌ను ఏర్పాటు చేసిన రైతుసాధికారసంస్థ ప్రతినిధులు ప్రకృతివ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలను, సేంద్రీయ ఉత్పతులను వినియోగించటం వల్ల ఆరోగ్యానికి, ప్రకృతికి కలిగే మేలును సందర్శ కులకు, రైతులకు వివరించారు. ఈసందర్భంగా 43 ఆర్గానిక్‌స్టోర్స్, ఆర్గానిక్ కంపెనీలు తమకు సేంద్రీయ ఉత్పత్తులు కావాలని రైతుసాధికారసంస్థ ప్రతినిధులను కోరారు.

# అందరికీ ప్రభుత్వ పథకాలు అందడమే వికసిత భారత్ లక్ష్యం

## ● అభివృద్ధి ఫలాలు ప్రతిపేదకు చేరేలా కేంద్రం కృషి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రతి ఒక్కరికి అందిండచమే వికసిత భారత్ లక్ష్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నమో యాప్ వికసిత్ భారత్ అంబాసిడర్ క్యాం పెయిర్ వర్క్‌షాప్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజల ప్రాణాలు కాపాడారన్నారు. స్వదేశంలోనే వ్యాక్సిన్ తయారు చేసుకునేలా దోహదపడ్డారన్నారు. శ్రీరామజన్మభూమి అయోధ్యలో జనవరి 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుందన్నారు. 500 సంవత్సరాలుగా అయోధ్య రామమందిర పున: నిర్మాణం కోసం వేలాది మంది ప్రాణత్యాగం చేశారన్నారు వచ్చే 25 సంవత్సరాలు భారతదేశపు అమృతకాలం, భారతదేశంలోని యువత ప్రపంచమంతా రాణిస్తున్నారన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తుందన్నారు. 2047వ సంవత్సరం వరకు భారదేశం ప్రపంచంలో విశ్వగురు స్థానంలో నిలవాలనేది మన లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రతి ఒక్కరికి అందించడమే వికసిత భారత్ లక్ష్యం అన్నారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని మెచ్చుకుంటూ అమెరికా నుంచి రష్యా వరకు అనేక దేశాల అధిపతులు పొగడ్తలు కురిపిస్తున్నారు. 2047 వరకు భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరం వికసిత భారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. నరేంద్రమోడి ఓవైసి, రాహుల్‌గాంధీలు అడ్డొచ్చినా మరోసారి నరేంద్రమోడి ప్రభుత్వమే వస్తుందన్నారు. దేశంలో యువత అంతా మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు.

**● అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర చీఫ్**

**హైదరాబాద్ (సికిందరాబాద్), ప్రభాతవార్త:** కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లో బస్తీ పర్యటన జరిపారు. డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీ వాసులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరానగర్ కమిటీ హాల్‌లో ఉన్న బస్తీ దవాఖానను పరిశీలించారు. అనంతరం లెర్నింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న చిన్నారులతో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్‌లు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వాటిని పరిష్కరించి, అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం అయోధ్య రాముడి అంక్షింతలు పంపిణీ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి అక్షింతలను పంపిణి జరిపారు. ఈ కార్యాక్రమంలో సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యాదర్శి మేకల సారంగపాణి బండ కార్తీకరెడ్డి, నాగేశ్‌రెడ్డి, హరి ఇతర నేతలు పాల్గొన్నారు.


ఇందిరానగర్‌లో అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# హోటల్స్‌లో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ(గన్నవరం), జనవరి 9, ప్రభాతవార్త :** విజిలెన్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు విజయవాడలోని రెండు హోటళ్ళలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజయవాడ పడమటలోని మధురిమ, ఆర్ఆర్.దర్బార్ రెస్టారెంట్‌లలో ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కరీముల్లా షెరీఫ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేసి ఆహారపదార్ధాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. వండిన ఆహారం రిఫ్రిజిరేటర్‌లో నిల్వఉంచుట, ఆహార తయారీప్రదేశంలో పరిశుబ్రత లేకపోవటం గుర్తించారు. అదేవిధంగా వంటనూనెను ఎక్కవసార్లు వినియోగించటం పలు ఆహారపదార్ధాలు నాణ్యతా లోపాలను గుర్తించి వాటిని సీజ్‌చేసి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. హోటల్ నిర్వాహకులకు నోటీసులు జారీచేసి తగు చర్యలు నిమిత్తం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. హోటల్ నిర్వాహకులు ఆహారపదార్ధాల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని, ఇక నుండి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని షెరీఫ్ హెచ్చరించారు.

# అన్ని కోర్టుల తీర్పులను బిజెపి స్వాగతిస్తుంది

## పార్టీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** బిజెపి అన్ని కోర్టు తీర్పులను స్వాగతిస్తుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ బిల్కిస్ బానో రేప్ కేసులో 11 మంది దోషులకు క్షమాబిక్షను రద్దుచేస్తూ సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నటు తెలిపారు. ఈ తీర్పుపై రాహుల్‌గాంధీ, కవిత, కెటిఆర్ మోడిని కించపరుస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిల్కిస్ బానో కేసులు కుహనా లౌకిక వాదుల నిన్న కెటిఆర్, రాహుల్, కవితలు మాట్లాడి మోడిని విమర్శించారన్నారు. సుప్రింకోర్టు తీర్పును స్వాగతించారని, భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టు అంటూ వ్యాఖ్యల చేశారన్నారు. రామమందిర నిర్మాణం మీద జడ్జిమెంట్ ఇచ్చింది కూడా సుప్రింకోర్టు కాదా అంటూ ప్రశ్నించారు. మరి, రామమందిర నిర్మాణ తీర్పును వీళ్ల ఎందుకు స్వాగతించలేదని ప్రశ్నించారు. అసలు ఈ విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదన్నారు.

1985లో శాభానో అనే ముస్లిం మహిళకు భరణం కేసు విషయంలో సుంప్రికోర్టు తీర్పును రాహుల్‌గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ పక్కన పెట్టారన్నారు. ఏడు సంవత్సరాలుగా ఆ మహిళా పోరాటం చేస్తే సుంప్రికోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు.

# సిఎం చొరవతో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో వుంటూ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ భార్యకు సిఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉద్యోగం లభించిన ఉదంతమిది. వాస్తవానికి నిబంధనల మేరకు జరగాల్సిన ఈ ప్రక్రియ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్ల రెండేళ్ల పాటు నిలిచిపోగా, దీనిపై కానిస్టేబుల్ భార్య తన కుటుంబం ధీనస్థితి గురించి ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించం, సిఎం దీనిపై సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిజి పి రవి గుప్తాను ఆదేశించడంతో ఆమెకు ఉద్యోగం లభించింది. వివరాలు ఇలావున్నాయి. రాచకొండ పరిధిలోని సాయుధ బలగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సొంగా శేఖర్ 2021 సెప్టెంబర్ 30వ తేదీన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. మామూలుగా పోలీసు శాఖలో ఏ స్థాయి సిబ్బంది అయినా విధి నిర్వహణలో వుంటూ మరణిస్తే వారి హోదాను బట్టి వారి కుటుంబంలో నుంచి ఒకరికి కారుణ్య నియామకం కింద సర్కారు ఉద్యోగం లభిస్తుంది. కాని శేఖర్ భార్య సత్యలత ఎపికి చెందిన మహిళకావడంతో అధికారులు నిబంధనలు అంగీకరించవని పేచీ పెట్టారు. దీనిపై ఆమె రెండేళ్లకు పైగా అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. చివరకు కొత్త సర్కారు ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన కానిస్టేబుల్ భార్య సత్యలత తన పరిస్థితిని వివరించి సహాయం చేయాలని వేడుకుంది. దీనిపై వెంటనే స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి కానిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలత స్థానికత ఆధారంగా ఉద్యోగం ఇవ్వకపోవడం అన్యాయమని, నిబంధనలు సడలించి ఆమెకు వెంటనే కారుణ్య నియామకం కింద ఉద్యోగమివ్వాలని డిజిపి రవి గుప్తాను ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు డిజిపి రవి గుప్తా దీనిపై రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబుకు ఆదేశాలు చేస్తూ సత్యలతకు వెంటనే కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. డిజిపి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలతకు నియాక ఉత్తర్వులను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తన కార్యాలయంలో అందజేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ఔను... వాళ్లు మళ్లీ ఒక్కటయ్యారు...!





విజయనగరం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి...మనుషులు పాతే అయినా సరికొత్త సన్నివేశాలు, సంఘటనలు ఆవిష్కృతమవుతున్నాయి..."రాజకీయాల్లో శాశ్వత మిత్రులు-శాశ్వత శత్రువులు ఉండరు" అనే నానుడిని మరోసారి నిజం చేస్తూ నిన్నటి వరకూ ఉప్పు-నిప్పులా ఉన్న వాళ్ళు ఇప్పుడు చెట్టాపట్టాలేసుకుంటున్నారు..హాయ్..హాయ్..భాయ్..భాయ్ అనుకుంటూ ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు ఇస్తున్నారు. ఆ మధ్య చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు కిమిడి కళా వెంకట్రావుకి బంగ్లాలో పరాభవం ఎదురైన విషయం అందరికీ తెలిసిందే..అప్పటి నుంచి ఆయన విజయనగరానికి పలుమార్లు వచ్చినా బంగ్లా వైపు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. భువనేశ్వరి రెండుమార్లు విజయనగరం వచ్చినా అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకట్రావు ఎడమొహం, పెడమొహంగానే కలియదిరిగారు..కళా వెంకట్రావు ప్రెస్‌మీట్ కూడా స్థానికంగా ఓ హోటల్‌లో నిర్వహించారు. అలాంటిది ఇవేళ కళా వెంకట్రావు బంగ్లాలో ప్రత్యక్షమయ్యారు...బంగ్లాలో దాదాపు కాలు మీద కాలేసుకుని కూర్చున్న ట్రైపులో చంద్రబాబు టూర్ గురించి అదితి గజపతి రాజుతో ముచ్చటించారు...ఆల్‌మోస్ట్ సేమ్ సీన్ మన్యం జిల్లా పార్వతీపురంలో కూడా జరిగింది. అది కూడా ఇవాళే కావడం గమనార్హం.. అక్కడ ఇటీవలి కాలంలో బోనెల విజయచంద్ర-ద్వారపురెడ్డి జగదీష్‌ల మధ్య గ్యాప్ పెరిగింది...ఇరువురి మధ్యా గ్రూపు రాజకీయాలు "మూడు పువ్వులు-ఆరు కాయలు"గా విరాజిల్లాయి...పంతాలు, పట్టింపులతో ఇద్దరూ తగ్గేదేలే అనే స్టైల్లో వ్యవహరించారు...ఆఖరుకి పార్వతీపురంలో విజయచంద్ర పార్టీ కార్యాలయం ఓపెన్ చేసిన సమయంలో పార్టీకి చెందిన మహామహులంతా వచ్చారు గానీ జగదీష్ డుమ్మా కొట్టారు...అలాంటిది ఇవాళ ఆ ఇద్దరూ కలిసిపోయారు...కలిసిపోవడమే కాదు...కలిసి ఒకే బైక్ మీద పురవీధుల్లో కలియదిరిగారు కూడా...ఈ రెండు సంఘటనలు ఒకే రోజు జరగడం యాధృచ్ఛికమే కావచ్చు లేదా చంద్రబాబు టూర్ ఎఫెక్ట్ కావచ్చు గానీ పార్టీ వర్గాల్లో మాత్రం హాట్ టాపిక్ అయింది...మున్ముందు ఇలాంటివి ఇంకెన్ని జరుగుతాయో, ఇంకెన్ని చూస్తామో అనుకుంటూ తెలుగు తమ్ముళ్ళు తెగ హ్యాపీగా ఫీలైపోతున్నారు..!.

## విద్యాభారత వైతాళికులు ఫాతిమాషేక్ : సోరుసాంబయ్య



సాలూరు, జనవరి 9, ప్రభాతవార్త

అన్ని కులాల, మతాల వాళ్లను, మహిళలను విద్యావంతులను చేసిన గొప్ప సామాజిక అద్యాపకురాలు ఫాతిమా షేక్ అని అంబేడ్కర్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సోరు సాంబయ్య అన్నారు. మంగళవారం ఉదయం ఫాతిమా షేక్ 192వ జయంతి సందర్భంగా ఆమెకు సోరు సాంబయ్య ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏక మంది నిరుపేదలకు దుప్పట్లు, మహిళలకు చీరలు ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాతిమా షేక్ 9 జనవరి 1831 సంవత్సరంలో పూణేలో జన్మించారని, విద్యాభారతి వైతాళికరాలు ఆయన తమె చరిత్ర అన్ని భారతీయ భాషలలో పాఠ్యపుస్తకాలలోనూ ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ రాష్ట్ర నాయకులు చల్లపల్లి అప్పారావు, నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు ఆర్.రమేష, మైనారిటీ మహిళా నాకులు షేక్ ఫిదా పాతిమా తదితరులు పాల్గొన్నారు.

## మా బాధలు పట్టవా...!

గరుగుబిల్లి, జనవరి 9, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు గడచిన 29 రోజులుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చినటువుంటి హామీలను నెరవేర్చాలని వివిధ రకాలలో నిరసన తెలియజేస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంపై అంగన్వాడీలు అసంతృప్తి చెంది మాట తప్పని మడం తిప్పని నాయకుడని నమ్మి గెలిపించినందుకు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం చాలా బాధకరమైన విషయమని అంగన్వాడీ వర్కర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలానికి వచ్చినటువంటి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీనివాణి కారును నిలుపుదల చేసి తమ న్యాయమైన డిమాండ్లపై ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడంపై ఎమ్మెల్యేలైనా తమ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రికు చేరే విధంగా చర్యలు చేపట్టాలని మండల అంగన్వాడీ వర్కర్స్ పుష్పశ్రీవాణికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతాలు కన్నా వెయ్యి రూపాయలు అధికంగా ఇస్తామని మాట ఇచ్చినటువంటి జగనన్న మరిచినట్లు మమ్మల్ని నడివీధిలో పెట్టి నవ్వులు పాలు చేస్తున్నట్లు అంగన్వాడీ వర్కర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ గౌరమ్మ ప్రాజెక్టు అద్యక్షురాలు పెదగుడబు సెక్టార్ లీడర్స్ సావిత్రిరావుపల్లి లక్ష్మి, సత్యవతి, పద్మ, అరుణ, ఎం.హైమావతి పాల్గొన్నారు.

## టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ రామారావు



గరుగుబిల్లి, జనవరి 9, ప్రభాతవార్త

పాడిరైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించడంతో పాటు ఈ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అద్యక్షుడు ఉరిటి రామారావు అన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని మండలప రిధిలోని మరుపెంట గ్రామంలో ఎంపిపి రామారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుంటువ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. గరుగుబిల్ల ఏరియా పశువైద్య నివారణకు సంబందించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి మంత్రబుడ్డి శ్రీరాములునాయుడు, ఎ.వెంకటి, పైడిరాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన



కురుపాం, జనవరి 9, ప్రభాతవార్త

కురుపాం మండలంలో గల మొండెంఖల్ ప్రాథమిక ఆరగ్యో కేంద్రం పరిధిలో ఉన్న గుమ్మ సచివాలయంలో మంగవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 495 మందికి పైగా రోగులకు వైద్య సేవలు డాక్టర్ బి.ప్రజ్ఞ, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ పవన్, వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గుమ్మ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల ప్రజలు సహకరించారు. గ్రామ ప్రజలు స్పెషలిస్టు వైద్యులు తమ గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ప్రజ్ఞ, వైద్య సిబ్బంది గుమ్మ ఎగులవాడ గ్రామ సర్పంచ్‌లు సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది 104 సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డదిడ్డంగా రహదారి పనులు



మక్కువ, జనవరి 9, ప్రభాతవార్త

మక్కువ ప్రదాన రహదారిలో చేపడుతున్న మరమ్మతు పనులు సక్రమంగా చేయకుండా వారికి నచ్చినట్లుగా చేసుకుపోతున్నారని నిధులు వృధా తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండదని మండల టీడీపీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు విమర్శించారు. రహదారులకు ఇరువైపులా ఒకే విధంగా కాలువలు తీయాల్సి ఉన్నప్పటికీ ఆ విధంగా జరగడం లేదని ఆయన అన్నారు. వైసిపి నాయకులకు తీయాల్సి ఉన్నప్పటికీ ఆ విధంగా జరగడం లేదని ఆయన అన్నారు. వైసిపి నాయకులకు గిట్టని వారికి నష్టపరిచేటట్లు రహదారి పనులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కాలువల్లో పూడికను పట్టించుకోకుండా కొత్తగా కాలువ తవివ్వతే చాలా మందికి నష్టం చేకూరుతుందని ప్రసాదరావు నాయుడు విమర్శించారు. మక్కువ కూడలి నుంచి సువర్ణముఖి నది వరకు ఒకే విధంగా కాలువలు తీసినట్లయితే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్



పాచిపెంట, జనవరి 9, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని సర్పంచ్ ఇ. అప్పల నాయుడు అన్నారు. మండలంలో కోటికి పెంట పంచాయతీ సచివాలయ పరిధిలో జగనన్న పింఛన్ కానుకల భాగంగా నూతనంగా 14 మందికి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ పరిధిలో కొత్తవలస గోగడ వలస గరేలవలస గ్రామాల్లో 550 మందికి పాతవారికి పింఛన్లు అందజేసినట్లు ఆయన అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందజేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు.

## 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలి

### ఆశాజాన్ వైఎస్సార్ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు

విజయనగరం అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త



2024 సంవత్సరంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని వైఎస్సార్ పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఆశాజాన్ మైనారిటీ మిత్రులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిల్లా పరిషత చైర్మన్ చాంబర్‌లో మజ్జి శ్రీనివాసరావును కలిశారు. వీరివురు కొద్దిసేపు రాజకీయాల కోసం మాట్లాడారు. క్రైస్తువుల సమస్యల కోసం ఆశాజాన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిన్నశ్రీనుకు విన్నవించారు. ఆ తరువాత విజయనగరంలో గల క్రైస్తువులందరికీ ఈ నెలాఖరులో ఒక సమావేశాన్ని నిర్వహించి రానున్న రోజుల్లో జగన్మోహన్‌రెడ్డిని ఎందుకు ముఖ్యమంత్రి చేయాలన్న అంశంపై వారందరికీ తెలియజేస్తామని జిల్లాపరిషత్ చైర్మన్‌కు తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్‌రెడ్డిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయాలని ఆమె సూచించారు. తప్పనిసరిగా క్రైస్తవ సోదరులందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆదరించి అభినందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మైనారిటీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి తాలాడ ఆనందరావు, కార్యదర్శి పెడ్రిక్ సహయ కార్యదర్శి అలజంగిరాజు, బిషప్‌ఫిలోమాన్, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పురోభివృద్ధికి సమగ్ర ప్రణాళిక : జెడ్పీ చైర్మన్

విజయనగరం అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త



గ్రామాలు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ప్రజా ప్రణాళిక 24-25పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం జడ్పీసమావేశ మందిరంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజరైన మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుత తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేస్తోందన్నారు. దీనికి అధికార యంత్రాంగం సంపూర్ణ సహకారం కృషే కారణమని జడ్పీ చైర్మన్ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను కూడా సమగ్రంగా రూపొదించి వాటిని అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన గ్రామాలను రూపొందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీని కోసం పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగ్గా అమలు చేయాలన్నారు. ఇంటింటికి సురక్షత తాగునీటిని అందించాలని కోరారు. గత ఏడాది జమ్ము కాశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమానికి రాష్ట్రం తరపున తాను హాజైన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు, జడ్పీ సీఈఒ కె.రాజ్‌కుమార్, కొప్పలవెలమ చైర్మన్ నెక్కలినాయుడుబాబు, పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజా, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, పంచాయతీ, ఆర్‌డబ్ల్యుఎస్ తహశీల్దార్లు జడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ నిరుద్యోగి అభ్యర్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : బొత్స సందీప్

విజయనగరం అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త



ఎంతో కష్టనష్టాలకు ఎదురొడ్డి కన్నతల్లిదండ్రులకు దూరంగా పట్టణాల్లో అద్దె ఇళ్లల్లో చదువుకుని తమ అనుకున్న లక్ష్యాలను సాధించినప్పుడు ఆ ఆనందమే వేరు అని దీరఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొత్స సందీప్ అన్నారు. ఆయన ప్రతీ నిరుద్యోగి అభ్యర్థి కూడా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని లక్ష్యంతో గ్రామాల్లో ఉన్న గ్రంథాలయాలతో పాటు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని కూడా గ్రూప్స్ పరీక్షల కోసం శిక్షణ పొందే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతశిఖరాలను అదిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని గ్రూప్స్‌కు శిక్షణ పొందే విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎవరికి ఎన్ని పుస్తకాలు కావాల్సిన దీరఫౌండేషన్ ద్వారా అందించేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి, గ్రంథాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించలేని ప్రభుత్వం అరెస్టులకు పాల్పడటం సిగ్గుచేటు

గరివిడి, జనవరి 9, ప్రభాతవార్త




ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేసి ఉద్యమాన్ని అణచివేసే కుట్రలకు ప్రభుత్వం పాల్పడటం దారుణమని, ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని యుటిఎఫ్ నాయకులు అన్నారు. ఉపాధ్యాయులను అక్రమ అరెస్టులను పాల్పడటం దారుణమని వారు పేర్కొన్నారు. మంగళశారం గరివిడిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సత్యశ్రీనివాస్, నాయకులు మీసాల రవికుమార్, సూరిశ్రీను, సత్యనారాయణలు విలేకర్లతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల అరెస్టుని ఖండించారు. ఉపాధ్యాయుల బకాయిలు తక్షణమే చెల్లించాలని శ్రీనివాస్, మీసాల సూరి డిమాండ్ చేశారు. సమావేశంలో సతీష్, లక్ష్మణ, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సామాజిక వర్గం అభివృద్ధి చంద్రబాబుతోనే



విజయనగరం అర్బన్, జనవరి 9, ప్రభాతవార్త

బ్రాహ్మణ జాతి అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని విజయనగరం పార్లమెంటు టీడీపీ బ్రాహ్మణ సాధికారిక కమిటీ కన్వీనర్ ఇనుగంటి రాకేష్‌శర్మ తెలిపారు. మంగళవారం విజయనగరం టీడీపీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్‌శర్మ మాట్లాడుతూ భారతదేశంలో ఏ సీఎం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీ పార్టీదేనని కొనియాడారు. కార్పొరేషన్‌కు మూడువందల కోట్లు బడ్జెట్ కేటాయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సీఎం జగన్ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఈ నాలుగేళ్ళలో ఒక్కపైసా కూడా ఇవ్వకుండా బ్రాహ్మణులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి పాలకవర్గాన్ని వేయకుండా నాలుగేళ్ళు కాలయాపన చేసి తెలంగాణ నుంచి ఒక వ్యక్తిని ఇన్‌చార్జిగా తెచ్చి సొసైటీలు ఉన్న వందల కోట్ల బ్రాహ్మణ డబ్బును అగ్రహారాల పేరుతో పక్కదారి పట్టించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. రామతీర్థం దేవాలయంలో శ్రీరాముని విగ్రహాన్ని ధ్వంసం చేసి నాలుగేళ్ళయినా ఇంతవరకు నిందితులను ఎందుకు పట్టుకోలేదని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం బ్రాహ్మణ నాయకులు వడ్లమాని సుభద్ర, వడ్లమాని శేఖర్, విజయనగరం జిల్లా బ్రాహ్మణ ఐక్యవేదిక బి.శంభునాదం, బ్రాహ్మణ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పీ ఉద్యోగులకు పదోన్నతి

విజయనగరం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ముగ్గురికి పరిపాలనా అధికారులుగా పదోన్నతి లభించింది. ఎస్.మోహన్‌కుమార్‌కు పార్వతీపురం ఐటీడీఏకి, జి.సోమేశానికి పార్వతీపురం డ్వామాకి, సీహెచ్. వెంకట్రావుకు పార్వతీపురం ఐటీడీఏకి పరిపాలనా అధికారులుగా పదోన్నతి లభించింది. ఈమేరకు పదోన్నతి ఉత్తర్వులను ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం తన కార్యాలయంలో ఈ ముగ్గురు ఉద్యోగులకు అందచేశారు. జెడ్పీ సీఈవో రాజ్‌కుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## బొబ్బిలి తెలుగుదేశం గర్జనకు తరలిరారండి



బొబ్బిలి, జనవరి 9, ప్రభాతవార్త

అనగారిన వర్గాలకోసం తెలుగుదేశంపార్టీ బొబ్బిలి తెలుగుదేశంపార్టీ గర్జనకు తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.అద్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు సమావేశంకు పెద్దఎత్తున జనం తరిలిరావాలని తెలుగుదేశంపార్టీ మాజీ విప్ కూన రవికుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక ధర్బారు మహాల్లో విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టింది అన్న నందమూరి తారక రామారావు పిలుపు మేరకు ఆహంకారంకు ఆత్మ గౌరంకు మద్య నెలకొన్న పార్టీ తెలుగుదేశంపార్టీ అని అన్నారు.అనగారిన వర్గాలకు భవిష్యత్ కోసం తెలుగుదేశంపార్టీ పోరాటమే లక్ష్యంగా ఈపార్టీజాతీయ నాయకులు చంద్రబాబునాయుడు రావాలని అని అన్నారు.రాష్ట్రంలో మహిలకు రక్షణ కోల్పొయారని అన్నారు. జగన్‌మోహనరెడ్డి అధికారంలోకి రాకమునుపు రైల్వేజోన్‌తెస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని, అంగన్‌వాడీ , కాంట్రాక్టు కార్మికులు ,ఉపాది హామీ క్షేత్రస్థాయి కార్యకర్తలు , సమస్యలు పై వెంటనే స్పందిస్థాని చెప్పి ఇంతవరకు కాలం వెల్లబుచ్చి వారికి మోసం చేసిన ఘణత వారికే చెందుతుందని అన్నారు. బెయిల్‌పై ఉన్నవ్యక్తి ముఖ్యమంత్రిగా చేయడం మన దౌర్భాగ్యం అన్నారు. ప్రజా జీవనం అస్థావ్యస్థం చేసి రాష్ట్రాన్ని కొల్లగొడుతున్న వైఎస్ఆర్ ప్రభుత్వం కు బుద్ది చెప్పే సమయం ఆసన్నమైయిందని అన్నారు. 58రోజులు చంద్రబాబునాయుడును జైల్‌లో ఉంచి ఒక్కతప్పు కూడా ర్రుజువు చేయగలిగారా అని అన్నారు. ప్రజా స్వామ్యం రావాలంటే మీరు వచ్చే ఎన్నికల్లో మన సత్తాచాటాలని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని రాష్ట్రకార్యక్రమాలకార్యదర్శి బాబు పాలూరి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ బొబ్బిలి నియోజకవర్గ అద్యక్షులు ఆర్‌విఎస్‌కె రంగారావు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు,వేపాడ చిరంజీవి, బవిరెడ్డిరామారావు,కెఎస్ఎన్ రామారావు వామచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అవ్వాతాతల పింఛన్లు : జెడ్పీటీసీ



గుర్ల, జనవరి 9, ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా అవ్వా తాతలకు పింఛన్లు అందజేయడం జరుగుతుందని జడ్పీటీసీ శీర అప్పల నాయుడు తెలిపారు. మంగళవారం బూపాలపురం గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పెంచిన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంఆ 3000 రూపాయల పింఛన్ అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వదన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ సిపి హయంలో జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మేరకు 2750 రూపాయలు ఉన్న పింఛన్ 3000 ఇచ్చి మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంను ఆదరించాలని కోరారు. గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ డా.సురేష్‌బాబు



నెల్లిమర్ల, జనవరి 9, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) సూచించారు. మండలంలోని మొయిద విజయరాంపురంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆరోగ్య సురక్ష పేరుతో ప్రత్యేక కార్యక్రమం రూపొందించారని అన్నారు. ఈ శిబిరాలకు హాజరైతే అవసరమైన రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలుచేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మొయిద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుకు ఆ పాఠశాలకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ డైరక్టర్ భోగాపురం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్దులు ఘన స్వాగతం పలికారు. స్కౌట్స్ విద్యార్దులను ఎంఎల్‌సి అభినందించారు. జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ అట్టాడ కృష్ణ,వైసిపి నాయకులు అట్టాడ కనకారావు, ఎంఎల్ఆర్ కన స్ట్రక్షన్స్ అధినేత మొయిద లక్ష్మణరావు, కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వై.ధనుంజయ్, డాక్టర్ పివి శిరీష, ఎంపిహెచ్‌ఇఒ గొర్లె అప్పలనాయుడు,సిబ్బంది,పంచాయితీ కార్యదర్శి యడ్ల రమణ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకు కౌంట్‌డౌన్ ప్రారంభం : టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కళావెంకటరావు



గజపతినగరం, జనవరి 9, ప్రభాతవార్త

వైసిపి పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభమయిందని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. గజపతినగరంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు వైసిపి పాలన పట్ల విసుగు చెందుతున్నారని అన్నారు.ఓటుతో బుద్ధి చెప్పేందుకుప్రతి ఒక్కరు సిద్దంగా ఉన్నారని అన్నారు.నిరుద్యోగులను, యువకులను వైసిపి పాలకులు దగాచేశారని ఆయన విమర్శించారు. జగన్‌మోహనరెడ్డి హామీఇచ్చిన ఏటా డిఎస్‌సి, జాబ్ కేలండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అరాచక పాలనకు చరమ గీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బొబ్బిలిలో ఈ నెల 10న 'రా కదలిరా' పేరిట జరుగనున్న చంద్రబాబునాయుడు బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో మాజీ ఎంఎల్ఏ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు, భీమిలి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.




emtpy file:Layout 1 1/1/02 6:39 AM Page 1



# ఇక నుంచి మీరే నాకు అమ్మ..నాన్న..

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజా చిత్రం గుంటూరు కారం.. జనవరి 12న గ్రాండ్‌గా రిలీజ్‌కు సిద్ధమైంది.. అభిమానులు తమ అభిమాన హీరోని స్వాగతించటానికి సిద్ధమయ్యారు. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. తాజాగా గుంటూరు కారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గుంటూరులో ఘనంగా నిర్వహిం చారు. ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీలీలతోపాటు మీనాక్షిచౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాట్లాడారు..మీ రెప్పుడూ నా గుండెల్లో ఉంటారని, సంక్రాంతి నాకు, నాన్నగారికి బాగా కలిసొచ్చిన పండుగ అని అన్నారు. ఆ సీజన్‌లో మా చిత్రాలు విడుదలయితే అది బ్లాక్‌బస్టరే అన్నారు..

## 'గుంటూరు కారం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఫ్యాన్స్‌నుద్దేశించి మహేష్‌బాబు




ఈ దఫా కూడ అదే రిపీట్ అవుతుందన్నారు.. కానీ ఇపుడు నాన్నలేరని, ఆయన నా సినిమాలు చూసి రికార్డులు, కలెక్షన్ల గురించి చెబుతుంటే ఆనంద పడేవాడినని అన్నారు. ఫోన్‌కాల్ కోసం ఎదురుచూసేవాడినని అన్నారు.. ఆ సంగతులన్నీ మీరు చెప్పాలంటూ.. ఇక నుంచి మీరే నాకు అమ్మ...నాన్న..అంటూ. మహేష్ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, గుంటూరు కారం సినిమాకు సంబంధించిన ఈ వేడుక గుంటూరులో జరగటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత మంది అభిమానులను చూస్తూ ఉంటే సంక్రాంతి సక్సెస్ చాలా అందంగా కన్పిస్తోందన్నారు. ఈసినిమాకు నిర్మాతలుగా ఉన్న చిన్నబాబుగారు, అలాగే వంశీ మంచి నిర్మాతలుగా ఇండస్ట్రీలో గుర్తింపు అందుకుంటున్నారని అన్నారు. ఒక నిర్మాతగా వరుసగా సక్సెస్‌లుచూడటం అంత సాధారణమైన విషయం కాదన్నారు. రీసెంట్‌గా వచ్చిన మ్యాడ్ సినిమాతో కూడవాళ్లకు మంచి సక్సెస్ వచ్చిందని తెలిపారు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస ఆ బ్యానర్‌కు వెనకాల ఆయన సపోర్ట్ చేస్తూ సక్సెస్‌లో భాగంగా అయినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఆ సక్సెస్‌ను మేం కూడ ఎంజాయ్ చేస్తున్నామని తెలిపారు.. కేవలం సాంగ్స్ మాత్రమే కాదని, ఈసినిమాలో ప్రతి సీన్ చాలా బాగా వచ్చిందన్నారు. రీసెంట్‌గా త్రివిక్రమ్‌గారు కొన్ని సీన్స్ చూపించారని, వాటిని చూస్తే అందులో ఇచ్చిన బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ చాలా బాగా వచ్చిందన్నారు.. సంక్రాంతికి త్రివిక్రమ్‌గారు వదులుతున్న గుంటూరుకారమే.. మహేష్‌బాబు సిద్ధంగా ఉండండి అని అన్నారు. ఈ సంక్రాంతికి పెద్ద పండుగ అన్నారు. ఈనెల 12న గుంటూరు కారం గుంటూరువారికి మాత్రమే కాదని, తెలుగు ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ట్రీట్ అన్నారు. ఒక బ్లాక్ బస్టర్ సినిమా రాబోతోంది అని దిల్‌రాజు అన్నారు.

## ఇది నా అదృష్టం

**అక్కినేని నాగార్జున తాజా చిత్రం నా సామిరంగ.. ఆషిక రంగనాద్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్‌గా ఆషిక రంగనాథ్ మీడియాతో మాట్లాడారు..**

**దర్శకుడు విజయ్ బిన్నీ ఈప్రాజెక్టు గురించి చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

చాలా సర్‌ప్రైజ్ అయ్యాను.. ఇలాంటి న్యూకమ్మర్‌కి నాగార్జునగారు లాంటి బిగ్‌స్టార్‌తో నటించే అవకాశం రావటం నా అదృష్టం.. ఇందులో వరాలు అనే పాత్రలో కన్పిస్తాను. నా పాత్రకు చాలా మంచి ప్రాధాన్యత ఉంటుంది... రెండు వేరియేషన్స్‌లో నాపాత్ర కన్పిస్తుంది.. పాత్రపై చాలా నమ్మకంగాఉన్నాను... తప్పకుండా వరాలు పాత్ర అందరికీ అలరిస్తుందనే నమ్మకం ఉంది.



**మీ పాత్రలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**

వరాలు చాలా స్వంత్ర భావాలు కలిగిన అమ్మాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో కథానాయికల పాత్రలు కొంచెం సున్నితంగా ఉంటాయి.. కానీ వరాలు పాత్ర మాత్రం రెబల్.. సినిమా చూసిన తర్వాత అమ్మాయి అంటే ఇలా ఉండాలనే భావన కలిగించే పాత్ర ఇది.. అలాంటి పాత్ర చేయటం చాలా ఎక్స్ యిటింగ్‌గా అన్పించింది.. నా సామిరంగ తెలుగుదనం ఉట్టిపడే పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్.. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.

**నాగార్జునగారితో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

నాగార్జునగారితో వర్క్‌చేయటం అద్భుతమైన అనుభూతి... ఆయన చార్మింగ్, అమేజింగ్ పెర్ఫార్మర్.. అలాంటి పెద్దస్టార్‌తో పనిచేయటం నిజంగా నా అదృష్టం... నాగార్జునగారు చాలా స్వీట్ పర్సన్. అంత పెద్దస్టార్ ఉన్న ఈచిత్రలో వరాలు లాంటి అద్భుతమైన పాత్ర దక్కటం చాలా లక్కీగా ఫీలవుతున్నాను..

**ఇందులో నాగార్జునగారి పాత్రకు, మీ పాత్రకు మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఎలా ఉంటుంది?**

నాగార్జునగారు రొమాంటిక్ హీరో... ఈచిత్రంఒటల కూడ కథకు అనుగుణంగా మా పాత్రల మధ్య మంచి రొమాంటిక్ సీన్స్ ఉంటాయి... అలాగే అందులో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ గార్ల పాత్రలకు కూడ ప్రత్యేకమైన రొమాంటిక్ స్టోరీస్ ఉంటాయి..పాత్రలన్నీ చాలా అందంగా తీర్చిదిద్దారు.. ఇందులో నరేష్, రాజ్‌తరుణ్‌తో చాలా మంచి కాంబినేషన సీన్స్ ఉన్నాయి... అవన్నీ ప్రేక్షకులకు చక్కని వినోదాన్ని పంచుతాయి..

**ఆస్కార్ విజేత కీరవాణిగారితో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

కీరవాణిగారు స్వరపరిచిన మగధీర, బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ ఇలా అనేక చిత్రాలు చూశాను.. ఆయన పాటలు విన్నాను. ఆయన లాంటి పెద్ద స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ సినిమాలో భాగం కావటం ఆనందంగా ఉంది..

**దర్శకుడు విజయ్ బిన్నీ గురించి?**

విజయ్ బిన్నీగారు కొత్త దర్శకుడిగా అన్పించలేదు.. చాలా అనుభవం ఉన్న దర్శకుడిగా సినిమాను తీర్చిదిద్దారు.. ఆయన నిర్ణయాలను చాలా త్వరగా తీసుకుంటారు. అలాగే ప్రతివజషయంపై క్లారిటీ ఉంటుంది.

**తెలుగు కల్చర్ ఎలా అన్పించింది?**

తెలుగు, కన్నడ కల్చర్స్ సిమిలర్‌గానే ఉంటాయి.. తెలుగు భాష మాత్రం నాకు కొత్త రైటర్స్, డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ చాలా హెల్ప్‌చేశారు.. వాయిస్ నోట్స్‌ని బాగా ప్రాక్టీసు చేశాను. ఈ ప్రక్రియను చాలా ఎంజాయ్ చేశాను.

**ఎలాంటి పాత్రలు చేయటానికి ఇష్టపడతారు?**

గ్లామర్‌తోపాటు పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉండే చిత్రాలు చేయటానికి ఇష్టపడతాను.. అలాగే పీరియాడిక్ ఫిల్మ్ చేయాలనే డ్రీమ్ ఉంది.. ఏదో ఒక రోజు రాజమౌళిగారి సినిమాలో భాగం కావాలని బలంగా కోరుకుంటున్నాను.(నవ్వుతూ)

## అల్లు స్నేహారెడ్డి పికాబు ప్రెసెంట్ ఫైర్ ఫ్లైకార్నివాల్



వ్యాపార రంగాల్లో ఎపుడూ ముందుండే అల్లు కుటుంబం నుంచి అల్లు స్నేహారెడ్డి స్థాపించిన షికాబు సంస్థ సమర్పిస్తున్న ఫైర్ ఫ్లై కార్నివాల్‌ను జనవరి 20న ఎన్‌కన్వెన్షన్‌లో నిర్వహించనున్నారు. ఈ ఫ్యామిలీ కార్నివాల్ గ్రాండ్‌గా చేయటం కోసం షికాబు సంస్థ టాప్ స్టిచ్ సంస్థతో జతక ట్టింది.. ఈ కార్నివాల్‌లో షాపింగ్ ఎంజాయ్ మెంట్ ఆక్టివిటీస్ , వంటకాలు, లైవ్ మ్యూజిక్‌తో ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్ ఈనెల 20న ఎన్‌కన్వెన్షన్ మాదా పూర్‌లో ఈనెల 20న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది

## హన్సిక మూవీ '105' నుంచి లిరికల్ సాంగ్



హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాక్ష్ సెల్యూలాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగాబొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా 105 మినిట్స్.. గతంలో విడుదలైన మోషన్ పోస్టర్ ఆకట్టుకోగా, ఈసినిమాకు సంబంధించిన ఫస్ట్‌లిరికల్ విడుదలైంది... మునుపెన్నడూ లేని విధంగా తొలిసారిగా సింగిల్ షాట్, సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈసినిమా మన ముందుకు వస్తోంది...

## 'సైంధవ్' అద్భుతంగా ఉంటుంది: శైలేష్ కొలను

**విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్.. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు.. సంక్రాంతి కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది... ఇప్పటికే టీజర్, పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయినపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ఈచిత్రం జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు శైలేష్ కొలను మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రం ఎలా స్టార్ట్ అయ్యింది?**

హిట్ 2 తర్వాత నిర్మాత వెంకట్‌ఆరు, వెంకటేష్‌గారిని కలవమని చెప్పారు.. వెంకటేష్ గారిని కలిశాను.. సినిమా బాగా తీశానని అభినందించారు. మొదటి కలిసినపుడు అసలు సినిమా గురించి మాట్లాడలేదు.. జనరల్ లైఫ్ గురించి సరదాగా మాట్లాడుకునేవాళ్లం.. రెండు మూడు మీటింగ్స్‌లో మా మధ్య మంచి బాండ్ ఏర్పడింది.. తర్వాత కలిసి ఒక సినిమా చేస్తే బాగుంటుంది కదా..అని ఇద్దరికీ అన్పించింది.. తర్వాత ఐడియాను డెవలప్‌చేసి పూర్తిస్క్రిప్టుగా చెప్పా ను.. కథ మొత్తం విని ఓ హగ్‌ఇచ్చి ఇది చేస్తున్నాం..అని అన్నారు.

**హిట్‌తో రెండు విజయాలు అందుకున్నారు కదా.. దీంతో హ్యాట్రిక్ కొట్టాలనే ఒత్తిడి ఉందా?**



నేను ఎపుడూ ఒత్తిడి తీసుకోను.. నిజాయితీగా సినిమాలు తీసుకుంటూ వెళ్లటమేనా దృష్టి ఉంటుంది. జయాపజయాలు గురించి కాకుండా జర్నీని ఆస్వాదించే తత్వం నాది.. ఒక ప్రాసెస్‌ను ఫాలో అవుతూ నిజాయితీగా సినిమా తీస్తే కచ్చితంగా సినిమా విజయం సాధిస్తుందని నమ్ముతాను.. సైంధవ్ కూడ అదే అభిరుచితో చేశాను.

**వెంకటేష్‌గారి 75వ చిత్రం కదా.. ఆ ఒత్తిడి ఉందా?**

మొదట లేదు.. గత వారం రోజులుగా ఉంది.. ఈవెంట్స్‌లో వెంకటేష్‌గారి ఏవీలు చూస్తున్నపుడుఇంత అద్భుతమైన జర్నీ ఉన్న హీరోతో సినిమా చేశామా? అనే టెన్షన్ వస్తుంది.. నిజానికి ఈ ఒత్తిడి వెంకటేష్‌గారు మా వరకూ తీసుకురాలేదు. అంత చక్కగా మాతో కలిసిపోయారు. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం.. వెంకటేష్‌గారి 75వ చిత్రం ఎలా ఉండాలో అలా చేశాం.. అందరినీ నచ్చేలా తీర్చిదిద్దాం

**ఆర్య, ఆండ్రియా, రుహాని ఇలాంటి ప్రముఖ తారాగణం తీసుకోవటానికి కారణం?**

ఇందులో ప్రతిపాత్ర ఒక విషయాన్ని కమ్యూనికేట్ చేస్తుంది.. ఆ కమ్యూనికేటషన్ వైడర్ ఆడియెన్స్‌కి చేర్చాలి.. అరుదైన వ్యాధితో బాధపడుతున్న వారి పోరాటానికి బలమైన గొంతుల లేదు.. రూ.17కోట్ల ఇంజక్షన్ కోసం తపనపడే పేరెంట్స్ గురించి, వారి పోరాటం, గురించి మనకు పెద్దగా అవగాహన లేదు. అలాంటి అవగాహన తెప్పించాలనే వైడర్‌గా కమ్యూనికేట్ చేసే నటులు కావాలి.. అలాంటి గొప్ప ఉద్దేశ్యంతో కథ నచ్చి వారు ఇందులో భాగమయ్యారు.. ముఖ్యమైన క్యామియో రోల్స్‌లో కన్పిస్తారు..

**ఇందులో ఎక్కువగా నైట్ సీక్వెన్సులు ఉన్నాయని అన్పిస్తోంది?**

అవును..ఈ కథ దాదాపు 70శాతం నైట్ జరుగుతుంది.. వెంకటేష్‌గారికి ఇది ముందే చెప్పాను..వెంకటేష్‌గారు, పాప, శ్రద్ధా శ్రీనాథ్ పాత్రలు ఆసక్తికరంగా పరిచయమవుతూ కథ చాలా హాయిగా మొదలవుతుంది.. 15 నిముషాల తర్వాత ప్రేక్షకులు తలతిప్పుకోలేరు.. అంత ఉత్కంఠభరితంగా ఉంటుంది.

**ఈచిత్రం ఇంద్రప్రస్థ సిటీ గురించి చెప్పండి?**

డ్రగ్ కార్టేల్స్, గన్ బిజినెస్, ఇలా పెద్ద స్కేలలో ఇందులో కథ జరుగతుంటుంది.. ఈ కథ సముద్రతీరంలో జరగాలి... వైజాగ్‌లో ఇంత పెద్ద కార్యకలాపాలు జరుగుతాయంటే నమ్మశక్యంగా ఉండదు.. ముంబైలో పెట్టుకుంటే నేటివిటీ పోతుంది.. అందుకే ఇంద్రప్రస్థ అనే ఫిక్షన్‌ల టౌన్‌ను క్రియేట్ చేశాం..

**సైంధవ్2 ఉంటుందా?**

హిట్ 1ని ప్రేక్షకులు ఇష్టపడ్డారు కాబట్టి హిట్ 2 తీశాం.. సైంధవ్‌ను ప్రేక్షకులు ఇష్టపడితే తప ్పకుండా పార్ట్2 చేస్తామనే నమ్మకం ఉంది.. పార్ట్2 చేసే అవకాశం ఉన్న కథ ఇది.. ప్రేక్షకులు కోరకుంటే తప్పకుండా వెంకటేష్‌గారు నేను కలిసి సైంధవ్2 చేస్తాం.




## తప్పకుండా విజయం సాధిస్తుంది: 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' ఫస్ట్‌లుక్ లాంచ్‌లో దిల్‌రాజు

ప్రముఖ హాస్యనటుడు వెన్నెల కిశోర్, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో రైటర్ మోహన్ ఓ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపొందుతోంది.. శ్రీగణపతి సినిమాస్ బ్యానర్‌పై లాస్యరెడ్డి సమర్పణలో వెన్నెపూస రమణరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రానికి శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను పెట్టారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కూడ ముఖ్యఅతిథిగా హాజరై ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు..



దిల్‌రాజు మాట్లాడుతూ, ఈ వేడుకకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. టైటిల్ ఆకట్టుకుంటోంది.. 24 మంది డైరెక్టర్లతో ఒక టైటిల్‌ని లాంచ్ చేయటం చాలా అరుదు అని అన్నారు. సినిమాలో సరికొత్త వైబ్ కన్పిస్తోందని అన్నారు. మంచి వినోదం ఉంటుందని, నమ్మకం కలుగుతుందన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.. అనన్య నాగళ్ల మాట్లాడుతూ, ఇంతమంది మధ్య మా సినిమా ఫస్ట్‌లుక్ విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం ఒక పజిల్ లాంటిదని అన్నారు.. ఏం జరుగుతోందనే క్యూరియాసిటీ ఉంటుందన్నారు. దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. చాలా మంచి నిర్మాణ విలువలతో తీసిన చిత్రమన్నారు. ఫన్‌తో కూడిన చిత్రమన్నారు. దర్శకుడు రైటర్ మోహన్‌మాట్లాడుతూ, ముందుగా 24 మంది దర్శకులకు ధన్యవాదాలు అని అన్నారు. వెనె ్నల కిశోర్‌గారు ప్రధాన పాత్రలో నటించారని తెలిపారు.. ఆద్యంతం ఫన్నీగా థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు.. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ రామ్‌బాల, నాగ మహేష్ తదితరులు మాట్లాడారు.

## విజయ్ దేవరకొండచే 'కన్యాకుమారి' టీజర్

ఆనంద్ దేవరకొండ హీరోగా పుష్పక విమానం సినిమాను రూపొందించి ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు దామోదర. ఆయన ప్రస్తుతం రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక, నిర్మాతగా కన్యాకుమారి సినిమాను తెరకెక్కించారు.. గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ హీరోహీరోయిన్లుగా నటించారు. సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.. టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. టీజర్ చాలా బాగుందని ప్రశంసించిన ఆయన ఈచిత్రం టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.. తను అనుకున్న విషయాన్ని ముఖం మీద చెప్పే శ్రీకాకుళం అమ్మాయి కన్యాకుమారి పెళ్లి చూపులకు వచ్చిన అబ్బాయిని నీది సిగ్గు కదా.. అని అడిగే బెరుకులేని యువతి.. అందానికి ఊర్లో అబ్బాయిలు వెంటపడితే చెంపచెళ్లుమన్పిస్తుంటుంది.. యూనిక్ కాన్సెప్ట్‌తో పుష్పక విమానం సినిమాను రూపొందించిన దామోదర తన రెండో ప్రాజెక్టుతో మంచి విలేజ్ డ్రాప్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించినట్టు తెలుస్తోంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## 'కొత్త రంగుల ప్రపంచం'

30 ఇయర్స్ పృథ్వీ దర్శకత్వంలో వస్తున్న సినిమా కొత్త రంగుల ప్రపంచం.. క్రాంతి, శ్రీలు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. ఈసినిమా ఈనెల 20న విడుదల కానుంది... గతంలో రిలీజ్ అయిన టీజర్,సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారిచే రిలీజ్ అయిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో క్రాంతి మాట్లాడుతూ, ఈసినిమాలో నాకు చాలా మంచి రోల్ ఇచ్చారన్నారు. హీరోగా మంచి




అవకాశం ఇచ్చిన పృథ్వీరాజ్‌గారికి కృతజ్ఞతలు అని అన్నారు. హీరోయిన్ శ్రీలు మాట్లాడుతూ, నన్ను హీరోయిన్‌గా ఎంపికచేసి సినిమా తీసినందుకు థాంక్స్ అని మేకర్స్‌కు తెలిపారు. .దర్శకుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ, నన్ను ఇన్నాళ్లు ఆర్టిస్టుగా ఎంతో ఆదరించారని, ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నానని అన్నారు. కొత్త రంగుల ప్రపంచం అంటే ముందే చెప్పానని, కొత్తవాళ్లు కంప్లీట్‌గా కొత్త హీరో, హీరోయిన్, దర్శకుడు ఇలా అంతా కంప్లీట్‌గా కొత్తవారితో చేసిన చిత్రమ న్నారు.. మంచి ప్రోడక్ట్‌తో మీముందుకు వస్తున్నామన్నారు. కచ్చితంగా ఈసినిమా మంచి సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.అందరూ కష్టపడి పనిచేశారని తెలిపారు.. ఈనెల 20న సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు.

## జై బైరిపురం నుండి తీదాపాలో భారీ చేరికలు ..

కంచిలి, జనవరి 9,ప్రభాతవార్త



కంచిలి మండలం జై భైరపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు జరిగాయి. మంగళవారం జె బైరిపురం పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం ఎమ్మెల్యే బెందాళంఅశోక్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జై భైరపురం పంచాయతీ నుంచి సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే బెండలం అశోక్‌బాబు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు యువ వైద్యురాలు గన్ని పవిత్ర ససమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని ప్రజలు జగన్ పరిపాలన పై విసిగి చెందారని ఐదు సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి లేక వెనుకబడిపోయిందని మరల చంద్రబాబు వస్తే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య మాదిని రామారావు, పూర్ణచంద్రరావు, గన్ని శ్రీను, అధిక సంఖ్యలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో పండుగ ఉత్సవాలు..

కంచిలి, జనవరి 9 ప్రభాతవార్త



స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో పండగ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం సిహెచ్. ఉమామహేశ్వరి, రెస్పాండెంట్ సిహెచ్. ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరుప బడ్డాయి. ఈ ఉత్సవాల్లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దక్షిణాదిన గల రాష్ట్రాల్లో ముఖ్యమైన నృత్యాలు చేసి పలువురుని ఆకర్షించు చేశారు. స్థానిక ఎంఈఓ చిట్టిబాబు పాఠశాలలో జరుగు ఉన్న ఉత్సవాలను చూసి చిన్నారులను అభినందించారు. థియేటర్ పాఠశాలలో విద్యార్థులు ఇటువంటి కార్య క్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయం అని కనుమరుగవుతున్న హిందూ సంస్కృతిని విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు చూపించడం ఎంతో గొప్ప విషయం అని చెప్పారు.ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాదయాత్ర స్ఫూర్తితో సంక్షేమ ఫలాలు

ఇచ్చాపురం, జనవరి9, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాటి ప్రతిపక్ష నాయకుని హోదాలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర స్ఫూర్తితో సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయి రాజు అన్నారు. పాదయాత్ర పూర్తి అయి 10 ఏళ్ళు నిండిన సందర్భంగా ముగింపు స్థూపం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఈనెల 19న విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభం సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మున్సిపల్ ఛైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పడా నారాయణమ్మ, మండల అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ ఆసి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌళిక వసతులు కల్పనే ధ్యేయం

సంతబొమ్మాళి, జనవరి 8, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి మౌళిక వసతులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని జెడ్పిటిసి పాల వసంత రెడ్డి అన్నారు. వడ్డితాండ్ర గ్రామం జగన్నాధస్వామి ఆలయ ప్రాంగణంలో బోరుబావి నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు కోరిక మేరకు ఇక్కడ బోరుబావి కోసం జడ్పీ నిధులు నుంచి లక్షా 50వేలు మంజూరు చేశామని తెలిపారు. ముక్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక పక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహన్ రెడ్డి నే ముఖ్య మంత్రి గెలిపించాలని వసంత రెడ్డి కోరారు. కో- ఆప్షన్ మెంబర్ అనంతు హన్నురావు, వైస్సార్సీపీ నాయకులు కళింగపట్నం అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు మాయమాటలు నమ్మవద్దు

సంతబొమ్మాళి, జనవరి 8, ప్రభాతవార్త



ఎన్నికల ముందు టిడిపి నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని.. వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మొద్దని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దువ్వాడ వాణి, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి అన్నారు. సంతబొమ్మాళి మండల పరిధిలోని సంతబొమ్మాళి, నౌపడ సచివాలయంలో సోమవారం వీరు పింఛన్లను పంపిణీ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెదేపా నాయకులు ఎన్ని కుట్రలు పన్నిన జగనన్న ప్రభుత్వ విజయాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమరావు, స్థానిక సర్పంచ్ లు కళింగ పట్నం లక్ష్మి అప్పారావు, పిలకా బృందావతి రవికుమార్ రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండరు ఆవిష్కరించిన జడ్పీటీసీ

### కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సాయి వినీత్ విద్యా సంస్థల అధినేత

సంతబొమ్మాళి, జనవరి 9, ప్రభాతవార్త



వార్త దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండరును సంతబొమ్మాళి జడ్పీటీసీ పాల వసంత రెడ్డి మంగళవారం తన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కోత మధు సుధన రావు తన స్వగృహంలో వార్త పత్రిక క్యాలెండరును ఆవిష్కరించారు. పూండికు చెందిన సాయి వినీత్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ చాపర కోదండ రావు, డాక్టర్ కె లీల డెప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ(వీఆర్)లు విద్యా సంస్థల ప్రాంగణంలో వార్త దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



రాజకీయ పార్టీలకు కొమ్ము కాయకుండ ఎల్లప్పుడూ ప్రజలు పక్షం నిలిచే వార్త దినపత్రిక మరింత ముందుకు కొన సాగుతూ ప్రజలకు మంచి వార్తలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ పాలిన శ్రావణి శ్రీనివాస్, భావన పాడు సర్పంచ్ బుడ్డా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాదం ఆధారిత డెజర్ట్‌తో ఆరోగ్యం

గార, జనవరి 9, ప్రభాతవార్త

ఆహారం డెజర్ట్‌లను ఆస్వాదించడానికి అనువైన ఒక సీజన్. ముఖ్యంగా మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులతో బాధ పడుతూ వున్నట్లయితే, తినే తీపి వంటకాల బాదం క్యారెట్ హల్వా రెసిపీ ఉత్తమమని ఆహార రంగ నిపుణులు వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన రీతిలో దృష్టిని ప్రోత్సహించడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం గుండె ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను బాదములు అందిస్తాయన్నారు. కొన్ని బాదంపప్పులను వంటలలో చేర్చడం వల్ల రుచి పరంగా మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని మరియు పోషక లక్షణాలను కూడా పెంచుతుందన్నారు. బాదంపప్పును క్యారెట్‌తో కలిపి హల్వా చేయడం చాలా సులభమైన వంటకం అన్నారు. ఈ బాదములలో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లావిన్, జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.

## ఆయాకి పండుగ కానుక

ఇచ్ఛాపురం జనవరి9, ప్రభాతవార్త



బెల్లుపడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆయా ఎర్రమ్మకి సంక్రాంతి కానుక ఉపాధ్యాయులు చీరలు బహుకరించారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నల్ల నీలాచలం, పిన్నింటి ప్రత్యూష, సత్యానంద్, దేవి, పుష్పలత పాల్గొన్నారు.

## 14వ వార్డ్‌లో పింఛన్లు పంపిణీ

ఇచ్చాపురం, జనవరి9,ప్రభాతవార్త



వైస్సార్ పెన్షన్ కానుక పింఛన్లు 14వ వార్డ్‌లో పంపిణీ చేశారు. జిల్లా వైస్సార్సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ,మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ అందజేశారు. రూ.3 వేల పెంచిన పింఛన్లు, కొత్తగా మంజూరు అయిన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ హుస్సేన్, వాలంటీర్ హేమలత పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం కన్నెర్ర

కోటబొమ్మాళి, జనవరి 9, ప్రభాతవార్త



అంగన్వాడీలు 28 రోజులుగా కనీసవేతనాలు కోసం సమ్మె చేస్తుంటే వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారం చేయడం చేతకాని ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం దుర్మార్గమని అంగన్వాడీలు మండి పడ్డారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, వేతనంలో సంఘం పించన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లును ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, గొండు నీలన్న, దుంపల సుధర్శన, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్ర ఓ ప్రభంజనం

### టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త ధ్రువ్వాడ వాణి

టెక్కలి, జనవరి 9, ప్రభాతవార్త



ప్రజా సంకల్పయాత్ర నేటి ప్రజా సంక్షేమ పాలన స్థాపనకు నాంది అని అది ఒక ప్రభంజనమని టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. ప్రజా సంకల్పయాత్ర ముగించి నేటికీ ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళ వారం టెక్కలిలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వాడ వాణి మాట్లాడుతూ నేడు పేద ప్రజల పక్షాన పాదయాత్ర చేసి ప్రతి సమస్యను తెలుసుకొని వాటిని మేనిఫెస్టో రూపంలో తీసుకొచ్చి సంక్షేమ పాలన అందించేందుకు ఈ ప్రజాసంకల్పయాత్ర ఓ నాంది అని తెలిపారు. ఆ మహానేత ఆశయ సాధన దిశగా ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి దాని తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకే ప్రజాదరణ లభించిందని చారిత్రక అంశాలుగా మిగిలాయని ఆమె పేర్కొన్నారు. నాడు ప్రజాసంకల్పయాత్రలో తెలుసుకున్న ప్రతి సమస్యను మేనిఫెస్టో రూపంలో పొందుపరిచి ఆ హామీలను 100% నెరవేర్చినటువంటి ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సౌకర్యం ఏర్పాటు చేయడం గానీ ఇంటింటికీ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం అటువంటివన్నీ కూడా ఆరోజు ప్రజాసంకల్ప యాత్రలో తెలుసుకున్నటువంటి సమస్యలకు పరిష్కారమేనని ఆమె పునరుద్ఘాటించారు. పేద ప్రజలు అందరికీ అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ పునరుద్ధరించుకునేందుకు సార్వత్రిక ఎన్నికల కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో వున్న నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు వైస్ ఎంపీపీలు పిఎసిఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల కన్వీనర్లు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు , వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు,కన్వీనర్లు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాడిరైతులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, జనవరి 9, ప్రభాతవార్త



పశువులకు శీతాకాలంలో ఎక్కువ వ్యాప్తి చెందుతున్న గాలికుంటు వ్యాధిపై పాడిరైతులు అప్రమ్మంతగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలో దంత, గంగరాం, గుంజిలోవ, మంచాలపేట, తాటిపర్తి, లఖందిడ్డి తదితర గ్రామాలలో 867 పశువులకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టికాలను వేయటం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందజేస్తున్న గాలికుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు తప్పనసరిగా వేయించుకోవాలని సూచించారు. నాలుగుమాసాల దూడల వయసు నుంచి అన్ని వయసు పశువులకు వేసుకోవచ్చునని, మూడు మాసాలు లోపల దూడలకి, అనారోగ్య పశువులకు, నిండు చూడుతో ఉన్న పశువులకు వేయకూడదని తెలిపారు. అలాగే చల్లని వాతావరణంలో అనగా ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈ టీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేసాక ఆరుబయట మేపుకు తీసుకు వెళ్ళకూడదని పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, సర్పంచ్‌లు పేడాడ వెంకటరావు, గొండు చాందిని, మురళి, పశువైద్య సిబ్బంది బలరాం, జ్యోతి, లక్ష్మీనరసమ్మ, ధర్మారావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైతిక విలువలు అవసరం: విశ్రాంతి ప్రిన్సిపాల్ పి.రాంబాబు

హిరమండలం, జనవరి 9, ప్రభాతవార్త



స్థానిక శ్రీరామ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ పోటీ ప్రపంచంలో నిరంతరము విద్యార్థులు ఇష్టముతో శ్రమించాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని, విద్య తో పాటు నైతిక విలువలు చాలా అవసరమని, అప్పుడే అనుకున్న ఉన్నతమైన స్థాయిలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పట్నాయక్ మాస్టారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి వారిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. శ్రీ రామేశ్వరీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ యుగంధర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద ప్రసంగాలు వినడం ద్వారా ఉన్నత విలువలను పెంపొందించి వచ్చినని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆర్ గోపాల్ రావు, ఏవో జి సురేష్, రెడ్డి అప్పారావు మాస్టారు, జి విశ్వనాథం, శ్రీరామ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ శాంతారావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సాయి వినీత్‌లో సంక్రాంతి సంబరాలు

### అలరించిన కోలాటం, చిన్నారుల నృత్యాలు

సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త



తెలుగు జాతి సంప్రదాయబద్ధంగా జరుపుకునే సంక్రాంతి పండుగ పూండి లోని సాయి వినీత్ విద్యాసంస్థలలో ముందే వచ్చింది. సాయి వినీత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్ పీ వైస్ ఛైర్పర్సన్ పాలిన శ్రావణి శ్రీనివాస్, ప్రత్యేక అతిథులుగా గోవిందపురం సర్పంచ్ పాలినరమ్య చిరంజీవి, పెద్ద మురహరిపురం సర్పంచ్ గోరకల వసంత స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచీకరణ పెరిగిన సాంకేతిక యుగంలో మన సంస్కృతి సంప్రదాయాలు మర్చిపోతున్నామన్నారు. సాయి వినీత్ విద్యాసంస్థలు మళ్ళీ వీటిని గుర్తు చేసి భవిష్యత్తు తరాలకు తెలియజేస్తున్నాయని కొనియాడారు. అలాగే విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత, మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రత్యేకతలను వివరించారు. అంతకు ముందు భోగి మంటలు, గాలిపటాలు ఎగరవేయుట, గంగిరెద్దులాట, డూ..డూ.. బసవన్న, చిన్నారులకు భోగి పళ్ళు, తప్పిటగుళ్ళు, బొమ్మల కొలువు పండగ, ముగ్గుల పోటీలు వాటి కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ కె లీల కోలాటం బృందం తో కలసి ఆడటం బాగా ఆకట్టు కున్నాయి. విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేశారు. విద్యార్థులచే ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి విశిష్టత భావితరాలకు తెలియజేసేందుకు ఈ వేడుకలు నిర్వహించినట్లు సాయి వినీత్ విద్య సంస్థల అధినేత డాక్టర్తై కోదండ రావు లిపారు. ఈ సందర్భంగా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ డాక్టర్ చాపర సాయి వినీత్, డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కొత్తకోట లీల( డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ (విఆర్ ), మేనేజ్మెంట్ అండ్ స్టాఫ్, స్కూల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, డైట్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## లక్ష్మీపురంలో గడపగడపకు ఊహించని స్పందన

రేగిడి, జనవరి 9, ప్రభాతవార్త



మండలం లక్ష్మీపురం గ్రామంలో గ్రామ సర్పంచి కెంబూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం నకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, రాజాంనియోజకవర్గ ఇంచార్జ్ తలే రాజేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విక్రాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సమస్యలు ఈ విధంగా తెలుసుకోవచ్చని అన్నారు. గ్రామ సర్పంచ్ కెంబూరు వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీలు అచ్చెం నాయుడు, జగన్మోహన రావు, రేగిడి మండల వైసీపీ సీనియర్ నాయకులు కింజరాపు సురేష్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కష్టతరంలో ఉన్న ఏ విషయంలోనూ వెనుకంచి వేయకుండా ప్రజల గురించే ఆలోచించి ప్రజలు కష్టాలే తన కష్టాలుగా భావించి ఎన్నో పథకాలు తీసుకువచ్చి ప్రజలకు అండగా ఉన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గ్రామములో ఎప్పటికప్పుడు నిత్య పరిశీలన చేస్తూ ఉండటం జరుగుతుందని ప్రజల నుండి ఎలాంటి సమస్య వచ్చిన వెంట వెంటనే అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తీర్చే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని వారి శ్రేయోభిలాషి తమ శ్రేయోభిలాషి అని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి గడపగడప కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని కానీ లక్ష్మీపురం గ్రామంలో గడపగడప కార్యక్రమం మంచి స్పందన చూడడం జరిగిందని వైస్ ఎంపీపీ అచ్చం నాయుడు జగన్మోహన్ వైసీపీ సీనియర్ నాయకులు కింజరాపు సురేష్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు అచ్చంనాయుడు, జగన్మోహన్ రావు, ఎంపీటీసీ అప్పలనాయుడు, సర్పంచ్ కెంబూరు తేజోవతివెంకటేశ్వరరావు, వైసిపి సీనియర్ నాయకులు సురేష్, కరణం శ్రీనివాసరావు,కింజరాపు, ముంజేటి కిషోర్, పిల్లా గౌరి నాయుడు గారు, ఏవి పురం సర్పంచ్ వెంకట నాయుడు, మండల అధికారులు ఎంపీడీవో శ్యామల కుమారి ఏవో మురళీకృష్ణ, వీఆర్వో దొర, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం అసెంబ్లీ టికెట్టు స్థానికులకే కేటాయించాలి

### లోతుగెడ్డ తులసి వరప్రసాదరావుని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం -5మండలాల వైఎస్సార్సీపీ నాయకులు -స్థానికేతర్లకి ఇచ్చిన ఎడల ముకుమ్మడిగా రాజీనామా చేస్తాం

పాతపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో స్థానిక నాయకుడు లోతుగడ్డ తులసి వరప్రసాద్ రావు అసెంబ్లీ టికెట్టు కేటాయించినట్లయితే భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. అంతేకానీ స్థానికేతర్లకు టిక్కెట్ ఇచ్చిన ఎడల పాతపట్నం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అందరూ మూకుమ్మడిగా రాజీనామా చేస్తాం అని ఉద్ఘాటించారు. స్థానికేతర్ల పాలల్లో పాతపట్నం నియోజకవర్గ ప్రజలు మోసపోయమని ఇకపై మోసపోయే పరిస్థితి లేదని వలస పాలన అంతమొందించి స్థానిక నాయకత్వానికి పట్టం కడతామని తెగేసి చెప్పారు. వైఎస్ఆర్సిపి పార్టీ లో కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకొని అధిష్టానం గుర్తించి ఇప్పటికైనా స్థానిక నాయకుడు లోతుగడ్డ తులసి వరప్రసాద రావు గారికి టిక్కెట్ కేటాయించినట్లయితే ఆయన్ని భారీ మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డి గారికి బహుమతిగా ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తామని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమం లో పాతపట్నం మండలం వైఎస్ఆర్సీపీ మాజీ మండల అధ్యక్షులు రేగటి షణ్ముఖరావు, మెలియాపుట్టి మండల మాజీ వైస్ ఎంపీపీ బండి జగన్నాథం, పాతపట్నం మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మజ్జి భుజంగరావు,పాతపట్నం వైఎస్సార్సీపీ నాయకులు వెలమ సంఘం స్టేట్ డైరెక్టర్ గంగు వాసు, కొత్తూరు మండల మాజీ అధ్యక్షులు లోతుగెడ్డ తాతబాబు, ఎల్ ఎన్ పేట నీటి సంఘం అధ్యక్షులు పారసిల్లి గణపతి రావు, ఎద్దు భాస్కరరావు, పెద్దింటి తిరుపతి, పెద్దింటి గిరిబాబు, సర్పంచ్లు, ఎంపీటీసీ లు కొయిలాపు శ్రీనివాసరావు, ఆగతముడీ రంజిత్ కుమార్, నిమ్మాక రామకృష్ణ, కోరంగి మల్లేష్, అగతముడి నాగేశ్వరరావు, పారసిల్లి రాజారావు, పాడి కృష్ణారావు, ముల్లెటి శ్రీనివాస అచారి,పాడి వెంకటేశ్, తూత కృష్ణ రావు, సవర చిన్నబాబు, బసవ రమణ మూర్తి, రెగాన తిరుపతి రావు, ఉమ్మడసెట్టి వెంకటేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

## వైసీపి విధానాలపై మండిపడ్డ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కలమట

### గురండి రోడ్ షోలో పాల్గొన్న ఎంపి రామ్మోహన్నాయుడు -దాశరథీపురంలో 65 కుటుంబాలు తెదేపా తీర్థం -గురండి గ్రామంలో అంతా పసుపు మయం

కొత్తూరు, జనవరి 9,ప్రభాతవార్త



కొత్తూరు మండలం గురండి పంచాయితీలో దాశరథీపురం గ్రామంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజ రాపు రామ్మోహ న్నాయుడు, పాతపట్నం తేదేపా ఇన్చార్జ్ పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకట రమణ మూర్తి ఆధ్వర్యంలో దాశరథీపురం గ్రామానికి చెందిన మజ్జి అరవిందు శైలాడ అశోక్, శైలాడ రవి, నెలురోతు వెంకటరమణ, సంద్రి అనందరావు, గేదెల లక్షణరావు, పెనుగుదురు ఢిల్లేశ్వరరావు, పారసెల్లి గోవింద, మజ్జి గోవింద మజ్జి గోపాల్ సహా 65 కుంటుంబాలు మంగళవారం వైకాపా పార్టీని వీడి తెలుగు దేశం పార్టీ తీర్థం తీసుకున్నట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఇరువురూ వారందరికీ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేశారు.అనంతరము గురండి గ్రామంలో రోడ్ షోలో పాల్గొన్నారు.వైసీపీ పాలనలో వైఫల్యాను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై వైసీపీ దుర్మార్గాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అలాగే తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్రానికి ఎంత అవసరమో ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా తెలియజేయాలనీ పాతపట్నం నియోజకవర్గ ఇంచార్జి కలమట వెంకటరమణమూర్తి సూచించారు.అంతకంటే ముందు ఎంపి రామ్మోహన్నాయు డు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొన సాగుతుందన్నారు. రాష్ట్రంలో అరాచక, దౌర్జన్య కాండ లాంటిపాలన సాగుతుందని విమర్శలు గుప్పించారు. అభివృద్ధి చేస్తాడని వైఎస్ జగన్ కు ప్రజలు అవకాశమిస్తే అది వదిలేసి కక్షసాధింపుపై దృష్టిపెట్టారని అన్నారు.2024లో అధికారం చేతబట్టేది చంద్రబాబునాయుడే అన్న సంగతిని ప్రజలకు గుర్తుచేశారు.రాష్ట్రాన్ని అభివృద్ధిపథం లో నడపగల ఒక్క చంరబాబుకు మాత్రమే ఉందన్నారు.రాష్ట్రంలో ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రభుత్వ స్కీముల పేరుతో స్కాములకు పాల్పడుతోందని స్పష్టం చేసారు. పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ ధనాన్ని వినియోగిస్తున్నారన్న సంగతిని ఆయన ప్రజలకు వివరించారు.వైసీపీ ప్రభుత్వం, జగన్ పాలనా వైఫల్యాలు అడుగడుగునా కనబడుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్తోందన్నారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడం తప్ప అభివృద్ధి శూన్యం. ప్రభుత్వం ప్రజాస్వామిక, ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోంది. ప్రభుత్వ లోపాలు ఎత్తిచూపితే, అవినీతిని ప్రశ్నిస్తే కక్షగట్టి కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఎంపీటీసి అగతముడి బైరగినాయుడు, అధ్యక్షులు పో త్రుకొండ మోహనరావు, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 15వ రోజుకి చేరుకున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

ఇచ్చాపురం, జనవరి9,ప్రభాతవార్త



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె 15 వ రోజుకి చేరుకుంది. 14 వ రోజు పంగ నామాలతో జపం చేశారు. అంతకు ముందు రోజు అన్యమత పార్ధన చేసారు. డిమాండ్ల నెరవేర్చాలని కోరారు.

10-01Pg10exHMNWJQETG:Layout 1 1/1/02 5:48 AM Page 1






మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి నుంచి ధ్యాన్‌చంద్ అవార్డు (లైఫ్‌టైమ్) సుశ్రీ కవితా సెల్వరాజ్, అర్జున అవార్డు అజయ్‌కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్) అందుకున్న దృశ్యం

# అర్జున అవార్డు అందుకున్న పేసర్ షమీ

## ఖేల్‌రత్న అవార్డు అందుకున్న సాత్విక్ చిరాగ్‌జోడీ

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడాపురస్కారాల ప్రధానోత్సవం దేశరాజధాని ఢిల్లీలో రాష్ట్రపతిద్రౌపది ముర్ముచేతులమీదుగా జరిగింది. భారత స్టార్ బ్యాడ్మింటన్‌జోడి రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్,చిరాగ్‌శెట్టిలు దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్‌రత్న అవార్డు సొంతంచేసుకుంది. టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్‌షమీ దే శ రెండో అత్యున్నత క్రీడా పురస్కారం అర్జున అవార్డును అందుకున్నారు. అర్జున అవార్డు ఒక కల. జీవితకాలం గడిచిపోతున్న ఎంతోమంది ఈ అవార్డును అందుకోలేకపోతున్నారు. నేను ఈ అవార్డుఎంపికయినందుకు ఎంతో సంతోషంగా ఉందని షమీ అన్నాడు. సాత్విక్ చిరాగ్‌జోడి ఆసియా క్రీడల్లో స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, కామన్‌వెల్త్‌క్రీడల్లో రజత పతకాలతో మెరిసింది. 2న23 వన్డేప్రపంచ కప్‌లో షమీ అసాధారణ ప్రదర్శన చేసాడు.

ఏడు మ్యాచ్‌ల్లో 24 వికెట్లతో భారత్‌ఫైనల్ చేరడంలో కీలకపాత్రపోషించాడు. అత్యధిక వికెట్ల వీరుల జాబితాలోనూ అతడిదే అగ్రస్థానం. ప్రపంచకప్‌లో ఒక్కసారి ఐదు వికెట్లు సాధించడం ఎంతో కష్టం. అలాంటిది షమీ ఏకంగా ఐదుసార్లు ఈ ఘనత సాధించాడు. మొత్తం 26 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలనుంచి ఈషాసింగ్ షూటింగ్‌లోను, మహ్మద్ హుసాముద్దీన్ బాక్సింగ్‌లోను, అజయ్‌కుమార్‌రెడ్డి అంధుల క్రికెట్‌లకు ఈ అవార్డులు దక్కాయి.

# న్యూలాండ్స్ పిచ్‌పై ఐసిసి ఫైర్!



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతోజరిగిన రెండో టెస్టులో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ విజయంకంటే ఈ మ్యాచ్‌కు వాడినపిచ్ ఇపుడు వివాదాలురేకెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌కేవలం ఒకటిన్నర రోజుల్లోనే ముగిసింది. టెస్టుక్రికెట్‌చరిత్రలో ఇంతవేగంగా ముగిసిన మ్యాచ్‌గా కేప్‌టౌన్ టెస్టు రికార్డుల్లోకి వచినచంది. ఈపిచ్‌పై పేసర్లు పండగచేసుకున్నారు. తొలిరోజు ఏకంగా 23వికెట్లు నేలకూలాయి. ఈమ్యాచ్‌లో ఉపయోగించిన పిచ్‌పైసర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ పిచ్‌పై ఇరు జట్ల కెప్టెన్‌లు డీన్ ఎల్గర్, రోహిత్‌శర్మలు సైతం అసంతృప్తి వ్యక్తంచేసారు. ఈక్రమంలోనే ఐసిసి కేప్‌టౌన్‌లోనిన్యూలాండ్స్ పిచ్‌పై ఆగ్రహం వ్యక్తంచేసింది. రెండోటెస్టుకు ఉపయోగించిన పిచ్‌న ఆసరికంగా ఉందనిఐసిసి చురకలువేసింది. నిబంధనలప్రకారం దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డును మందలిస్తూ నూనయలాండ్‌పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ విధించింది. ఈ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన క్రిస్‌బ్రాడ్ నివేదికప్రకారం ఐసిసి ఈ నిర్ణయం తీసుకుంది. న్యూలాండ్స్‌లోనిపిచ్ బ్యాటింగ్‌చేయడంకష్టంగా మారింది. మ్యాచ్ జరుగుతున్న కొద్దీ బంతి భయంకరంగా బౌన్స్ అయింది. షాట్లు ఆడేందుకు చాలా కష్టం అయింది. బౌన్స్‌కారణంగానే వికెట్లు కూడా ఎక్కువ నేలకూలినట్లుబ్రాడ్ అన్నాడు. ఆరు డీమెరిట్ పాయింట్లువస్తే ఆపిచ్‌ను ఏడాదిపాటు నిషేధిస్తారు. ఆ పిచ్‌పై ఏడాదిపాటు ఎలాంటి అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్‌లు జరగవు. 642 బంతుల్లోనే ముగిసిన ఈటెస్టులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌ఎంచుకున్న సఫారీజట్టు 55 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులుమాత్రమేచేసింది. ఆట తొలిరోజే బౌలర్లు ఏకంగా 23 వికెట్లుతీసారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 176 పరుగులుచేయగా లక్ష్యాన్ని భారత్ మూడు వికెట్లనష్టంతోఛేదించేసింది.

## ఆత్మకథరాస్తున్నా.. సంచలనాలు చెపుతా

### ఆసీస్ మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్

**పెర్త్:** లాంగ్‌ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పిన ఆసీస్ మాజీఓ పెనర్ డేవిడ్ వార్నర్ తాను ఆత్మకథ రాస్తున్నట్లు ప్రకటించాడు. అందులో సంచలన అంశాలు ఉంటాయని, ప్రతి ఒకనక రూ షాక్ అవుతారని డేవిడ్ వెల్ల డించాడు. అవును నేను నా ఆత్మకథ



రాస్తున్నా. పుస్తకం ద్వారా ఎన్నో సంచలన విషయాలను మీతో పంచుకుంటా. ఆ బుక్ ఎందరినో షాక్‌కు గురిచేస్తుంద.ఇ నా కెరీర్‌ను కుదిపేసిన సాండ్‌పేపర్ వివాదంగు రించికూడాప్రస్తావిస్తా అని వార్నర్ బాయ్ అన్నాడు. ప్రపంచంలోని విధ్వంసక ఓపెనర్లలో ఒకడిగా పేరున్న వార్నర్ ఆటకు విజయంతో వీడ్కోలు చెప్పాడు. అదే సమయంలో వన్డేలకు కూడా రిటైర్మెంట్‌ప్రకటి స్తున్నట్లు చెప్పాడు. ఇకపై టి20లీగ్స్‌లో మాత్రమే కనిపిస్తానని చెప్పిన వార్నర్ శరీరం సహకరిస్తే ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు అందుబాటులో ఉంటానన్నాడు. కెరీర్ ఆసాంతం దూకుడే మంత్రగా ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఆస్ట్రేలియా విజయాల్లో కీలకంగా నిలిచాడు. నాలుగు ఐసిసిట్రోఫీలు గెలిచిన ఆసీ స్ జట్టు లో న భ్యు డ యి న వార్నర్‌ఓపెనర్‌గా పలురికార్డులు నమోదుచేసాడు. టెస్టులు, వన్డేలు, టి20ల్లో అత్యధిక సెంచరీలుచేసిన తొలి ఓపెనర్‌గా వార్నర్‌కు రికార్డు ఉంది. భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డును అతడు బద్దలుకొట్టాడు. వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో ఉంటేసచిన్ 45 శతకాలతో సెకండ్‌లో ఉన్నాడు. 451 ఇన్నింగ్స్‌లో ఈరికార్డుసాధిస్తే మాస్టర్‌బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు.



# హాకీ జట్టుకు కోచ్‌గా హెర్మన్ క్రూయిజ్

**న్యూఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్ ముందు హాకీ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. డచ్‌కోచ్ హెర్మన్‌క్రూయిజ్‌ను హైపర్ఫార్మర్స్ డైరెక్టర్‌గా నియమించింది. కోచ్‌గా రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న హెర్మన్‌ను హైపర్ఫార్మర్స్ డైరెక్టర్‌గా నియమించినట్లు తెలిపింది. కొత్తగా బాధ్యతలు చేపడుతున్న హెర్మన్‌ను హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టర్కీ అభినందించాడు. ఏడాది సెప్టెంబరు వరకూ హెర్మన్ ఈ పదవిలో ఉంటాడు. ఆతడు జాతీయ స్థాయిలో సీనియర్, జూనియర్ జట్లకు తన సేవలందిస్తాడు. గతంలో జూనియర్ వరల్డ్‌కప్‌లో భారత మహిళలు, పురుషులజట్లకు మెళకువలు నేర్పించిన అనుభవం ఆతడికి ఉంది. సర్టిఫైడ్ కోచ్, ఎడ్యుకేటర్ అయిన హెర్మన్‌ప్రత్యర్థి జట్లకు తగ్గట్టు వ్యూహాలు పన్నుతాడు. డిఫెన్స్‌ను బలోపేతంచేయడం, కీలకసమయాల్లో ఒత్తిడికి లోనుకాకుండా ఉండడం వంటి అంశాలపై ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలో దిట్ట.కోచ్‌గా సుదీర్ఘ అనుభవం ఉన్న హెర్మన్ ఎన్నో విజయాలు అందుకున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే డచ్‌క్లబ్ డెన్‌బాస్చ్ ఎనిమిదిసార్లు యూరోపియన్ కప్ ఛాంపియన్‌గా వచినచంది ఆ తర్వాత నెదర్లాండ్స్ మహిళల జట్టుకు 2006 నుంచి 2008లో కోచ్‌గా సేవలందించాడు. బెలారస్, ఇండోర్,ఔట్‌డోర్ జట్లకు 2016 నుంచి 2023 ఆగస్టువరకూ కూడా కోచ్‌గాపనిచేసాడు.

# ఎస్‌ఎ20కి సిద్ధం అవుతున్న ఫ్రాంచైజీలు



**జోహాన్స్‌బర్గ్:** భారత్‌తోపాటుప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఆసక్తి రేపుతున్న ఐపిఎల్‌లో భాగంగా ఉన్న ఫ్రాంచైజీలు దక్షిణాఫ్రికా వేదికగా కూడా తలపడుతునానయి.ఐపిఎల్‌లోని ఆరుఫ్రాంచైజీలు ముంబై, చెన్నై, హైదరాబాద్, లక్నో, ఢిల్లీ, రాజస్థాన్ యాజమాన్యాలు ఐపిఎల్‌కు ముందు సఫారీ గడ్డపై మరోసారి ఢీకొంటునాననయి. 2023లో సూపర్ సక్సెస్ అయిన దక్షిణాఫ్రికా 20 (ఎస్‌ఎ20) ఈ ఏడాది అలరించేందుకు సిద్ధం అయింది. గత ఏడాది ఎయిడెన్ మార్క్‌రమ్ సారథ్యంలోని సన్‌రైజర్స్ ఈస్ట్రన్ కప్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 10నుంచి ఫిబ్రవరి 10 వరకూ నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలోని ఆరువేదికల్లో జరగాల్సి ఉన్నఈ మినీ ఐపిఎల్ ఆసక్తికరంగా ఉంది. తొలిసీజన్‌లోనే సెకండ్‌ఎడిషన్‌లో కూడా ఆరుజట్లు పాల్గొంటాయి. ఎంఐ కేప్‌టౌన్, దర్బన్ సూపర్‌జెయింట్స్, జోబర్గ్ సూపర్‌కింగ్స్, పార్ల్‌రాయల్స్, సన్‌రైజర్స్, ఈస్ట్రన్ కేప్, ప్రిటోరియా క్యాపిటల్స్‌లు తలపడుతున్నాయి. ఈ ఎస్‌ఎ20 మానయచ్‌లు ఆరువేదికలత్లో జరుగుతాయి. న్యూలాండ్స్ కేప్‌టౌన్, ప్రిటోరియాలోని సెంచూరియన్‌పార్కు, దర్బన్‌లోనికింగ్స్ మీడ్, గబేరాలోనిసెయింట్ జార్జ్‌పార్క్, జోహాన్స్ బర్గ్‌లోని వాండరర్స్, పార్ల్‌లోని బొలాండ్ పార్కుల్లో జరుగుతాయి.

# ప్లేయర్ ఆఫ్‌ది మంత్ రేసులో ముగ్గురు క్రికెటర్లు




**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్స్ రేసులో ముగ్గురు ఆటగాళ్ల జాబితాను ప్రకటించింది. పురుషుల విభాగంలో ఈ అవార్డుకోసంముగ్గురు నరకికెటర్లను ఐసిసి క్రోడీకరించింది. ఈ జాబితాలోఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్, బంగ్లాదేశ్‌పేసర్ తైజుల్ ఇస్లాంలు ఉన్నారు. వీరుముగ్గురు డిసెంబరులో అద్భుతప్రదర్శన చేసారు. పాట్‌కమిన్స్ పరంగాచూస్తే స్వదేశంలో పాకిస్తాన్‌తోజరిగిన టెస్టు సిరీస్‌లో కమిన్స్ చెలరేగిపోయాడు. మెల్‌బోర్న్ వేదికగాజరిగిన మూడో టెస్టులో ఏకంగా పది వికెట్లతో కమిన్స్ సత్తాచాటాడు. అలాగే న్యూజిలాండ్‌తో డిసెంబరులోజరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం నిప్పులు చెరిగాడు. తొలి టెస్టులో ఆరువికెట్లు తీసిబంగ్లాకు చారిత్రక విజయం అందించాడు. అదే సిరీస్‌లో కివీస్ మిడిలార్డర్‌బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. బౌలింగ్‌లో ఐదు వికెట్లతో సత్తాచాటిన తర్వాత బ్యాటింగ్‌లోకూడా 87 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ముగ్గురిలో అవార్డు ఎవరిని వరిస్తుందోచూడాలి. ఇక మహిళల విభాగంలో భారత క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్, స్టార్ ఆల్‌రౌండర్ దీప్తిశర్మలు నిలిచారు. వీరిదనదరితోపాటు జింబాబ్వే బౌలర్ ప్రీసియస్ మరంగే తొలిసారి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు బరిలో నిలిచింది.

# వాణిజ్యం

# స్టాక్ సూచీల మందగమనం

**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు గురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ఉదయం ఉత్సాహంగానే ప్రారంభమైన సూచీలు, ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫలితంగా ఆరంభ లాభాల్లో చాలా వరకు కోల్పోయిన సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. మంగళవారం ఉదయం సెన్సెక్స్ 71,770.91 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఒకదశలో 72వేల మార్క్‌పైన ట్రేడ్ అయింది. అయితే చివరి గంటల్లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడి కి గురైన సూచి 71,307 వద్ద ఇంట్రాడేలో కనిష్టాన్ని నమోదు చేసింది. చివరికి 30.99 పాయింట్ల స్వల్ప లాభంతో 71,386.21 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 31.85 పాయింట్లు పెరిగి 21,544.85 పాయింట్ల వద్ద నిలిచింది. అయితే బ్యాంకింగ్ స్టాక్స్ డ్రాగ్ చేయడం కారణంగా నిఫ్టీ బ్యాంకు సూచి 208 పాయింట్ల మేర నష్టపోయింది. అయితే నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి మాత్రం 76పాయింట్లు లాభపడింది. ఇంట్రాడేలో అనేక మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపు మొగ్గుచూపడంతో అమ్మకాల ఒత్తిడి లాభాలను చిత్తుచేసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.11గా నిలిచింది. బ్యాంకింగ్, ఎఫ్‌ఎంసిజి మినహా అన్నిరంగాల సూచీలు లాభపడ్డాయి. ఆటో, హెల్త్‌కేర్, కేపిటల్ గూడ్స్, మెటల్, విద్యుత్, రియాల్టీ రంగ సూచీలు 0.5-2.5 శాతం మేర పెరిగాయి. హీరోమోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎల్‌అండ్‌టి, సిప్లా, సన్‌ఫార్మా, టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎల్‌టిఐఎం, కోల్ ఇండియా, దివీస్ ల్యాబ్, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు పుంజుకున్నాయి. నెస్లే ఇండియా, బ్రిటానియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిండాల్కో, ఐషర్ మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# జిఎస్‌టి ఎగవేస్తున్న ఘనాపాటీలు..

**న్యూఢిల్లీ, జనవరి 9:** జిఎస్‌టి విధానం అమల్లోకి వచ్చాక పన్ను ఎగవేత అసాధ్య మనుకున్నా, 73వేలకుపైగా జిఎస్‌టి నంబర్లకు సంబంధించిన వ్యాపారులు పన్ను సరిగా కట్టకుండా మోసాలకు పాల్పడుతున్నట్లు కేంద్రం అంచనాకు వచ్చింది. క్షేత్రస్థాయిలో గట్టిగా తనిఖీలు చేసి వీరిపై కఠినచర్యలు తీసుకోవాలని తాజాగా అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ దిశగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు ప్రారంభించాయి. నకిలీ జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లు, రిజిస్ట్రేషన్‌లను తొలగించేందుకు చేపట్టిన డ్రైవ్‌లో



మోసపూరిత వ్యాపారులు దాన్ని కూడా ఛేదించి అక్రమాలకు పాల్పడుతున్నారు. అంత రాష్ట్ర వ్యాపారాల్లో పన్ను ఎగవేస్తున్న వ్యాపారులను పట్టుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా కేంద్రం రూ.44వేల కోట్ల పన్ను ఎగవేతలను గుర్తించింది. ఎగవేతకు పాల్పడిన 29వేల సంస్థలను పట్టుకుంది. మోసపూరిత పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడి రూ.4,646 కోట్లు ఆదా చేసింది. మొత్తం ఏడున్నర నెలల్లో దేశవ్యాప్తంగా నిర్వహించిన డ్రైవ్‌లో 29వేల నకిలీ సంస్థలను, రూ.44వేల కోట్లకుపైగా జిఎస్‌టి పన్ను ఎగవేతలను గుర్తించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉనికిలో లేని, బోగస్ రిజిస్ట్రేషన్‌లను గుర్తించే ప్రత్యేక డ్రైవ్ ఫలితాలను మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎలాంటి వస్తువులు, సేవల సరఫరా లేకుండా చాలా బోగస్ కంపెనీలు ఇన్‌వాయిస్‌లను తయారు చేశాయని చెప్పింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జిఎస్‌టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

# బజాజ్ రూ.4వేల కోట్ల షేర్ బైబ్యాక్

**ముంబై, జనవరి 9:** దేశంలో అతిపెద్ద టూవీలర్ దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ ప్రకటన చేసింది. ఇందుకోసం రిటైల్ యాక్సెప్టబిలిటీ రేటు 3.90గా ఉంది. వాస్తవానికి షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని బజాజ్ ఆటో లిమిటెడ్ బోర్డు నిర్ణయించింది. అయితే దీనిని టెండర్ ఆఫర్ రూపంలో పూర్తి చేయాలని చూస్తోంది. తాజా బైబ్యాక్ ద్వారా రూ.4వేల కోట్లు విలువైన షేర్లను కొనాలని నిర్ణయించింది. ఇందుకోసం బైబ్యాక్ షేర్ ధరను ఒక్కొక్కదానికి రూ.10వేలుగా నిర్ణయించినట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో ట్రేడింగ్ ధర కంటే 43.14శాతం ప్రీమియం రేటుకు షేర్లను కొనాలని కంపెనీ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో కోలాహలం నెలకొంది. ద్విచక్ర వాహన తయారీదారు బజాజ్ ఆటో ద్వారా రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన 4,000,000 పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లను మొత్తం పెయిడ్ కేపిటల్‌లో 1.41 శాతానికి ప్రాతినిధ్యం వహించే ప్రతిపాదనను బోర్డు ఆమోదిస్తున్నట్లు బిఎస్‌ఇ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. కంపెనీ రిటైలర్ల నుంచి షేర్లను 4-10 శాతం మధ్య అంగీకరించాలని చూస్తోంది. అయితే షేర్ల బైబ్యాక్ ఎప్పుడు ప్రారంభించబడుతుందనేది కంపెనీ ఇంకా ప్రకటించలేదు. అయితే బజాజ్ ఆటో బోర్డ్ ఒక బైబ్యాక్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం బజాజ్ ఆటోలో మొత్తం 64మంది ప్రమోటర్లు కంపెనీలో 54.94శాతం వాటాను కలిగి ఉన్నారు. ఇక ఎఫ్‌పిఐలు 14.72శాతం వాటాను, మ్యూచువల్ ఫండ్స్ 5.35 శాతం, ఇన్సూరెన్స్ కంపెనీలు 3.21 శాతం ఈక్విటీ హోల్డ్ చేస్తున్నారు.

# రాముడి నుంచి పిలుపు..అంబానీ, అదానీ, బిర్లా, టాటాలకే!

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఈ నెల 22న అయోధ్యలో అద్భుతం ఆవిష్కృతం కానుంది. కోట్లాది మంది హిందువుల కల నెలవేరనుంది. అదే శ్రీరాముని ఆలయ ప్రారంభోత్సవం. దీనికి కేవలం భారతదేశం నుంచి కాక ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వస్తున్నారు. ఎక్కడ చూసినా జై శ్రీరామ్ అంటూ రామనామమే వినిపిస్తోంది. ఈ క్రమంలో దేశంలోని టాప్ వ్యాపారులకు కూడా రామమందిర ట్రస్టు నుంచి పిలుపు వచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అధినేత అయిన ముఖేష్ అంబానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ కుమార్ మంగళం బిర్లా, టాటా సన్స్‌కి చెందిన ఎన్ చంద్రశేఖరన్, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ సహా భారతదేశపు అగ్రశ్రేణి వ్యాపారవేత్తలు అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరవ్వాలని ట్రస్టు నుంచి ఆహ్వానం అందుకున్నారు. మొత్తం 10వేలు అతిథుల జాబితాలో కేవలం వ్యాపార దిగ్గజాలు మాత్రమే కాకుండా వినోదం, క్రీడలు, రాజకీయాలు, కళలకు చెందిన వారు కూడా ఉన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ మాజీ సిఇఒ సంజీవ్ మెహతా ఈ ఈవెంట్ గురించి తన ఉత్సహాన్ని వ్యక్తం చేశారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులకు, హిందువులకు ఒక ముఖ్యమైన రోజుగా అభివర్ణించారు. హిందువుగా తనకు ఇది ఆధ్యాత్మిక యాత్ర అని మెహతా పేర్కొన్నారు. ఇదే క్రమంలో వేదాంత గ్రూప్‌కు చెందిన అనిల్ అగర్వాల్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన అజయ్ పిరమల్, రేమండ్ గ్రూప్‌కు చెందిన గౌతమ్ సింఘానియా, టివిఎస్ ఎమెరిటస్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్ వంటి ఇతర వ్యాపార ప్రముఖులు ఆలయ ట్రస్ట్ ఆహ్వానించబడిరన అతిథుల్లో ఉన్నారు. అలాగే భారత్ ఫోర్జ్‌కి చెందిన బాబాకల్యాణి, అమిత్‌కల్యాణి, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ సిఇఒ అండ్ ఎండి సతీష్ మెహతా, ఎల్‌అండ్‌టి సిఎండి ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యం కూడా అతిథిల లిస్టులో కనిపించారు. ఇలా దేశంలోని అనేక మంది పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులరాకతో అయోధ్య హోటళ్లు కిక్కిరి పోగా అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లలో తలమునకలై ప్రొటోకాల్ ఏర్పాట్లు చేస్తున్నారు. అనేక మంది వివిఐపిలు ప్రత్యేక విమానాల్లో అక్కడికి చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో భారతదేశంలోనే అతిపెద్ద ఇంజినీరింగ్ కంపెనీ అయిన ఎల్‌అండ్‌టి ఎలాంటి ఛార్జీలు లేకుండా ఆలయ డిజైన్, నిర్మాణాన్ని చేపట్టడం విశేషం.



# ఇండిగో విమాన ఛార్జీల పెంపు

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఇండిగో విమానాల్లో ఎక్కువ లెగ్ రూమ్ ఉండే ముందు సీట్ల ఎంపిక కోసం ప్రయాణికులు రూ.2వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆ సంస్థ సీట్ల ఎంపిక ఛార్జీలను పెంచింది. ఇండిగో వెబ్‌సైట్‌లో వివిధ సేవలకు పేర్కొన్న రుసుముల ప్రకారం, 232 సీట్లు ఉండే ఎయిర్‌బస్ ఎ321 విమానంలో ముందు వరుసలోని విండో లేదా 'నడవా సీటు' ఎంపిక కోసం రూ.2వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అదే మధ్య సీటుకు రూ.1500 వసూలు చేస్తున్నారు. ఎ321, ఎ320 విమానాలకూ ఇదే తరహా ఛార్జీలు వర్తిస్తాయి. ఎటిఆర్ విమానాల్లో మాత్రం సీటు ఎంపిక ఛార్జీ రూ.500 ఎవకు ఉంది. దీనిపై ఇప్పటి వరకు ఇండిగో అధికారిక ప్రకటన చేయలేదు. విమానయాన విశ్లేషకుడు అమేయ జోషి ఈ ఛార్జీల పెంపును ధ్రువీకరించారు. అదనపు లెగ్‌రూం ఉండే సీట్ల కోసం ఇండిగో రూ.2వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇది రూ.1500 వరకు ఉండేదన్నారు. మిగతా వరుసల్లోని సీట్ల ఎంపిక ఛార్జీల్లో ఏమైనా మార్పులున్నాయేమో మాత్రం తెలియ లేదు. ప్రయాణికుల నుంచి వసులు చేస్తున్న ఇంధన ఛార్జీని ఉపసంహరించుకున్నట్లు ఇండిగో ఇటీవలే ప్రకటించింది. దీంతో టిక్కెట్లధరలు కనిష్టంగా రూ.300 మేర తగ్గాయి. కొన్ని సుదూర మార్గాల్లో అయితే రూ.1000 వరకు తగ్గినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో విమాన ఇంధన ధరలు తగ్గిన నేపథ్యంలో జనవరి 4 నుంచి ఇంధన ఛార్జీని ఉపసంహరిస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది.



# జ్యోతి సిఎన్‌సి ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, జనవరి 9:** జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ మంగళవారం ప్రారంభమైంది. ఈ ఐపిఒ షేరు ధరల శ్రేణి రూ.315-331. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,000 కోట్లు సమీకరించనుంది. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్ బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఇన్వెస్టర్లు కనీసం 45 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. ఈ లెక్కల కనిష్ఠంగా రూ.14,895 పెట్టుబడిగా పెట్టాలి. జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. 'కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్' యంత్రాలను తయారు చేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేస్, ఎంబిడిఎ, యూనిపార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టెక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యోతి సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ రూ.3,315కోట్లుగా ఉంది. ఈక్విరస్ కేపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్‌మార్కెట్స్ ఈఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.



షేర్లు బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలో నమోదు కానున్నాయి. 2013లోనూ ఐపిఒకి సన్నాహాలు చేసుకున్నప్పటికీ, వివిధ కారణాల వల్ల అప్పట్లో ప్రణాళికలను పక్కన పెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.